నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 16-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:146 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## తవాంగ్‌లో అపూర్వ దృశ్యం..

హిమాలయ పర్వత శిఖరాలు జాతీయ జెండాలోని మూడు రంగులతో నిండిపోయాయి. 14,000 అడుగుల ఎత్తులో సైనికులు, స్థానిక గిరిజనులు కలిసి 100 మీటర్ల పొడవైన జాతీయ పతాకాన్ని చేతబూని కదం తొక్కారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ జిల్లా చునా సరిహద్దు ప్రాంతంలో ఈ అద్భుతమైన, అపూర్వమైన దృశ్యం ఆవిష్కృతమైంది.




### అణుయుద్ధం దాకా వెళితే నేనే
# అడ్డుకున్నాను

- భారత్-పాక్ యుద్ధంపై మరోసారి ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
- రష్యా అధ్యక్షుడు పుతిన్ తో భేటీ వేళ ట్రంప్ స్పందన
- పలు అంతర్జాతీయ సంక్షోభాలను నివారించానంటూ స్కోత్కర్ష



పాడిందే పాట అన్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సెల్ఫ్ డబ్బా కొట్టుకుంటున్నారు. భారత్ %-% పాకిస్థాన్ మధ్య ఇటీవల జరిగిన యుద్ధంపై మరోసారి వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాలు అణుయుద్ధం వరకూ వెళ్లాయని, తానే కల్పించుకుని ఆపానని చెప్పారు. పాక్ తో కాల్పుల విరమణ విషయంలో విదేశీ జోక్యం లేదని భారత్ పదే పదే స్పష్టం చేస్తున్నా ట్రంప్ తన ధోరణి మార్చుకోవడంలేదు.



### 2035 నాటికి అత్యాధునిక ఆయుధ వ్యవస్థ
# అభివృద్ధే లక్ష్యం

### ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ప్రధాని మోదీ

- దేశవ్యాప్తంగా ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రధాని నరేంద్ర మోదీ
- 'ఆపరేషన్ సిందూర్' పేరుతో వాయుసేన హెలికాప్టర్ల ప్రత్యేక ప్రదర్శన
- వేదికపై పూల వర్షం కురిపించిన ఎంఐ-17 హెలికాప్టర్లు
- వేడుకల్లో పాల్గొన్న 2,500 మంది ఎన్‌సీసీ, 'మై భారత్' వాలంటీర్లు
- ఎర్రకోటపై వరుసగా 12వ సారి జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ప్రధాని



న్యూఢిల్లీ,ఆగస్టు15,(నిజం చెపుతాం) భారతదేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని శుక్రవారం అత్యంత వైభవంగా జరుపుకుంటోంది. ఈ చారిత్రక వేడుకల సందర్భంగా ఢిల్లీలోని ఎర్రకోటపై ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాయుసేన హెలికాప్టర్లు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ప్రత్యేక ప్రదర్శన ఇవ్వడం, వేదికపై పూల వర్షం కురిపించడం ఈ ఏడాది వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. శుక్రవారం ఉదయం సుమారు 7:30 గంటలకు ప్రధాని మోదీ ఎర్రకోటకు చేరుకున్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇతర ఉన్నతాధికారులు ఆయనకు స్వాగతం పలికారునంతరం త్రివిధ దళాలు, ఢిల్లీ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత, వాయుసేనకు చెందిన ఫ్లయింగ్ ఆఫీసర్ రషికా శర్మ సహాయంతో ప్రధాని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

### ప్రజాప్రభుత్వం వచ్చాకే.. పేదల సమస్యలు
# పరిష్కారం

### కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులపై రాజీ పడబోం

- గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరి వల్లే రాష్ట్రానికి నష్టం జరిగిందని ఆరోపణ
- ప్రాజెక్టులను కృష్ణా బోర్డుకు అప్పగించి కేసీఆర్ తప్పు చేశారని విమర్శ
- బనకచర్లను నిర్మిస్తామన్న చంద్రబాబు...
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఆగస్టు15,(నిజం చెపుతాం) రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదం మరోసారి రాజుకుంది. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల ఎవరికీ నష్టం జరగదని... ఈ ప్రాజెక్టుపై ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదని ఈరోజు ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఈ అంశంపై ప్రతిస్పందించారు. కృష్ణా, గోదావరి నదులపై తెలంగాణకు ఉన్న హక్కుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు ప్రతి నీటి చుక్క కోసం తమ ప్రభుత్వం పోరాటం చేస్తుందని తేల్చిచెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. నదీ జలాల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన వైఖరి వల్లే తెలంగాణకు తీవ్ర నష్టం వాటిల్లిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టి నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)కు అప్పగించారని విమర్శించారు.

### జమ్మూకశ్మీర్‌లో
# జల విషాదం..

- 46కు చేరిన మృతుల సంఖ్య
- జమ్మూకశ్మీర్ కిష్త్వార్ జిల్లాలో క్లౌడ్ బరస్ట్
- శిథిలాల నుంచి 167 మందిని కాపాడిన సహాయక బృందాలు
- మచైల్ మాతా యాత్ర తాత్కాలికంగా నిలిపివేత
- రంగంలోకి దిగిన ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు



ఆగస్టు15,(నిజం చెపుతాం) జమ్మూకశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో ఘోర విషాదం చోటుచేసుకుంది. గురువారం మధ్యాహ్నం చషోతి గ్రామంలో మేఘవిస్ఫోటనం (క్లౌడ్ బరస్ట్) కారణంగా సంభవించిన ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 46కు చేరింది. మృతుల్లో ఇద్దరు సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) సిబ్బంది ఉన్నారు. ఈ ఘటనతో ఏటా జరిగే మచైల్ మాతా యాత్రను అధికారులు తక్షణమే నిలిపివేశారు.

### ప్రజాస్వామ్య పాలనకు పునాదులు
# వేసుకున్నాం

- రాష్ట్ర ఐ.టీ, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ, మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు
- 70 ఏళ్లుగా పిడిఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా



హైదరాబాద్,ఆగస్టు15,(నిజం చెపుతాం) మనం సాధించుకున్న స్వాతంత్ర్యానికి అర్థం, పరమార్థం చేకూర్చే ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నామని రాష్ట్ర ఐ.టి, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు( అన్నారు. భారత స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ పోలీస్ పరేడు మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంహ జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... 70 ఏళ్లుగా పిడిఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి "సన్న బియ్యం" పంపిణీని ప్రారంభించిందన్నారు.

### నల్లగొండను బంగారు కొండగా
# మారుస్తాం



### 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ : పదేండ్ల గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సరిదిద్ది నల్లగొండను బంగారుకొండగా మార్చాలనే సంకల్పంతో నేను, జిల్లా ఎమ్మెల్యేలు, అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులందరం సమిష్టిగా కృషి చేస్తున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి) తెలిపారు. 79 వ స్వాతంత్ర వేడుకల్లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా నుంచి విద్యాశాఖా మంత్రి గత ప్రభుత్వంలో ఉన్న విద్య గురించి పట్టించుకున్న పాపానపోలేదని ఎంతో ఖ్యాతి గడించిన మహాత్ముని పేరు మీద ఉన్న మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఏనాడు కాలమోపలేదన్నారు. ట్టీ నేను స్వరాష్ట్రంలో మంత్రి అయిన తర్వాతనే యూనివర్సిటీకి పూర్వవైభవం తెచ్చేందుకు శ్రీకారం చుట్టామన్నారు.

### శ్రీశైలం సమీపంలో
# దారుణం

- నిద్రిస్తున్న చిన్నారిని లాక్కెళ్లిన చిరుత..
- వెంటాడి కాపాడిన తల్లిదండ్రులు
- చిరుతను వెంటాడి పాపను రక్షించిన పోలీసులు



ఆగస్టు15,(నిజం చెపుతాం) తల్లిదండ్రుల పక్కన నిద్రిస్తున్న మూడేళ్ల చిన్నారిని ఓ చిరుతపులి నోటకరచుకుని లాక్కెళ్లేందుకు ప్రయత్నించిన ఘటన ప్రకాశం జిల్లాలో చోటుచేసుకుంది. గ్రామస్థులు, తల్లిదండ్రులు వెంటనే స్పందించి ప్రాణాలకు తెగించి ఆ చిన్నారిని కాపాడుకున్నారు. ఈ దాడిలో పాపకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. పెద్దదోర్నాల మండలం, శ్రీశైలానికి సుమారు 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్నారుట్ల చెంచుగూడేనికి చెందిన కుడుముల అంజయ్య, లింగేశ్వరి దంపతులు తమ మూడేళ్ల కుమార్తె అంజమ్మతో కలిసి బుధవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్నారు.

### ఆంధ్రప్రదేశ్‌కు అది
# డార్క్ సమయం

2019 నుంచి 2024 వరకు ఆంధ్రప్రదేశ్‌లో చీకటి పాలన కొనసాగిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆరోపించారు. బ్రిటీష్ పాలన మాదిరిగా నాటి వైసీపీ పాలన సాగిందని అన్నారు. ఈ మేరకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాకినాడలో జరిగిన వేడుకల్లో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎంతోమంది మహానుభావుల త్యాగఫలమే స్వాతంత్ర్యం అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.



# హిందుస్థాన్ హమారా హై'..

### హైదరాబాద్‌లో ఒవైసీ సోదరుల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- హైదరాబాద్‌లో ఘనంగా ఎంఐఎం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- మదీనా సర్కిల్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎంపీ అసదుద్దీన్
- బాలికల మదరసాలో జెండా ఎగరేసిన అసద్.. దేశభక్తి నినాదాలు
- బండ్లగూడలో జెండా వందనం చేసిన ఎమ్మెల్యే అక్బరుద్దీన్
- దారుస్సలాంలోనూ ఘనంగా వేడుకలు.. పాల్గొన్న నేతలు, కార్యకర్తలు



హైదరాబాద్,ఆగస్టు15,(నిజం చెపుతాం) 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఆయన సోదరుడు, శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ హైదరాబాద్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో వారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా మొఘల్‌పురాలోని 'జామియతుల్ మోమినాత్' బాలికల మదరసాలో అసదుద్దీన్ ఓవైసీ జాతీయ జెండాను ఎగురవేశారు.

# ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





తుర్కపల్లి, ఆగస్టు 15(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండల కేంద్రం తో పాటు అన్ని గ్రామాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవని ఘనంగా నిర్వహించారు. తాషిల్దార్ కార్యాలయం లో తాషిల్దార్ దేశ్య నాయక్, ఎంపీడీఓ కార్యాలయం లో గీతారెడ్డి,అలాగే అన్ని ప్రభుత్వ,ప్రైవేటు విద్యా సంస్థల్లో,మండల వ్యాప్తంగా మరియు వివిధ రాజకీయ పార్టీ కార్యాలయంలో మువ్వెనల జెండాను ఎగరావేసి 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.

# బీజేపీ జిల్లా కార్యదర్శి గా నియామక పత్రం అందుకున్న కొక్కొండ లక్ష్మీనారాయణ...




తుర్కపల్లి, ఆగస్టు 15(నిజం చెపుతాం) : భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన కొక్కొండ లక్ష్మీనారాయణ ని కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా పార్టీ అధ్యక్షులు ఊట్కూరి అశోక్ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్బంగా లక్ష్మీ నారాయణ మాట్లాడుతు నా నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు అశోక కి కృతజ్ఞతలు తెలియజేస్తూ నా పై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగ నియమించారని నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లా పార్టీకి, తుర్కపల్లి మండల పార్టీకి ఎల్లవేల అందుబాటులో ఉంటూ రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ద్యేయంగా పని చేస్తానని అన్నారు.నా నియామకానికి సంహరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు కి,జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ కి,బీజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ కి,జిల్లా మాజీ ఉపాధ్యక్షులు యట పెంటయ్యకి మరయు జిల్లా నాయకులకు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



డిండి ఆగస్టు15 (నిజంచెపుతాం): 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని డిండి మండల కేంద్రాములో ప్రభుత్వ కార్యాలయంలో, ప్రభుత్వ మరియు పైవేట్ పాఠశాలలో, ప్రభుత్వ కళాశాలలో, చైతన్య యువజన సంఘము, ముస్లిం మైనారిటి కమిటి, భారత రాష్టసమితి, దొంతినేని వెంకటేశ్వర రావ్ గెస్ట్ హౌజ్, స్పోర్ట్స్ క్లబ్ నందు జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించరుతహసీల్దార్ కార్యాలయము నందు తహసీల్దార్ మరియు మేజిస్టేట్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్ జాతీయాపతక ఆవిష్కరణ చెయ్యడము జరిగింది.ఈ సందర్భంగా తహసీల్దార్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ...మన స్వాతంత్ర్యం అనేకమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితం. ఈ రోజు మనం పొందిన హక్కులు, స్వేచ్ఛను కాపాడుకోవడం ప్రతి పౌరుని ధర్మం. అభివృద్ధి, సమానత్వం, ఐక్యత పథంలో దేశం ముందుకు సాగేందుకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ భక్తి స్పూర్తిని నింపే పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల ప్రదర్శనలు వేడుకలకు విశేష ఆకర్షణగా నిలిచాయి. డిండి కేంద్రాములో బి. ఆర్. యస్ పట్టణ అధ్యక్షులు గిరామోని శ్రీను యూత్ అధ్యక్షులు మహమ్మద్ రషీద్, గుర్రం సురేష్, మొహమ్మద్ జాహంగీర్, ఖదీర్, చైతన్య యువజన సంఘము వద్ద మొహమ్మద్ ఖయ్యుమ్, షాదిఖానా వద్ద మైనారిటి కమిటీ అధ్యక్షులు షేఖ్ ఉమర్, యాదవసంఘము వద్ద బయ్యా మల్లయ్య, స్పోర్ట్స్ క్లబ్ వద్ద బాధమోని శ్రీనివాస్ గౌడ్, డి వి ఆర్ అతిధి గృహము వద్ద దొంతినేని వెంకటేశ్వర రావ్ గారు జాతీయా పతాకవిష్కరణ చెయ్యడము జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పౌరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాధన హైస్కూల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ, శ్రీకృష్ణాష్టమి వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు15(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక సాధన ఉన్నత పాఠశాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి ముందుగా సాధన హై స్కూల్ కరస్పాండెంట్ జిట్టా ధనాప రెడ్డి జెండా ఎగరవేసి జాతిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు, ఆ తర్వాత పిల్లల ఉపన్యాసాలు సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారుల జాతీయ నాయకుల వేషధారణ ప్రదర్శన అనంతరం స్వీట్స్ పంచారు.

### శ్రీకృష్ణాష్టమి వేడుకలు..

శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా సాధన హైస్కూల్లో జెండా వందన వేడుకలు అనంతరం జన్మాష్టమి వేడుకలు జిట్టా ధనాప రెడ్డి సంగీత ప్రారంభించి ఈ సందర్భంగా చిన్నారులకు శ్రీకృష్ణ జీవిత వృత్తాంతం వివరించారు,విద్యార్థిని విద్యార్థులు చిన్న కృష్ణుని గోపిక వేషధారణలో అందరినీ అలరించారు అనంతరం బాలికలు కోలాటాలు బాలురు ఉట్లు కొట్టడంతో ఈ కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్రమంలో సాధన స్కూల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పాల సొసైటీ కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా 79 స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**- పాల సొసైటీ చైర్మన్ వంగపల్లి శ్రీనివాస్**

మోటకొండూరు: ఆగస్టు 15(నిజం చెపుతాం)మోటకొండూరు మండల కేంద్రంలోని పాల సొసైటీ కేంద్రం ఆధ్వర్యంలో భారతదేశ ఆకాంక్ష కోసం ఎందరో గొప్ప గొప్ప మహనీయుల త్యాగ ఫలితమై సాధించిన భారత దేశాన్ని ఈరోజు స్వాతంత్ర దినోత్సవన్ని ఒక పండగల పాటిస్తూ...ఈ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పాల సొసైటీ చైర్మన్ వంగపల్లి శ్రీనివాస్ జెండా ఆవిష్కరణ వేడుకలని నిర్వహించారు. ఈ సందర్భంగా మోటకొండూరు పాల సొసైటీ,రైతులు యువకులు 79 స్వతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకొని భారత దేశం మూడు రంగుల జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ వంగపల్లి శ్రీనివాస్,డైరెక్టర్లు కొల్లూరి లక్ష్మయ్య,ఏక్తరి అంజయ్య,బొబ్బల నారాయణ రెడ్డి,నల్ల జహంగీర్,బుగ్గ శ్రీకాంత్,రైతులు రేగు చంద్రం,బాల్ద లింగం,కొల్లూరు మహేందర్,నల్ల అశోక్,కట్కూర్ దయాకర్, పొయ్యి పాక మధు, కొల్లూరు మధు,సెక్రటరీ గంగపురం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఆర్ఐ, పంచాయతీ కార్యదర్శి



తుర్కపల్లి, ఆగస్టు 15(నిజం చెపుతాం) : 79వ భారత స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తుర్కపల్లి మండల ఆర్ ఐ జహంగీర్, ములకలపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి కూరేళ్ల నాగరాజు లకు ప్రశంస పత్రాలను తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు అందజేశారు.

# పొంగిపొర్లుతున్న డిండి ప్రాజెక్టు (దుందుబి ప్రాజెక్ట్)

**- ఆనందాన్ని వ్యక్తం చేస్తున్న రైతులు, పర్యాటకులు**







డిండి ఆగస్టు 15, (నిజంచెపుతాం)డిండి మండల కేంద్రంలో గల డిండి ప్రాజెక్ట్ నిండి శుక్రవారము ఆనకట్ట పై వరద ప్రవాహం 2 ఫిట్ల పై జరుగుచున్నది.గత పది రోజుల నుండి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు దుందుభి నది ఉదృతంగా ప్రవహించి, గురువారం డిండి ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి ఆనకట్ట పై నుండి వరద నీరు ఉదృతంగా ప్రవహిస్తుంది. ఆయకట్టు రైతుల కోరిక మేరకు 17 అడుగుల నీరు ఉన్న సమయంలో ఖరీఫ్ పంటకు జూలై 30న నీటి విడుదల చేయడం జరిగినది. ఆయకట్టు రైతులు చెరువు నిండుతుందా లేదా అని దిగులుతో ఉన్న సమయంలో డిండిప్రాజెక్టు 36 అడుగుల మేర నిండి గురువారం ఆనకట్ట పై నుండి వరద ప్రవాహం జరుగుతుంది. ఈ తరుణంలో ఆయకట్టు రైతుల ఆనందానికి అవధులు లేవు, ఇక పూర్తిస్థాయిలో వరి పంట పండుతుందని రైతులు భరోసాతో గ్రామాలలోపండుగ వాతావరణం నెలకొంది. హైదరాబాద్ శ్రీశైలం రహదారి మధ్యలో డిండి ప్రాజెక్టు ఉన్నందున యాత్రికుల ఆనందంతో డిండి ప్రాజెక్టును తిలకిస్తున్నారు. డిండి పట్టణ ప్రజలు, మండల గ్రామాల ప్రజలు, చుట్టు గ్రామాల ప్రజలు తరలివస్తూ డిండి ప్రాజెక్టు వరద నీటిని తిలకిస్తూ ఆనందంతో కేరింతలు కొడుతూ, కుటుంబ సభ్యులతో ఫోటోలు దిగుతూ ఉత్సాహంగా గడుపుతున్నారు.

# సిల్వర్ జూబ్లీ సందర్బంగా సౌండ్ బాక్స్ ప్రదానం చేసిన పూర్వ విద్యార్థులు..





తుర్కపల్లి, ఆగస్టు 15(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవని ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు నీరజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ బోనాల పండగ అమ్మవారి, పోతారాజు వేశాధారణలో నృత్యాలు చేసి తెలంగాణ సంస్కృతి ని తెలిపారు.అనంతరం 2000-2001 వ సంవత్సరం బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ చదువు ముగించి 25 సంవత్సరాలు గడుస్తున్నా (సిల్వర్ జూబ్లీ )సందర్భంగా తాము చదువుకున్న పాఠశాలకు తమ వంతు సహాయం గా 35000 రూపాయలు విలువ గల సౌండ్ బాక్స్ లీడర్ ర్యాకల పోషయ్య అధ్యక్షతన పాఠశాల ఉపాధ్యాయ బృందానికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు చదువు నేర్పిన పాఠశాల కి ఇంకా ఏమి చేసిన ఋణం తీర్చుకోలేమని అన్నారు. ముందు ముందు కూడా పాఠశాల కు వారి నుండి ఎలాంటి సహాయం కావాలన్నా సహాయం అందిస్తామని తెలిపారు.అనంతరం ఆటలా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గట్టు ఫౌండేషన్ వారి సహకారం తో బహుమతులు అందించారు.ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు భూక్యా రవీందర్ నాయక్, శంకర్ నాయక్, వెంకటేశం, చిక్క బాబు, రాజు, బాబర్, ఇంద్రపాలా శ్రీను,గ్రామ యువకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ నియోజకవర్గంలో 79స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




### - కెమిస్ట్రీ - డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుక: అధ్యక్షుడు మిరియాల కనకయ్య

నకిరేకల్ ఆగస్టు 15( నిజం చెపుతాం ) నకిరేకల్ పట్టణంలోని హరికృష్ణ మెడికల్ హాల్ ఆవరణంలో నకరేకల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకను ఘనంగా జరుపుకున్నారు ఎందరో మహానుభావులు త్యాగఫలం మనకు స్వాతంత్ర్యం వచ్చిందని మహాత్మా గాంధీ చేసిన త్యాగాన్ని గుర్తుచేస్తూ ప్రస్తుతం ఉన్న యువత దాన్ని ఆదర్శంగా తీసుకోవాలని భవిష్యత్తులో భారతదేశ అభ్యున్నతిని పెంచాలని కోరుకుంటున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మిరియాల కనకయ్య ఉపాధ్యక్షుడు చిలుకూరి విశ్వనాథం కార్యదర్శి కోట సతీష్ కుమార్ కోశాధికారి మిరియాల రమేష్ మాజీ ఉపాధ్యక్షుడు కోటగిరి శ్రీనివాస్ జిల్లా ఈసీ మెంబర్ రామాంజనేయులు మరియు గుర్రం నరసింహ విజయ్ కుమార్ రాంబాబు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు



**నకిరేకల్ ఆగస్టు 15 ( నిజం చెపుతాం )** నకిరేకల్ పట్టణంలోని సాయి బాబా మందిరం పరిధి లో ఐశ్వర్య సాయి లైట్ మోటార్ ఓనర్స్అసోసియేషన్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకను ఘనంగాజరుపుకున్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చర్లపల్లి యాదగిరి మాట్లాడుతూ ఎందరో మహానుభావుడు త్యాగబలం స్వాతంత్రం వచ్చిందని మాకు అంది స్పూర్తిని ఆదర్శంగా తీసుకొని మెలగా లని కోరారు కార్యక్రమంలో అధ్యక్షుడు ఉపాధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# మనమంతా మన కోసం ఆధ్వర్యంలో పాఠశాలకు ఎలక్ట్రానిక్ పరికరాల బహుకరణ




డిండి ఆగస్టు 15 (నిజంచెపుతాం): డిండి మండలము చెరుకుపల్లి గ్రామము నందు నేడు ప్రాథమిక పాఠశాల వేదికగా మనమంతా మన కోసం ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవకార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పాఠశాలకి బ్యాటరీ ఆపరేటెడ్ పోర్టబుల్ స్పీకర్ మరియు మోటివేషనల్ కొటేషన్స్ స్టిక్కర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు ముడి శ్రీనివాసులు గారు, రిటైర్డ్ ఉపాధ్యాయులు అడపాల శేఖర్ రెడ్డి సార్ గారు, మనమంతా మన కోసం సభ్యులు,మొహమ్మద్ వహీద్ పాషా, ముత్యాల శ్రీధర్ రెడ్డి, నక్క తిరుపతయ్య, షేక్ చాంద్, తదితరులు పాల్గొన్నారు. స్కూల్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఉప్పల్ ఏంఎల్ఏ బండారి





మేడ్చెల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఆగస్టు 16(నిజం చెపుతాం )సమరయోధుల పోరాట బలంఅమరవీరుల త్యాగఫలంబ్రిటీష్ పాలకులపై తిరుగులేని విజయం మన స్వాతంత్ర్య దినోత్సవం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కాప్రా ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం ల లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామ్రాజ్య వాదుల సంకెళ్లు తెంచుకునిభారత జాతి విముక్తి పొందిన చారిత్రాత్మకమైన రోజు ఇది అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్ ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ రాజు కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్ , శ్రీవాణి వెంకట్ రావు మాజీకార్పొరేటర్ కొత్త రామారావు, శ్రీనివాస్ రెడ్డి, పావని రెడ్డి గంధం నాగేశ్వర్ రావు , అధికారులు ,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఆగస్టు 16 (నిజం చెపుతాం)**
రామంతాపూర్ మెయిన్ రోడ్డులో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో,సత్యనగర్,కెసిఆర్ నగర్,శ్రీరమణపురం,చర్చి కాలనీ, దేవేందర్ నగర్ కాలనీ జాతీయ జెండావిష్కరణ చేసిన ఎంపీఆర్ఉప్పల్ నియోజకవర్గం లో ఘనంగా స్వతంత్ర దినోత్సవం వేడుకలను నిర్వహించారు.కాలనీల్లో బస్తి లలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి జాతీయ జెండాను ఎగురవేశారు రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో కలిసి జెండాలను ఎగురవేయడం జరిగింది.

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 16 (నిజంచెపుతాం)**
79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం కొర్రముల గ్రామ శాఖ అధ్యక్షులు జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలోకొర్రముల గ్రామంలో నిర్వహించినటువంటి 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా మేడ్చల్ బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే ఘట్కేసర్ మండల మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి విచ్చేశారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జగదీష్ గౌడ్. ఉపాధ్యక్షులు జానకిరామ బూత్ అధ్యక్షులు హరినాథ్.కట్ట స్రవంతి నందు. కొప్పుల నర్సింగ్ రావు. బిజెపి కార్యకర్తలు పల్లె బిక్షపతి గౌడ్ బూచారి. నరేందర్ చారి. పాండు. కుమ్మరి నరసింహ. మెట్టు బాలకృష్ణ. గోపు వెంకటేష్. మధు. సాయి.నవీన్. వికాస్. శివ. శివాజీ. ముఖేష్. ఈటెల మల్లేష్. రవీంద్రనాథ్. శివ. రాము. నాగరాజ్. ధనుష్. సంపత్. చందు. జైహింద్. భారత్. మధు.మహేష్. శ్రీనివాస్. రమేష్. బంటి సిద్దు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.





**- 79వ స్వతంత్ర దినోత్సవనీ పురస్కరించిన కార్పొరేటర్ కార్యాలయంలో జాతీయ జెండాను**

**ఆవిష్కరించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్.**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 16 (నిజంచెపుతా%శీ)**
%79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చిలుక నగర్ డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో ముఖ్య అతిథులుగా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, ముందుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ కార్యాలయంలో చిల్కానగర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల తో కలిసి జండా ఆవిష్కరించారు.

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 16 (నిజం చెపుతాం)**
స్వతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఉప్పల్ డివిజన్లో పలు కాలనీలలో జాతీయ జెండా ఆవిష్కరించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి.వార్డ్ ఆఫీస్ భరత్ నగర్ భరత్ నగర్ మాల్ మైసమ్మ టెంపుల్ కచ్చేరిస్కూల్ కుమ్మరి బస్తి గణేష్ నగర్ చర్చ్ భరత్ నగర్ ఫేస్ 2 శేష సాయి నగర్ మల్లికార్జున్ నగర్ సౌత్ స్వరూప్ నగర్ డీసీఎం అడ్డ నల్లచెరువు కట్ట వెంకటేశ్వర కాలనీ నల్ల పోచమ్మ గుడి శాంతినగర్ కమిటీ హాల్ సత్యా నగర్ కమ్యూనిటీ హాల్ సాయిరాం కాలనీ కమ్యూనిటీ హాల్ సాయిబాబా కాలనీ న్యూ విజయపురి కాలనీ విజయపురి కాలనీ హనుమ సాయి నగర్ ఈ



కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మరియు ఇతరులు పాల్గొన్నారు

# జనగామ జిల్లా కేంద్రంలోని వరలక్ష్మి టిఫిన్ సెంటర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలి



జనగాం జిల్లా ఆగస్టు 15 ( నిజాం చెపుతాం): జనగామ జిల్లా కేంద్రంలోని హన్మకొండ రోడ్డులోని ఉన్న వరలక్ష్మి టిఫిన్ సెంటర్ లో తాండ్ర అఖిల్ అనే



వ్యక్తి 15-08-25 ఉదయం 10గంటలకు ఊతప్పం ఆర్డర్ చేసి తింటున్న తరుణంలో సాంబారులో లైటు పురుగు రావడంతో అడుగగా హెూటల్ యజమాని పురుగును చేతితో తీసి నలిపి పడేశాడు వెంటనే జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ వినీల్ కి చరవాణిలో సంప్రదించగా తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని చూసి రాత పూర్వకంగా కంప్లైంట్ ఇవ్వండి తదుపరి విచారణ చేస్తా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు మడిపడిగ చంద్రశేఖర్,పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ మబ్బు ఉదయ్, భాస్కర్,శేఖర్ తరుతరులు పాల్గొన్నారు.

# సాయి నందన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు.

శేరిలింగంపల్లి, ఆగస్టు 15 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఆగస్ట్ 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా పాపిరెడ్డి కాలనీ నిర్వహించిన 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలకు మరబోయిన రవి యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 15న జాతీయ జెండా ఎగురవేసి, స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వీరులకు నివాళులు అర్పిస్తున్నాం అని తెలిపారు. భారత స్వాతంత్ర పోరాటం ఒక అలుపెరగని పోరాటం, ఎందరో అమర వీరుల ప్రాణ త్యాగాలకు ప్రతీక అని





అన్నారు. ఎందరో యోధులు వారి ప్రాణాలు పణంగా పెట్టి స్వాతంత్రాన్ని సాధించారని గుర్తుచేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మన దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాలని అన్నారు. దేశ పురోగతికి దోహదపడే సామర్థ్యం, పర్యావరణ పరిరక్షణ, చట్టాన్ని గౌరవించడం, తోటి వారికి సహాయపడటం, దేశ ప్రజల కోసం మంచి పనులు చేస్తామని ప్రతిజ్ఞ చేద్దామన్నారు. మన దేశం మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుంటూ.. బాధ్యతాయుతమైన పౌరులుగా ఉంటూ భారతదేశ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలందరికీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో పాపి రెడ్డి కాలనీవాసులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాలుగోన్నారు.

# ఘనంగా శ్రీకాంతాచారి జన్మదిన వేడుకలు

జనగామ జిల్లా ఆగస్టు 15(నిజాం చెపుతాం): జనగామ జిల్లా కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి జన్మదిన వేడుకలు సంఘ అధ్యక్షులు దీగోజు సాంబాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు తెలంగాణ సాధించుకుంటే మన బతుకులు మారుతాయనే ఆలోచనతో ఆత్మ బలిదానం చేసుకున్న తన ఆత్మకు శాంతి చేకూరాలంటే విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వం అన్ని రంగాలలో ఆదుకోవాలని అప్పుడే తన ఆత్మకు శాంతి కలుగుతుందని ప్రభుత్వము ఉచిత పథకాలను తగ్గించి అర్హత కలిగిన ప్రతి పేదవాడికి విద్యా వైద్యం ఉచితంగా అందిస్తే సరిపోతుందని అనవసరమైన ఉచిత పథకాలు పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సిద్ధిరాములు కోశాధికారి సాతెల్లి రాజు యూత్ అధ్యక్షులు సరబోజు రాజు మరియు చెల్లోజు నవీన్ సుత్తోజు వీరాచారి కాసోజు సంతోష్




మద్దోజు గంగాభవాని సంబోజు బ్రహ్మాచారి బండ్ల మల్లేశం సిద్దోజు రమేష్ మొదలగు కార్యకర్తలు పాల్గొని శ్రీకాంతాచారి జన్మదిన వేడుకలను అంగరంగ మహా వైభవంగా నిర్వహించినారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్న నిమ్స్ ఆసుపత్రి సిబ్బంది

సోమాజిగూడ, ఆగస్టు 15(నిజం చెప్తాం): ప్రథమంగా మహానుభావుల ఫోటోలకు పువ్వుల దండలు వేసిన అనంతరం నిమ్స్ సంచాలకులు నగరి బీరప్ప, నిమ్స్ సిబ్బంది వైద్యులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఏంతో మంది మహానుభావులు స్వాతంత్ర్యం కోసం ప్రాణాల్ని అర్పించారని, మన రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కుల్ని కల్పించిందని అన్నారు. నిమ్స్ సాధించిన ప్రగతి గురించి, నిమ్స్ కు ప్రభుత్వం అందిస్తున్న తోడుపాటు గురించి వివరిస్తు ముఖ్యమంత్రి కి, ఆరోగ్య శాఖ మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలియచేశారు.

### ఉత్తమ సేవలకు పురస్కారాలు :

ఆసుపత్రిలో ఉత్తమ సేవలందించిన వైద్యులు, వైద్య సిబ్బందికి నిమ్స్ డైరెక్టర్ పురస్కారాలను ప్రధానం చేశారు. రోగుల సంక్షేమం కోసం నిరంతరం కష్టపడిన వారికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా తెలియచేసారు.అలాగే ఈరోజు నిమ్స్ ఆస్పత్రిలో కొత్త వాటర్ ఫౌంటెన్ ప్రారంభమైంది. పాత ఓపీడీ భవనం లో ఏర్పాటు చేసిన ఈ ఫౌంటెన్‌ను నిమ్స్ డైరెక్టర్ ప్రొ. నాగరి బీరప్ప ప్రారంభించారు. మంచుకొండ ఫౌండేషన్ సహకారంతో ఈ ఫౌంటెన్‌ను నిర్మించారు. ఈ కార్యక్రమంలో మంచుకొండ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ మంచుకొండ ప్రకాశం పాల్గొన్నారు."ఈ వాటర్ ఫౌంటెన్ వల్ల ఆసుపత్రి ప్రాంగణానికి కొత్త అందం వచ్చిందని, రోగులు, వారి బంధువులకు ఇది ఆహ్లాదకరంగా ఉంటుందని డైరెక్టర్ డాక్టర్ బీరప్ప అన్నారు. సమాజ సేవలో భాగంగా నిమ్స్ ఆస్పత్రికి సహకరించిన మంచుకొండ ఫౌండేషన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "ఈ కార్యక్రమంలో నిమ్స్ సూపరింటెండెంట్ నిమ్మ సత్యనారాయణ, డీన్ లిజా రాజశేఖర్, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ శాంతి వీర్,ప్రొ. సాయి సతీష్, ప్రొ. గంగాధర్, వైద్యులు కృష్ణ రెడ్డి, లక్ష్మీభాస్కర్ మార్తా రమేష్,పారామెడికల్, నర్సింగ్ క్లాస్ %×ు% స్టాఫ్ పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.



**సోమాజిగూడ, ఆగస్టు 15(నిజం చెప్తాం):** 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా, డాక్టర్ జి.వి. వెనెల, చైర్‌పర్సన్, తెలంగాణ సంస్కృతిక సారథి (టిఎస్ఎస్), మాదాపూర్‌లోని కావేరి హిల్స్‌లో ఉన్న తన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకులు, కళాకారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, టిఎస్ఎస్ కళాకారుల సంక్షేమం కోసం, వారి ఇతర ప్రయోజనాలకు సంబంధించి మరిన్ని సానుకూల చర్యలు తీసుకోబడతాయని ఆమె తెలిపారు. డాక్టర్ విజయ్ కుమార్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సమావేశం లో పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు.



**సోమాజిగూడ, ఆగస్టు 15(నిజం చెప్తాం):**
సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్ హైదరాబాద్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు




ఎల్. వేణుగోపాల నాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య ఫలాలను అనుభవించడమే కాదు... సమాజ సేవలో కూడా అందరూ భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా మాట్లాడిన ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల నాయుడు, రవికాంత్ రెడ్డి సూచించారు. స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందేలా ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలన్నారు. శాంతి, సౌభ్రాతృత్వం కొనసాగించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రావు, వనజ, సంయుక్త కార్యదర్శులు రమేష్ వైట్ల, హరిప్రసాద్, ట్రెజరర్ రాజేష్, ఈసీ సభ్యులు రమాదేవి, వసంత్, శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి డివిజన్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే, కార్పొరేటర్



శేరిలింగంపల్లి, ఆగస్టు 15 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి కార్పొరేటర్ వార్డు కార్యాలయ ఆవరణలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. శేరిలింగంపల్లి డివిజన్ లోని పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం 07:30 గంటలకు శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయ ఆవరణలో జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే గారు, తదితర డివిజన్ల కార్పొరేటర్లతో, జిహెచ్ఎంసి అధికారులతో, పురప్రముఖులతో, సీనియర్ నాయకులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం కార్పొరేటర్ వార్డు కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను కార్పొరేటర్ ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, బాలా గంగాధర్ తిలక్, సుభాష్ చంద్రబోస్, లాలా లజపతిరాయ్, సర్దార్ వల్లభాయ్ పటేల్, సరోజినీ నాయుడు, మొదలైన నాయకుల సంకల్పంతో స్వాతంత్ర్య పోరాటాన్ని నడిపి మనకు అద్భుతమైన బహుమతిని అందించిన మహానుభావులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ లోగల పురప్రముఖులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు, వార్డ్ మెంబర్లు, యువ నాయకులు, బస్తీ కమిటీ అధ్యక్షులు, బస్తీ కమిటీ మెంబర్లు, బూత్ కమిటీ మెంబర్లు, కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘ ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నడి కూడ యాదగిరి యాదవ్.**



షాద్ నగర్ ఆగస్టు 15 (నిజం చెపుతాం)బీ 22వ వార్డు భగత్ సింగ్, రతన్ కాలనీల లో ఈరోజు 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నడి కూడా యాదగిరి యాదవ్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదగిరి యాదవ్ మాట్లాడుతూ వర్తక వ్యాపారం కోసం అని వచ్చి, భారతదేశాన్ని తమ ప్రబంధహస్తాలలో బంధించి న, బ్రిటిష్ వారిని తరిమి కొట్టిన ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మనకు స్వాతంత్రం తీసుకొచ్చారని, వారిని మనం ఎప్పుడు మర్చిపోకూడదని, అలాంటి గొప్ప, గొప్ప గొప్ప నాయకుల చరిత్రను మన పిల్లలకు తెలియజేయాలని తెలిపారు. యూత్ సభ్యులు ఎప్పటిలాగానే కలిసికట్టుగా ఐకమత్యంతో ఉండి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని యాదగిరి యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, కింది భాయ్ మహేందర్, బిక్షపతి ముదిరాజ్, నవీన్ సంతోష్ అఖిల్, కుద్దూస్,కుమార్,చంద్రశేఖర్ శ్రీశైలం, కాలనీవాసులు పాల్గొన్నారు

# ఘనంగా జెండా వందనం...





గండిపేట్, ఆగస్టు 15 (నిజం చెపుతాం): 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని వాడవాడాలలో శుక్రవారం ఉదయం ప్రజలు జెండా వందనం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. లంగర్ హౌస్ లోని భాజపా నాయకుల ఆధ్వర్యంలో జెండా వందనం జరిగింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పార్లమెంటు కన్వీనర్ అల్వాల ఇంద్రసేనారెడ్డి, కార్వాన్ నియోజకవర్గం కన్వీ నర్ ఆకుల గోవర్ధన్, డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్, సీనియర్ నాయకులు నాగేంద్ర ప్రకాష్ రెడ్డి, చంద్రశేఖర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు. లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు వెంకట మాతూర్, మాజీ అధ్యక్షులు కంచర్ల వెంకటేష్ గుప్తా, రాములయ్య, కృష్ణమూర్తి, శంకర్, డి వెంకటేష్, పర్శి లక్ష్మణ్, సత్యనారాయణ, రాజేష్, కొమురెల్లి సుధాకర్, సంతోష్, నిఖిల్ తదితరులు జెండా కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా కార్వాన్ లో భాజపా నాయకుడు కే.అశోక్ జండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజాసింగ్ ని కలిసిన లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు...

గండిపేట్, ఆగస్టు 15 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ సభ్యులు గోషామాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ను కలిసి సన్మానించారు. ఈ నెల 28న లంగర్ హౌస్ లో ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరుకావాలని ఎమ్మెల్యే రాజాసింగ్ ను ఆర్యవైశ్య సభ్యులు కోరారు. ఐ వి ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడిశెట్టి సదానంద్ గుప్త, వెంకట మాతూర్, కంచర్ల వెంకటేష్ గుప్త, కృష్ణమూర్తి, రాములయ్య, శంకర్, సత్యనారాయణ, పార్శీ లక్ష్మణ్, రాజేష్, కొమురెల్లి సుధాకర్, సంతోష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**- పలు కార్యాలయంలో జెండా ఆవిష్కరణ**
**- డీఎస్పీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణబీ మణుగూరు: ఆగస్టు 15 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలోని డీఎస్పీ కార్యాలయం ప్రాంగణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక డీఎస్పీ జాతీయ జెండాను ఆవిష్కరించి, సల్యూట్ స్వీకరించారు.ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ %-%మనకు లభించిన స్వాతంత్ర్యం అనేకమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలితం. వారసత్వంగా వచ్చిన ఈ స్వేచ్ఛను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత. న్యాయం, భద్రత, శాంతి కోసం పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటారు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పట్టణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మణుగూరు ఐసిడిఎస్ కార్యాలయం లో జాతీయ జెండాను ఆవిష్కరించిన సిడిపిఓ జయలక్ష్మి. మరియు అధికారులు పాల్గొన్నారు.తాసిల్దార్ ఆఫీస్ లో.... మణుగూరులోని తాసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన తహసిల్దార్ అద్దంకి నరేష్ మరియు అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.మణుగూరు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం మణుగూరులోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.మణుగూరు వాసవి క్లబ్, వనితా వైభవం ఆధ్వర్యంలో79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మణుగూరు వాసవి క్లబ్ వనిత వైభవం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి 60 మంది పేదలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది.

**ప్రాథమిక వ్యవసాయ సంఘం కార్యాలయంలో...**

79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మణుగూరు ప్రాథమిక వ్యవసాయ సంఘం కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ చేసినటువంటి మణుగూరు సొసైటీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు పాల్గొన్న ఉపాధ్యక్షులు డైరెక్టర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

మండల పరిషత్ ఉన్నత పాఠశాలబీమణుగూరు:స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల పరిషత్ ఉన్నత పాఠశాల శివలింగాపురం నందు ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. స్వాతంత్రసమరయోధులను వారు చేసినటువంటి త్యాగా లను మరలా స్మరించుకోవడం జరిగినది. వారి త్యాగాల ఫలితంగానే స్వతంత్రం రావడం జరిగిందని, అన్నారు పిల్లలు విద్యాబుద్ధులు సరిగా నేర్చుకొని మంచి ఉన్నత స్థానాలకు ఎదగాలని స్కూల్ హెడ్ మాస్టర్ ఉపేందర్ ఇన్చార్జి హెచ్ఎం దుర్గాదేవి కొనియాడారు, ఎయిడ్ సంస్థ మండల కమిటీ ఆర్గనైజర్ నాగుల జ్యోతి మాట్లాడుతూనేటి ప్రపంచంలో డ్రగ్స్ అనేది ఒక మహమ్మారిలా చాప కింద నీళ్ల ప్రవహిస్తుందని ఈరోజు గ్రామాలలో స్కూలు వరకు కూడా ఈ డ్రగ్స్ అనేది వ్యాప్తి చెందిందని తెలిపారు. దీనికి దూరంగా ఉండాలని తెలపడం జరిగింది. అలాగే బాల్యవివాహాల గురించి చిన్న పిల్లలపై జరుగుతున్న అత్యాచారాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. స్కూల్ హెడ్ మాస్టర్ కె .ఉపేందర్ ఇన్చార్జి హెచ్ఎం దుర్గాదేవి ఉపాధ్యాయులు ఎం. భారతి జి.సావిత్రి బి.విజయలక్ష్మి బి .రామ ఐ సి డి ఎస్ టీచర్ సుమలత మరియు తదితరులు పాల్గొన్నారు.

**ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్ యూనియన్ ఆఫీస్...**

79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రైవేట్ వర్కర్స్ యూనియన్ ఆఫీసులో జాతీయ జెండాను ఆవిష్కరించిన పుప్పాల సత్యనారాయణ ఆవిష్కరించారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుధా వెంకటేశ్వర్లు మరియు తోటి ఎలక్ట్రిషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**
**- మండల అధ్యక్షుడు పీరనాకి నవీన్**
**- పట్టణ అధ్యక్షులు శివ**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ సత్యనారాయణ మణుగూరు: ఆగస్టు 15 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు స్వయంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశభక్తి గీతాల నడుమ గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ు స్వాతంత్ర్యం అనేది మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలమని, ప్రతి పౌరుడు దేశ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత దేశ భవిష్యత్తు అని, వారికి దేశ సేవాభావం, సాంస్కృతిక విలువలు, మరియు సామాజిక బాధ్యతలు పెంపొందించడం అత్యవసరమని అన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రభుత్వ సిబ్బంది, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**మణుగూరు మున్సిపల్ కార్యాలయంలో...**

మణుగూరు మున్సిపాలిటీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మణుగూరు మున్సిపల్ కమిషనర్ టి. ప్రసాద్ రావు ఈ కార్యక్రమంలో అధికారులు తోటి సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.నేతాజీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ్రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ప్రముఖ వైదులు డాక్టర్ సునీల్ మణుగూరు నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్టేడియంలో నేతాజీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనైనది.ఈ కార్యక్రమాన్ని మణుగూరు ఏరియా ఆస్పత్రి ప్రముఖ వైదులు డాక్టర్ సునీల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నేతాజీ వాకర్స్ క్లబ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్ యూనియన్ ఆఫీస్....**

79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రైవేట్ వర్కర్స్ యూనియన్ ఆఫీసులో జాతీయ జెండాను ఆవిష్కరించిన పుప్పాల సత్యనారాయణ ఆవిష్కరించారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుధా వెంకటేశ్వర్లు మరియు తోటి ఎలక్ట్రిషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో...**

జాతీయ జెండా ఆవిష్కరించిన యూనియన్ అధ్యక్షుడు తనుగుల శ్రీనివాస్ మరియు తోటి కార్మికులు ఈ కార్యక్రమంలో పూలరెడ్డి తిరుపతి జాన్ మేస్త్రి గడ్డం భాస్కర్ గురుస్వామి రెడ్డి నర్సిరెడ్డి మారేషు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మా గోడును ఆలకించండి మహాప్రభో

**- ఇంక ఎన్నాళ్ళు ఈ బురదలో ప్రయాణం**
**- రాయల అప్పయ్య, ఆవుల మల్లయ్య**



పాలేరు, ఏదులాపురం. ఆగస్టు 15 ( నిజం చెపుతాం న్యూస్) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో వెంపటి నగర్ లో మోకాళ్ల లోతు బురదలో జీవిస్తున్న ప్రజల ఆవేదన. కొన్ని దశాబ్దాలుగా గ్రామపంచాయతీ గా ఉన్న ఎదులాపురం అను గ్రామం లో ఎంతమంది సర్పంచ్ లు అయినా, ఎన్ని రాజకీయ పార్టీలు మారిన మా జీవితాలు మారకపోగా, ఈ బురద కూపంలో జీవిస్తూ ఉన్న సందర్భంలో కళ్ళు కాయలుగా చేస్తూ మా జీవితాలు ఎప్పుడు మారుతాయి అని ఆలోచనలతో నివసిస్తున్న సందర్భంలో మన తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నూతనంగా ఎదులాపురమును మున్సిపాలిటీగా మార్చమైనది. అప్పుడు మేము చాలా సంతోషంగా ఉన్నాము. అయినప్పటికీ మా ఆలోచనలు, మా అశలు కలగానే మిగిలిపోయాయి. ఏదో మున్సిపాలిటీ అయింది రోడ్లు బాగుపడతాయి డ్రైనేజీలు వస్తాయి, మేము ప్రశాంతంగా, సుఖమైన ప్రయాణం చేయవచ్చు అని ఎంతో ఆనందంతో, ఆలోచనతో జీవిస్తున్నప్పటికీ, ఇప్పటికీ మా ఆశలు కలగానే మిగిలి పోయాయి. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, మేము నమ్ముకున్న రాజకీయ నాయకులు మా యొక్క ఆవేదనను, గోడును, ఆలకించి కనీసం మా రోడ్డైనా బాగు చేయండి, అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ మేము నివసిస్తున్న పరిసరాలు మీ దృష్టికి రాకపోతే ఇప్పటికైనా మీరు మా పరిసర ప్రాంతాలను దర్శించి, మా స్థితిగతులను కళ్లారా చూసి, ఆలోచించి మాకు సిసి రోడ్లు, డ్రైనేజీలు తక్షణమే వేయగలరని, ప్రభుత్వ అధికారులను, రాజకీయ నాయకులను కోరుచున్నాము.

# నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయము నందు జాతీయ జెండా ఆవిష్కరణ

పాలేరు, నేలకొండపల్లి. ఆగస్టు 15 ( నిజం చెపుతాం న్యూస్)ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి, కాంగ్రెస్ పార్టీ ఆఫీస్, నందు జెండా ఆవిష్కరించిన, నేలకొండపల్లి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు. ఈ కార్యక్రమంలో మామిడి వెంకన్న, గుడిపాటి ముక్కంటి, గుడిబోయిన వెంకటేశ్వర్లు, గుండా బ్రహ్మం, లక్కం కొండ లు , రాయపుడి నారాయణరావు,కైలాసవు వేంకటేశ్వర్లు, మోర మల్లయ్య, మామిడి క్రిష్ణ,చిట్టెం శెట్టి వెంకటేష్, కైలాస్ వెంకటేష్, ఎస్.కె. సుభాని, అనంత్ సత్యనారాయణ, అబ్బూరిశ్రీనివాసరావు, కొండ లు, వెంకన్న, మరి కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.



# ఉత్తమ సేవ ప్రశంసా పత్రాన్ని అందుకున్న హెడ్ కానిస్టేబుల్ దయానంద్

**- ఆరుట్ల రత్నమాచార్యులు హెచ్ఎం జ్ఞాపకార్థం సౌండ్ సిస్టంను అందజేసిన వారి కుమారుడు రాఘవాచార్యులు వకుళ మాల దంపతులు**





ఆగస్టు 15 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధివైరా నియోజకవర్గంలోని జూలూరుపాడు మండల పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా బాధ్యతాయుత విధులు నిర్వహిస్తూ అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి ఉన్నత సేవలు అందిస్తున్న"దయానంద్"కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని హెడ్ కానిస్టేబుల్ దయానంద్ కి ఇచ్చి ఘనంగా సన్మానించారు. జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామంలోని ఎంపీపీఎస్ స్కూల్ (రిటైర్డ్) హెచ్ఎం గా పనిచేసిన ఆరుట్ల రత్నమాచార్యులు వారి జ్ఞాపకార్థం వారి కుమారులు ఆరుట్ల రాఘవాచార్యులు వకుళమాల దంపతులు కాకర్ల ఎంపీపీఎస్ స్కూల్ నకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థుల సౌకర్యార్థం సౌండ్ సిస్టం ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయకు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దేవేందర్ రూపుప్లా మిరియాల రమేష్ విద్యార్థినీ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..





చర్ల ఆగస్టు 15( నిజం చెపుతాం) మండలంలో ప్రభుత్వ ప్రైవేటు. కార్యాలయాల్లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ ఎం శ్రీనివాస్. పోలీస్ స్టేషన్లో. సిఐ రాజు వర్మ. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి.ఈదయ్య. విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ వెంకటేశ్వరరావు. శ్రీ శక్తి కార్యాలయం లో ఐకెపి ఎపిఎం లక్ష్మీ దుర్గ. విద్యాశాఖ కార్యాలయంలో. ఎంఏఓ. వి. వి. రమణ. అటవీ శాఖ కార్యాలయంలో ఇన్చార్జి రేంజర్. కృష్ణ. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ సాయి వర్ధన్. మేజర్ పంచాయతీ కార్యాలయంలో ఈవో. లోకల సురేష్. గ్రంథాలయంలో. గ్రంథ పాలకులు. చక్క బొట్ల వంశీకృష్ణ. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మండల అధ్యక్షులు సోయం రాజారావు. బిజెపి పార్టీ కార్యాలయం. అధ్యక్షులు నూప రమేష్ లో. బీఎస్పీ పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి. కొండ చరణ్. సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి మచ్చ రామారావు సిపిఐ కార్యాలయంలో కార్యదర్శి నూపా పోతయ్య. వివిధ పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

***చర్ల ఆగస్టు 15( నిజం చెపుతాం)***

మండలంలో ప్రభుత్వ ప్రైవేటు. కార్యాలయాల్లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ ఎం శ్రీనివాస్. పోలీస్ స్టేషన్లో. సిఐ రాజు వర్మ. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి.ఈదయ్య. విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ వెంకటేశ్వరరావు. శ్రీ శక్తి కార్యాలయం లో ఐకెపి ఎపిఎం లక్ష్మీ దుర్గ. విద్యాశాఖ కార్యాలయంలో. ఎంఏఓ. వి. వి. రమణ. అటవీ శాఖ కార్యాలయంలో ఇన్చార్జి రేంజర్. కృష్ణ. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ సాయి వర్ధన్. మేజర్ పంచాయతీ కార్యాలయంలో ఈవో. లోకల సురేష్. గ్రంథాలయంలో. గ్రంథ పాలకులు. చక్క బొట్ల వంశీకృష్ణ. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మండల అధ్యక్షులు సోయం రాజారావు. బిజెపి పార్టీ కార్యాలయం. అధ్యక్షులు నూప రమేష్ లో. బీఎస్పీ పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి. కొండ చరణ్. సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి మచ్చ రామారావు సిపిఐ కార్యాలయంలో కార్యదర్శి నూపా పోతయ్య. వివిధ పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# 79వ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి

భద్రాచ లం ఆగస్టు 15 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గుండాల సచివాలయం మరియు పినపల్లి హైస్కూల్లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొని ముందుగా స్వాతంత్రం కోసం త్యాగాలు చేసిన అమరవీరుల ఫోటోలకు పూలమాలలు వేసి,కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ దనిశెట్టి సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం గుండాల ఎంపీటీసీ మాట్లాడుతూ బ్రిటిష్ వారి పరిపాలనలో మనం 200 సంవత్సరాలు బానిసలుగా మగ్గడం జరిగింది. వారి వ్యాపార నిమిత్తం మన దేశం వచ్చి మన ఖనిజ సంపదను మొత్తం కొల్లగొట్టి భారతీయులను బానిసలుగా మార్చుకున్న తరుణంలో భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో వీరులు , మహానుభావుల త్యాగాల ఫలితమే ఈ స్వాతంత్ర దినోత్సవం అని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మన దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాలి, దేశ పురోగతికి దోహదపడే సామర్థ్యం, పర్యావరణ పరిరక్షణ, చట్టాన్ని గౌరవించడం, తోటి వారికి సహాయపడటం, దేశ ప్రజల కోసం మంచి పనులు చేయడం, బాధ్యతాయుతమైన పౌరులుగా ఉంటూ దేశాభివృద్ధికి కృషి చేయడం వంటివి ప్రతి పౌరుడు చేయాలనే సూచించారు.. 2024 -25 సంవత్సరంలో పదవ తరగతిలో



టాపర్ ధనిశెట్టి లక్ష్మీ సహజకు కొత్తపల్లి వినోద్ కుమార్ వారి అమ్మగారి జ్ఞాపకార్థం 1,116 రూపాయలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండి శీతాలక్ష్మి, ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, ఉప సర్పంచ్ తోట శశి కుమార్, స్కూల్ హెచ్ఎం పి లక్ష్మి, ఎస్ఎంసి చైర్మన్ ధనిశెట్టి సత్యనారాయణ న్యాయవాది అవులూరి సత్యనారాయణ, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు పేరాల వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు నడిపింటి వెంకన్న , టిడిపి నాయకుడు ముత్యం సురేష్ పెసా కార్యదర్శి ఇర్పా అజయ్ గుండి రాము, కొత్తపల్లి వినోద్ పాఠశాల సిబ్బంది, సచివాలయ సిబ్బంది , అంగన్వాడీ సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవకు గాను బెస్ట్ అవార్డులను ప్రశంసా పత్రాలను అందుకున్న బెస్ట్ ఎంప్లాయిస్

ఆగస్టు 15 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సంబరాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెంజిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా జూలూరుపాడు మండలానికి చెందిన పలువురు ఉద్యోగస్తులు తమ ఉత్తమ సేవకు గాను ప్రభుత్వం గుర్తించి వారికి ఉత్తమ సేవా పతకం,ప్రశంసా పత్రాలు అందుకున్న జూలూరుపాడు 1)మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆదినారాయణ విధి నిర్వహణలో ఇద్దరు ఆర్ఐలు చేయవలసిన పనులన్నిటిని ఒక్కడే పూర్తి చేస్తూ ప్రజల మన్ననలను పొందిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆదినారాయణ (2)విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా కృషి చేసిన ఇంటిలిజెన్స్ కానిస్టేబుల్ ఎం మురళి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు (3)జూలూరుపాడు మండల పంచాయతీల అధికారిగా పనిచేస్తున్న తులసీరామ్ విధి



నిర్వహణలో ఆయన కృషిని గుర్తించి ప్రభుత్వం ఉత్తమ సేవ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు మరియు (4)జూలూరుపాడు మండల టౌన్ (ఏ) లైన్మెన్ నల్లగట్ల భాస్కరరావు సేవలను గుర్తించి వారికి బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు ప్రశంసా పత్రం అందుకున్నారు.

# 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే

భద్రాచలం ఆగస్టు 15( నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,బైక్ మెకానిక్ యూనియన్, ఇండస్ట్రియల్ ఏరియా యూనియన్, జి టి ఆర్ యూనియన్, ప్రైవేట్ ఎలక్ట్రికల్ యూనియన్, పాత కూరగాయల మార్కెట్ నందు, దుర్గ స్వీట్స్, నెహ్రూ మార్కెట్ రోడ్డు, చప్టాదిగువ గాంధీ విగ్రహం దగ్గర 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, అరికెల తిరుపతిరావు, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, చింతాడి చిట్టిబాబు, తాళ్ళపల్లి రమేష్ గౌడ్, పుల్లగిరి నాగేంద్ర, లకావత్ వెంకటేశ్వర్లు, బండారు నాగేశ్వరరావు, ఎండి జిందా,గాడి. విజయ్, చాట్ల రవి, మామిడి పుల్లారావు, చింతాడి రామకృష్ణ, బుడగం శ్రీనివాస్, సరెళ నరేష్, కోటేష్, జాస్తి గంగా భారతి, పునుగుపాటి సీత, మానే కమల, మైదిల్ బి, రసూల్ బి, సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఎంపీడీవో గా నేలకొండపల్లి ఎంపీడీఓ ఎర్రయ్య

**- ఎంపీడీఓ ఎర్రయ్య కు అభినందనలు తెలిపిన పలువురు జిల్లా, మండల నాయకులు**

పాలేరు, నేలకొండపల్లి. ఆగస్టు 15 ( నిజం చెపుతాం న్యూస్)నేలకొండపల్లి ఎంపీడీఓ ఎర్రయ్య ఖమ్మం జిల్లా ఉత్తమ ఎంపీడీఓ గా అవార్డు అందుకున్నారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఖమ్మం లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. మండలం లో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా పట్ల ఆయన చేసిన సేవలకు గుర్తుగా ఈ అవార్డు లభించింది. నేలకొండపల్లి ఎంపీడీఓ ఎర్రయ్య కు అవార్డు రావడం పట్ల రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల



సీతారాములు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవింద రావు, బోదులబండ మాజీ ఎంపీటీసీ కట్టెకోల సుధాకర్ తో పాటు పలువురు మండల నాయకులు ఎంపీడీఓ ఎర్రయ్య కు అభినందనలు తెలిపారు.

# ఘనంగా శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్ట..






చర్ల ఆగస్టు 15 (నిజం చెపుతాం ) సాయిబాబా టెంపుల్ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్ట శుక్రవారం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ఈదయ్య. మాజీ సర్పంచ్ కాపుల కృష్ణార్జున్ రావు వీరబావాచారి. భూమి పూజ కార్యక్రమం నిర్వహించి శ్రీకృష్ణుని విగ్రహాన్ని ప్రతిష్టించారు ఈ సందర్భంగా ఎం.పి. డివో.మాట్లాడుతూ యాదవ సంఘం సభ్యులందరూ ఐక్యంతో కలిసి కట్టుగా ముందుకు వచ్చి ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు నరసింహారావు. మద్దిబోయిన సత్యనారాయణ. తెల్ల మేకల శ్రీను. యాలం రమేష్. దగ్గుపల్లి రమేష్ సాయిల సతీష్. జెట్టి నరసింహ మూర్తి.సాయిల శ్రీను. సతీష్. హరీష్. లక్ష్మణ్. శ్రావణ్. వెల్డింగ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ తాసిల్దార్ గా ధనియాల వెంకటేశ్వర్లు...

**- ఎంపీడీఓ ఎర్రయ్య కు అభినందనలు తెలిపిన పలువురు జిల్లా, మండల నాయకులు**


పాలేరు, నేలకొండపల్లి. ఆగస్టు 15 ( నిజం చెపుతాం న్యూస్)నేలకొండపల్లి ఎంపీడీఓ ఎర్రయ్య ఖమ్మం జిల్లా ఉత్తమ ఎంపీడీఓ గా అవార్డు అందుకున్నారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఖమ్మం లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. మండలం లో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా పట్ల ఆయన చేసిన సేవలకు గుర్తుగా ఈ అవార్డు లభించింది. నేలకొండపల్లి ఎంపీడీఓ ఎర్రయ్య కు అవార్డు రావడం పట్ల రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల



సీతారాములు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవింద రావు, బోదులబండ మాజీ ఎంపీటీసీ కట్టెకోల సుధాకర్ తో పాటు పలువురు మండల నాయకులు ఎంపీడీఓ ఎర్రయ్య కు అభినందనలు తెలిపారు.

# షైన్ హై స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

బోనకల్ ఆగస్టు 15,నిజం చెపుతాం స్థానిక షైన్ హైస్కూల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు , బోనకల్ యస్ ఐ వెంకన్న జాతీయ పతకాన్ని ఎగురవేశారు అనంతరం మాట్లాడుతూ మన భారత దేశం గొప్పదని, పిల్లలందరూ కుల, మత బేధం లేకుండా సోదర భావం తో మెలగాలని, దేశ అభివృద్ధి కి తోడ్పడాలని అన్నారు...రాబోయే కాలానికి యువత పిల్లలే అని దేశ అభివృద్ధి వారి చేతుల్లోనే ఉందని అన్నారు...పిల్లలు ఎటువంటి వ్యసనాలకు లోనవద్దని, దేశ భక్తిని నర నరాల్లో నింపుకోవాలని అన్నారు...అనంతరం పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ, మన దేశం లో, భిన్న కులాలు, భిన్న జాతులు, భిన్న మతాలు ఉన్నాయని, అయినప్పటికి భారతీయులం అందరం కలిసి మెలిసి ఉంటామని, అందరం ఒక్కటే అని అన్నారు...ఈ




కార్యక్రమం లో బోనకల్ వెంకన్న , కరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ ఎ.శ్వేత, అడ్మినిస్ట్రేషన్ పి. నాగేశ్వరావు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు...

# కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ మధు

**- అభినందించిన మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 15 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో, పట్టణ ప్రణాళిక విభాగం అసిస్టెంట్ మధు విశేష సేవలకు గుర్తింపుగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. పట్టణ అభివృద్ధి, శుభ్రత, సమయానుసారమైన ప్రణాళికా అమలులో మధు చూపిన కృషి ప్రశంసనీయమని అధికారులు తెలిపారు. అదేవిధంగా వర్గ ఇన్స్పెక్టర్ కోటేశ్వరావు మరియు టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ మధు సేవలు గుర్తించి ప్రత్యేకంగా మున్సిపల్ కమిషనర్ అభినందించారు.



# అభివృద్ధి పేరుతో ప్రజల.. ఆశలను వమ్ము చేశారు..

**- అభివృద్ధి అంటే ఇసుక రాంపులేనా..బిఆర్ఎస్..**

చర్ల ఆగస్టు 15( నిజం చెపుతాం) భద్రాచలం ఎమ్మెల్యే అభివృద్ధి పేరుతో ప్రజల ఆశలను వమ్ము చేశారని. బిఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కోకన్వీనర్ అయినవోలు పవన్ కుమార్ విమర్శించారు శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు అభివృద్ధి అంటూనే భద్రాచలం నియోజకవర్గాన్ని 15 సంవత్సరాలు వెనక్కి తీసుకువెళ్లి న ఘనత ఎమ్మెల్యేకే దక్కిందని అన్నారు అభివృద్ధి అంటూ పార్టీ మారి అభివృద్ధి అంటే ఇసుక ర్యాంపులే అన్న సందంగా ఎమ్మెల్యే వ్యవహార శైలి ఉందని ఆరోపించారు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కష్టంతో గెలిచి వారి ఆశలను వమ్ము చేశారని అన్నారు భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని గుర్తు చేశారు భద్రాచలం వెంకటాపురం వెళ్లాలంటే వంతెనలు కూలిపోయి పట్టించుకునే నాధుడే లేదని ప్రజలు చీదరించుకుంటున్నారని ఆరోపించారు. చర్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫైర్ స్టేషన్ వద్ది పేట లిఫ్ట్ ఇరిగేషన్ హామీలు ఇచ్చి అమలు చేయడంలో విఫలమయ్యారని హామీలను గాలికి వదిలేసారని



అన్నారు రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెపుతారని. అన్నారు. రాబోయే స్థానిక పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయమని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు సోయం రాజారావు. మాజీ ఎంపీపీ కోదండ రామయ్య నియోజకవర్గ ఇన్చార్జి కాకి అనిల్ ఎస్సీ సెల్ కొంపత్తిని రాము బీసీ సెల్ గోరంట్ల వెంకటేశ్వర్లు ఎస్టీ సెల్ కారం కన్నారావు సీనియర్ నాయకులు. ఎస్ డి అజీజ్ ఎస్కే సాదిక్ తోటపల్లి మాధవరావు పంజా రాజు. బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాంటిస్సోరి శ్రీ సత్యభాస్కర పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**-ముఖ్య అతిథి డీఎస్పీ వంగ రవీందర్ రెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 15 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మాంటిస్సోరి శ్రీ సత్యభాస్కర పాఠశాలలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వంగ రవీందర్ రెడ్డి డి.ఎస్.పి హాజరయ్యారు. ఉదయం 9:00 గంటలకు, ముఖ్య అతిథి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ గీతం ఆలపించిన అనంతరం, ఆయన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా వంగ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, "దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది. యువత దేశాభివృద్ధిలో పాలుపంచుకుని, స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి," అని సందేశమిచ్చారు. పాఠశాల విద్యార్థులు దేశభక్తిని చాటిచెప్పే పాటలు, మ్యూజిక్ ప్లే , పిరమిడ్ షో మరియు నృత్యాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు .ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ జోస్ నెడుంతుండ పిల్లలకు



స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ ముల్లంగి శివారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐసాక్ థామస్ ప్రధానోపాధ్యాయురాలు మెరినా మోసెస్ మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో అందరికీ స్వీట్లు మరియు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు.

# జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న కోటేశ్వరరావు

**- అభినందించిన మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రావు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఆగస్టు 15 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చెందిన కోటేశ్వరరావు విశేష సేవలకు గాను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. వివిధ సామాజిక కార్యక్రమాలు, ప్రజా సేవా కార్యక్రమాలలో తన సేవలను అంకితభావంతో అందిస్తూ, సమాజంలో ఆదర్శంగా నిలిచిన కోటేశ్వరరావు కృషిని జిల్లా అధికారులు ప్రశంసించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ం "సామాజిక సేవ అంటే కేవలం మాటల్లో కాదు, కృషిలో చూపించాలి. కోటేశ్వరరావు అందుకు ఒక స్ఫూర్తిదాయక ఉదాహరణ" అని అభినందించారు. తనకు లభించిన ఈ గౌరవం పట్ల కోటేశ్వరరావు ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరింత సమాజ సేవలో




భాగస్వామ్యం అవుతానని సంకల్పం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు, మిత్రులు, తోటి సిబ్బంది మరియు సహచరులు ఆయనను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# బోనకల్ తహసీల్దార్ కి ఉత్తమ సేవ ప్రశంస పురస్కారం

బోనకల్ ఆగస్టు 15,నిజం చేపుతాం 79భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రెవిన్యూ శాఖలో అత్యుత్తమ స్థాయిలో సేవలందించిన బోనకల్ తహసిల్దార్ మద్దెల రమాదేవి కి ఉత్తమ సేవా ప్రశంసా పత్రని కలెక్టర్ అనుదీప్,చేతుల మీదగా అందించారు. యం ఆర్ ఓ గా బాధ్యతలు చేపట్టి నప్పటి నుండి తనదైన శైలిలో రెవిన్యూ శాఖ సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ రైతులకు ఇబ్బంది కలగకుండా సేవలు అందిచచారు . ఆమెకు మండల అధికారుల , ప్రజల నుండి కూడా సర్వత్ర హర్షం వ్యక్తమవుతుంది.




# ముదిగొండలో చిన్నారులపై ముకుమ్మడిగా కుక్కలు, కోతులు దాడి

**- విపరీతంగా గాయాలపాలవుతున్న మండల ప్రజలు.**

**- మండలంలో ఎక్కడ చూసినా కోతులు, కుక్కలు బీభత్సం.**

పాలేరు, ఆగస్టు 15 ( నిజం చెపుతాం న్యూస్)రోడ్డుపై ఒంటరిగా వెళ్లాలన్న ప్రాణాలు అరిచేతులు పెట్టుకొని బయటికి వెళ్లాల్సిన పరిస్థితి.ఇప్పటికే కుక్కలు, కోతులు దాడిలో పలువురికి గాయాలు...నెలకు పదుల సంఖ్యలో



కేసులు నమోదు.ముదిగొండ, వల్లభి ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో అధికంగా కుక్కలు, కోతులు దాడి కేసులో ఎక్కువ.పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోని అధికారులు.చేతులెత్తేస్తున్న అధికారులు పట్టించుకోని ప్రజాప్రతినిధులు, నాయకులు,బిగ్రామాల వారిగా ప్రజలందరూ ఒకటై ముందుకొస్తే తప్ప కోతులు, కుక్కలు సమస్యల పరిష్కారానికి మార్గం లేదా అని ప్రజలు ఆందోళనలను చెందుతున్నారు.

# 212 బిఎన్ సిఆర్పిఎఫ్ 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

భద్రాచలం ఆగస్టు 15 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:212 బిఎన్ సిఆర్పిఎఫ్ 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కమాండెంట్ 212 బిఎన్ జెండా ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను అందరికీ వివరించారు, ఆ తర్వాత స్వీట్లు పంపిణీ చేశారు.ఈ విజయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో కమాండెంట్ దినేష్ కుమార్, సెకండ్ కమాండ్ ఆఫీసర్ శర్మ, డిప్యూటీ కమాండెంట్ డాక్టర్ శ్యామ్ కుమార్, ఎస్ఎంఓ/డిసి మరియు సబార్డినేట్ అధికారులు మరియు సైనికులు సహా ఇతర అధికారులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. దీనిలో సివిల్ వైద్యులు కూడా పాల్గొన్నారు మరియు రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు. దీని తరువాత, శ్యామ్ పై క్రీడలను నిర్వహించడం ద్వారా సాధారణ ప్రజలతో సిఆర్పిఎఫ్ సంబంధాన్ని మరింత బలోపేతం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని గొప్ప వైభవంగా మరియు ప్రదర్శనతో జరుపుకుంటూ, ఒక సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో అన్ని అధికారులు సబార్డినేట్ అధికారులు మరియు సైనికులు ఉత్సాహంగా పాల్గొని 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని విజయవంతం మరియు చిరస్మరణీయంగా మార్చారు.





# ఉత్తమ రవాణా శాఖ అధికారిగా ప్రశంశ పత్రం అందజేత

**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న సంఘం వెంకట పుల్లయ్య**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణబీ ఆగస్టు 15 ( నిజం చెపుతాం ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్గా, అలాగే అసోసియేషన్ ఆఫ్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్స్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టీజీవోస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడుగా విధులు నిర్వహిస్తున్న సంగం వెంకట పుల్లయ్య , తన వృత్తి ద్వారా సమాజానికి రోడ్డు భద్రత %-% ప్రమాదాలు నివారణ కోసం వినూత్న పద్ధతుల్లో అవగాహన తరగతులు నిర్వహిస్తూ, ప్రజల్లో రహదారి భద్రతపై చైతన్యం కల్పించడంలో విశిష్టమైన సేవలు అందించారు.రోడ్డు భద్రత అవగాహనతో పాటు ఆయా సందర్భాలు పురస్కరించుకొని హెల్మెట్స్ పంపిణి చేయడం,ప్రతి ఒక్కరూ పుట్టిన రోజు, పెండ్లి రోజు వంటి ప్రత్యేక సందర్భాలలో, అలాగే లెర్నింగ్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ సందర్భాలలో కనీసం ఒక మొక్కను నాటి ప్రేమతో పెంచాలని పర్యావరణ పరిరక్షణకు ప్రోత్సహిస్తున్నారు. రక్తదానం ద్వారా అవసరార్థుల ప్రాణాలను కాపాడాలని,రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు బాధితులను గోల్డెన్ అవర్ లో ఆసుపత్రికి చేర్చేలా చర్యలు తీసుకుని గుడ్ సమారిటన్ గా నిలవాలని పౌర బాధ్యతను గుర్తు చేస్తున్నారు.ఈ సేవలను గుర్తించి, 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ రవాణా శాఖ అధికారి గా ప్రశంసా పత్రంతో సన్మానించారు. ఈ అవార్డును రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా అందుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.



పాటిల్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి. రోహిత్ రాజు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ నాకు ఈ అవార్డు రావడానికి తోడ్పాటు అందించిన జిల్లా రవాణాశాఖాధికారి వి.వెంకట రమణ కి, ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్ కి, అలాగే నాతో పాటు విధుల నిర్వహణలో భాగస్వామ్యమైన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. నాకు ప్రోత్సాహం అందించిన అందిస్తున్న రవాణా శాఖ ఉన్నతాధికారులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ అవార్డు నా వృత్తిపట్ల మరింత బాధ్యతను పెంచింది. ఇకపై ఇంకా ఉత్తమ సేవలు అందించడానికి కృషి చేస్తాను అని తెలియజేసారుఅలాగే వారితో పాటు ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రాలు అందుకున్న జిల్లా టీజీవో కార్యవర్గ సభ్యులు, గెజిటెడ్ అధికారులు, ఉద్యోగులు, కార్మికులు రవాణా శాఖలోని ఉద్యోగులందరికీ టీజీవోస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ మధు

**- అభినందించిన మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 15 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో, పట్టణ ప్రణాళిక విభాగం అసిస్టెంట్ మధు విశేష సేవలకు గుర్తింపుగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. పట్టణ అభివృద్ధి, శుభ్రత, సమయానుసారమైన ప్రణాళికా అమలులో మధు చూపిన కృషి ప్రశంసనీయమని అధికారులు తెలిపారు. అదేవిధంగా వర్గ ఇన్స్పెక్టర్ కోటేశ్వరావు మరియు టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ మధు సేవలు గుర్తించి ప్రత్యేకంగా మున్సిపల్ కమిషనర్ అభినందించారు.



# నిరుపేద కుటుంబానికి చేయూత

ఆగస్టు 15 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం, గుండెపుడి గ్రామంలో పుచ్చకాయల కొండల్రావు, రాంబాబుల నాయనమ్మ పుచ్చకాయల కల్లూరమ్మా ఇటీవలే మరణించారు ఈ విషయం తెలుసుకొని వారిని పరామర్శించి,నిరుపేద కుటుంబం ఐన కొండలరావు, రాంబాబులకు మిత్రులు దుద్దుకూరి సుమంత్ ఫ్రెండ్స్ సర్కిల్ సహకారంతో దుద్దుకూరి సుమంత్ ఆధ్వర్యంలో ఒక క్వింటా బియ్యం అందచేసి, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు కాళ్లూరి వెంకటేశ్వరావు,మాజీ %ఖాూజూ% అధ్యక్షులు కొమ్మినేని కృష్ణమూర్తి,%ఖాూజూ% సభ్యులు కళ్యాణపు నరేష్,పొన్నేకంటి వెంకటేశ్వర్లు,తూము కోటయ్య,గాదె కృష్ణయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచర్ల హరీష్,వేల్పుల గోపాలకృష్ణ,మద్దిబోయిన నాగరాజు,అనగంటి ధనమయ్య,వేల్పుల శివరామకృష్ణ,మద్దిబోయిన



మహేష్,బోడ హరిబాబు, బానోత్ అశోక్,ఆవుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ తాహసిల్దారుగా.. ఎం శ్రీనివాస్.. ఫ్రెండ్లీ పోలీసుగా వి. అప్పయ్య



చర్ల ఆగస్టు 15 (నిజం చెపుతాం) స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో భాగంగా మండల ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకుగాను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా తహసిల్దార్ ఎం శ్రీనివాస్. ఫ్రెండ్లీ పోలీస్ గా ఉత్తమ సేవలు అందించినందుకు రోడ్డు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా చర్ల పోలీస్ స్టేషన్ నుండి. వి. అయ్యప్ప లు ప్రసంశా పత్రాన్ని అందుకున్నారు. సేవలను గుర్తించి అవార్డును అందజేయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# ఆ ధర్మంగా నిలుస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐఏఎస్ ఐటీడీఏ పీవో రాహుల్



భద్రాచలం ఆగస్టు 15 ( నిజం చెపుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్నది ఆనాటి ప్రభుత్వ ఆసుపత్రుల దైన్యస్థితిపై ఓ సినీ గేయ రచయిత రాసిన పాత పాట అది. నేడు ఈ పాటకు పదాలు మారాయి.స్వరం కూడా మారింది. సామాన్యుల నుంచి, ఐఏఎస్ ల వరకు ప్రభుత్వ దవాఖానాకు పయనం కడుతున్న రోజులు వచ్చేసాయి. ఇది పచ్చి నిజం. ఇందుకు సజీవ సాక్ష్యం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఉదయం ఐటీడీఏ పీవో రాహుల్ సతీమణి మనీషా రాహుల్ పురుడు పోసుకుంది. కచ్చితంగా ఆగస్టు 15 రోజునే పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది.పిఓ రాహుల్ తండ్రి అయ్యారు.ఈ చూడాముచ్చటైన సంఘటన తెలుసుకోవాలంటే పూర్తి కథనం చదవాల్సిందే.భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఏజెన్సీ ప్రాంతానికే పెద్దదిక్కు.ప్రసవాల విషయంలో ఆసుపత్రికి పెద్ద రికార్డే ఉంది. ఇది మూడు రాష్ట్రాల పేదోళ్ల పెద్ద ఆసుపత్రి. ఇక్కడ ప్రతిరోజు ఓపి పెద్ద సంఖ్యలోనే ఉంటుంది. ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పేదల నుంచి, పెద్దల వరకు కూడా ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నారు సర్కార్ దవాఖానాలో ఐఏఎస్ సతీమణి ప్రసవం.సర్కార్ దబాఖానాలో ఐఏఎస్ సతీమణి పురుడు పోసుకున్న సంఘటన భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చోటుచేసుకుంది. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి రాహుల్ సతీమణి మనీషా రాహుల్ నిండు గర్భిణి. గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో పురిటి నొప్పులు రావడంతో ఆమెను హుటా హుటిన భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ఫ్రీ డెలివరీ అవుతుందేమోనని వేచి చూశారు. కానీ అలా జరగకపోవడంతో ఆపరేషన్ చేయడంతో శుక్రవారం ఉదయం 3.16 నిమిషాలకు పండంటి మగ బిడ్డకు ఆమె జన్మనిచ్చింది. పిఓ రాహుల్ తండ్రి అయ్యారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉండటంతో అందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఒక ఐఏఎస్ ఆఫీసర్అయినప్పటికీ.బి.రాహుల్ ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో తన సతీమణికి ప్రసవం జరిగేలా నిర్ణయం తీసుకున్నందుకు సర్వత్ర ఆశ్చర్య పడుతున్నారు. ప్రభుత్వ దవాఖానాలపై నమ్మకం కలిగేందుకు ఇటువంటి చర్యలు ఉపక్రమిస్తాయని పలువురు చర్చించుకుంటున్నారు..పంద్రాగస్టు నాడే పండంటి బిడ్డకు పీఓ తండ్రిఆగస్టు15 తెల్లవారుజామున, అందులోనూ శుక్రవారం, స్వాతంత్ర్య దినోత్సవం నాడే ఐటిడిఏ పిఓ పండంటి మగ బిడ్డకు తండ్రి అయ్యారు. పిఓ రాహుల్ అంటేనే ప్రతి విషయంలో ఒక స్పెషల్ ఉంటుంది. పేరు బలమో ఏమో కానీ అన్ని అంశాల్లో కూడా పిఓది ప్రత్యేక శైలి. భద్రాచలం ఐటిడిఏ పిఓగా ఏడాది పాలనను విజయవంతంగా పూర్తి చేశారు. విద్యలో తనదైన శైలిలో మార్పు చూపించారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు ఫీవో రాహుల్ సృష్టి ట్రైబల్ మ్యూజియం అద్దం పడుతోంది. వారి సతీమణి మనిషా కూడా ప్రభుత్వ ఉపాధ్యాయురాలే. వీరిది ప్రేమ వివాహం. పిఓ సతీమణి చక్కని పెయింటర్ కూడా. వీరిద్దరిది అన్యోన్య దాంపత్యం. చూడ ముచ్చటైన ఈ జంట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా నిర్ణయం తీసుకోవడం అందరి చేత ప్రసంశింప జేసింది. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.జితేష్ పాటిల్ సతీమణికి కూడా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగిన విషయం విధితమే. భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్ సతీమణి మనిషా రాహులకు ప్రసవంకు గైనిక్ డాక్టర్స్ డా. సాత్విక, డా. శంషాద్ మత్తు వైద్యురాలు డా.కౌండిన్య, చిన్న పిల్లల వైద్య నిపుణులు డా. క్రాపా విజయ్,మిడ్ వైఫ్ విజయం శ్రీ,పుష్పలతహెడ్ సిస్టర్స్ రాజ్యలక్ష్మి, సునీత, కళ్యాణి, ఓ.టి అటెండెంట్స్.నిర్మల, సుజాత, ఖాజా, శివ ఏడిఎంహెచ్ఓ.డా. సైదులు,డా. చైతన్య, భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రామకృష్ణ తదితరులు వైద్య సేవలు అందించారు. ఇదిలా ఉండగా పండంటి మగ బిడ్డకు తండ్రి అయిన ఐటీడీపీఓ రాహుల్ ఐఏఎస్ కు ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజు, వివిధ యూనిట్ అధికారులు స్వీట్ తినిపించి ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు.అదనపు పౌర సంబంధాల అధికారి కార్యాలయం భద్రాచలం నుండి జారీ చేయడం అయినది.

# నిజామాబాద్: దేవాదాయ శాఖ ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్లో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో దేవాదాయ శాఖలో ఉత్తమ సేవలందించినందుకు గాను ఎన్. రాములు (ఈఓ), ఎం. చిన్నయ్య (రికార్డ్ అసిస్టెంట్) లకు జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారిని దేవాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ విజయ రామారావు, ఉమ్మడి నిజాంబాద్, కామారెడ్డి జిల్లాల ఈఓలు రవీందర్, వేణు, శ్రీధర్, శ్రీధర్ రావు, ప్రభు మరియు జిల్లా కార్యాలయ సిబ్బంది అభినందించారు.



# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్**

వైరా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆగస్టు 15 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధివైరా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వైరా79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి వేడుకల్లో వైరా నియోజకవర్గం శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ జెండాను ఆవిష్కరించి, గౌరవవందనం చేశారు స్వాతంత్ర్యసమర యోధులకు నివాళులు అర్పించారు అనంతరం మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాధికారుల నుండి దాస్య విముక్తి గావించడం కోసం ఎందరో వీరాధివీరులు,మహానీయులు,తమ ప్రాణాలొడ్డి జీవితాలను అర్పించారని వారి సేవలను కోనియాడారు తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉ ందన్నారు తెలంగాణ లో అమలవుతున్న సంక్షేమ పథకాలు



దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని వెల్లడించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేశంపేట మండల కేంద్రంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు





కేశంపేట ఆగస్టు 15 (నిజం చెపుతాం)కేశంపేట మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం దగ్గర ఎమ్మార్వో ఆజాంఅలీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య ఫలాలను అనుభవించడమే కాదు.. సమాజ సేవలో కూడా అందరూ భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా మాట్లాడారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ఇన్చార్జి ఎంపిడిఓ కిష్టయ్య త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు. కేశంపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ నరహరి జాతీయ జెండాను ఎగరవేశారు. ఎస్సై రాజశేఖర్ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, తదనంతరం తోటి సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు.కేశంపేట మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామ వి ఐ పి స్కూల్ యాజమాన్యం మండల కేంద్రంలో చిన్నారులను ఆటపాటలతో కనువింపుగా కోలాటాల ఆటలతో ఆకట్టుకున్నారు, ఆ చిన్నారులకు సీఐ నరహరి ఎస్సై రాజశేఖర్ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో గీత, ఆర్ ఐ చెన్నకేశవులు, సీనియర్ అసిస్టెంట్ రవీందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ నర్సింలు, ఈసీ అజీజ్, నీలకంఠం బాబు, తదితర అధికారులు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, అన్ని పార్టీల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామం లో స్వతంత్ర దినోత్సవ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు

**- అలరించిన కూచిపూడి నృత్యం**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 16 ( నిజం చెపుతా%శీ%)ఉప్పల్ మినీ శిల్పారామం లో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీనిలయ అకాడమీ అఫ్ కూచిపూడి గురువర్యులు గీత మాధురి శిష్య బృందం సరస్వతి స్తుతి శివాష్టకం నారాయణీయం, దశావతారం ఆనంద తాండవం కృష్ణ శబ్దం తిల్లాన అంశాలను కళాకారులూ జీగీషా వర్ధన్, శ్రీఅంబుజ, లాస్య, హాసిని, నవ్యశ్రీ, యశస్వినీ, నైనితా, భావన, శ్రీతన్వి లు ప్రదర్శించి మెప్పించారు.



# పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో 79వ స్వాతంత్ర దినోత్సవ"




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15 (నిజం చెపుతాం):- పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ" పోలీస్ పరేడ్ గొ%శీ%డ్ లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేదికల్లో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తో పాటు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్.ఆర్.భూపతి రెడ్డి పాల్గొన్నారు. .




.నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15 (నిజం చెపుతాం):"ఇందల్వాయిమండలం బీజేపీ కార్యకర్తలు ఆధ్వర్యం లోజెండాఆవిష్కరణ" నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం లో బీజేపీ కార్యకర్తల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండలఅధ్యక్షులు.సత్యనారాయణ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం: ధన్ పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 15 (నిజం చెపుతాం):- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రజలకు ముఖ్య సూచనలు జారీ చేశారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. వర్షపు నీటి నిల్వలు, మలిన వాతావరణం డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులకు కారణం కావచ్చని తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, నీటి నిల్వలను తొలగించాలని ఆయన సూచించారు. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# శేర్లింగంపల్లి నియోజకవర్గం 106 డివిజన్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





శేరిలింగంపల్లి,ఆగస్టు 15 నిజంచెపుతాం ( శ్రీకాంత్ ) : - ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం 106 డివిజన్ లోని వివిధ కాలనీలు మరియు ప్రాంతాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గోపునగర్, నెహ్రూ నగర్, ఆర్.జి.కె కాలనీ, లింగంపల్లి, తారా నగర్, పాపిరెడ్డి కాలనీ, హెచ్.సి.యూ, గచ్చిబౌలి వంటి ప్రాంతాలలో జరిగిన ఈ వేడుకలకు గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ప్రధాన అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగురవేసారు. తరువాత మసీద్బండ సర్కిల్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి మారబోయిన రవి యాదవ్ ప్రధాన అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగురవేసారు. ........ ఈ సందర్భంగా మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వీరులకు నివాళులు అర్పిస్తున్నాం అని తెలిపారు. భారత స్వాతంత్ర పోరాటం ఒక అలుపెరగని పోరాటం, ఎందరో అమర వీరుల ప్రాణ త్యాగాలకు ప్రతీక అని అన్నారు. ఎందరో యోధులు వారి ప్రాణాలు పణంగా పెట్టి స్వాతంత్రాన్ని సాధించారని గుర్తుచేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మన దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాలని అన్నారు. దేశ పురోగతికి దోహదపడే సామర్థ్యం, పర్యావరణ పరిరక్షణ, చట్టాన్ని గౌరవించడం, తోటి వారికి సహాయపడటం, దేశ ప్రజల కోసం మంచి పనులు చేస్తామని ప్రతిజ్ఞ చేద్దామన్నారు. మన దేశం మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుంటూ.. బాధ్యతాయుతమైన పౌరులుగా ఉంటూ భారతదేశ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలందరికీ తెలియచేసారు. ఈ కార్యక్రమాలలో కే ఎన్ రాములు,శ్రీకాంత్ యాదవ్, సురేష్ యాదవ్ శ్రీశైలం యాదవ్, మల్లేష్ ముదిరాజ్,గడ్డం శ్రీనివాస్, శంకర్, సాయి నందన్ ముదిరాజ్,నవీన్ గౌడ్, గంగాధర్ గౌడ్, మున్నా, కొండకల శ్రీనివాస్, బుయ్య మల్లేష్ గౌడ్, పవన్, మహేష్,స్వామి, రమాదేవి, శేషికాల,కల, స్వరూప, దివ్య, నిరూప,రాజేశ్వరి తదితరులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువజన కార్యకర్తలు, స్థానిక ప్రజలులి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ప్రాంతంలోనూ పతాక ఎగురవేత, దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగగా, స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సాహం చుట్టూ ప్రతి ఒక్కరూ ఐక్యంగా నిలిచారు.



# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

అంబర్పేట్: జూలై 15( నిజం చెపుతాం ) ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబర్ పెట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ విచ్చేసి పటేల్ నగర్ చౌరస్తాలో,అలీ కేఫ్ మదర్సాలో,పటేల్ బాడాలో అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి మువ్వన్నెల జెండా నీ ఎగురవేశారు అనంతరం కార్పొరేటర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి డివిజన్ లోని ప్రేమ్ నగర్,న్యూ ప్రేమ్ నగర్,నరేంద్రనగర్,అన్నపూర్ణ నగర్,న్యూ పటేల్ నగర్, బాపూనగర్,చెన్నారెడ్డి నగర్, ఎం సి హెచ్ కాలనీలో, మువ్వన్నెల జెండాని ఎగురవేశారుఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతోమంది మహనీయుల త్యాగ ఫలితం నేటి స్వతంత్ర దినోత్సవమని,మహనీయులు చూపినా బాట నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అంబర్ పెట్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్,పలు బస్తీ లలో కాలనీ లలో మువ్వెనల జెండాని నెల కోల్పిన నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వెన్నెల జంట






## - మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా పండుగ

బోనకల్ ఆగస్టు 15 నిజం చెబుతాంబోనకల్ మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయంలోని 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ముందుగా బోనకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై వెంకన్న జె%శీ%డాను ఎగరవేసి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, బోనకల్ ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రమాదేవి జెండాను ఎగరవేశారు, బోనకల్ తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ రమాదేవి జెండాను ఎగరవేశారు, ఏటీఎం ఆఫీస్ లో ఏపిఎం సురేంద్రబాబు జెండాను ఎగరవేశారు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్రవంతి జెండాను ఎగరవేశారు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ నళిని జెండాను ఎగరవేశారు, 79వ స్వసంత్రం దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆగస్టు 15 ఔనత్యాన్ని దాన్ని ఫలాలను మనం ఎలా అనుభవిస్తున్నాము ఎందరో త్యాగమూర్తుల త్యాగధనం ద్వారానే మనం ఈరోజు ఇంత స్వతంత్రంగా ఉండగలుగుతున్నాము అని వారు తెలియజేశారు, మండల ప్రజలకు విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు పంచిపెట్టి, స్వతంత్ర దినోత్సవ గొప్పతనాన్ని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు ప్రజలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మాడ్గుల మండలంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

మాడ్గుల ఆగస్టు 15 (నిజం చెపుతాం):మండల పరిధిలోని ఆయా గ్రామాలలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు మండల తాహాసిల్దార్ కార్యాలయం పై తాహాసిల్దార్ వినయ్ సాగర్,మండల అభివృద్ధి అధికారి కార్యాలయం పై ఇన్ చార్జి మండల అభివృద్ధి అధికారి వేజన్న,పోలీస్ స్టేషన్ పై సిఐ వేణుగోపాల్ రావు,మండల విద్యా వనరుల కేంద్రం పై ఇన్ చార్జి విద్యాధికారి సర్దార్ నాయక్,విజయ డైరీ పై చైర్మన్ బొజ్జ సాయి రెడ్డి, మహిళా సమైక్య భవనంపై సమైక్య అధ్యక్షురాలు,మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ కార్యాలయం పై ఏపీఓ నార్సింగ్,పిఎసిఎస్ కార్యాలయం పై చైర్మన్ తిరుమల్ రెడ్డి,దివంగత కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి విగ్రహం వద్ద రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్,కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఎస్ ఓ రేఖ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుదర్శన్,ఇర్విన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పర్వతాలు,ఇర్విన్ ఆయుర్వేద వైద్యశాలలో డాక్టర్ రేఖ,మాడ్గుల,ఇర్విన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్ మోహన్, డాక్టర్ రఘురాం, మాడ్గుల ఎస్బిఐ బ్యాంకులో మేనేజర్,మాడ్గుల విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏఇ



శ్రీనివాసరావు,వీటితోపాటు మండలంలోని ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల పై ప్రత్యేక అధికారులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకలలో డిప్యూటీ తాహాసిల్దార్ రాజశేఖర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ కొత్త పాండు గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ అన్నెపాక (మిద్దె)రాములు, వీరితోపాటు వివిధ గ్రామాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్లో తెలంగాణ ముస్లిం ఏక్తా సంగం సభ్యుల రక్తదానం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 15 (నిజం చెపుతాం)తెలంగాణ ముస్లిం సంఘం ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఇర్ఫాన్ , అలీ ఖాన్ , ప్రభుత్వ బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేయడం జరిగింది. ఇప్పటివరకు మా సొసైటీ ఎన్నో సేవా కార్యక్రమాలు కూడా చేయడం జరిగింది ఈ రక్త దానం 15వ ఆగస్టు నుంచి 21వ ఆగస్టు వరకు ప్రభుత్వ బ్లడ్ బ్యాంకులో కొనసాగుతుంది కావున ప్రతి యువకులు స్వచ్ఛందంగా వచ్చి ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేయాలని సంఘం అధ్యక్షులు షేక్ ముజాహిద్ తెలిపారు. మరియు తలస్మియా పేషెంట్లకు, రక్తహీనతతో బాధపడుతున్న వారికి రక్తదానం చేసి ఆదుకోవాలని ప్రభుత్వ బ్లడ్ బ్యాంకులో రక్త కొరత కావడం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని మీ యొక్క అమూల్యమైన రక్తాన్ని రక్తదానం చేసి జీవితాన్ని ధన్యం చేసుకోవాలని తెలిపారు. రక్తదానం చేయండి నిండు ప్రాణాలను




కాపాడండి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముస్లిం సంఘ అధ్యక్షులు షేక్ ముజాహిద్, నర్స్ సుప్రీం డెంట్ వనజ, హెడ్ నర్స్ అపర్ణ , తెలంగాణ తలస్మియా సొసైటీ నిర్మల్ జిల్లా ఇన్చార్జ్ బ్లడ్ బ్యాంక్ టెక్నిక్ సూపర్వైజర్ మన్సూర్, అబ్దుల్ సాజిద్ , జుబేర్,ప్రధాన కార్యదర్శి అల్మాస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఫాజిల్ హాష్మీ ,ఇమ్రాన్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మరియు నియోజకవర్గ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు





శేరిలింగంపల్లి, ఆగస్టు 15 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - స్వతంత్ర పోరాటంలో పోరాడిన మహనీయులను స్మరించుకుంటూ, ప్రపంచ దేశాలతో పోటీపడుతూ మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో వేగంగా అతిపెద్ద శక్తివంతమైన దేశంగా ఎదుగుతున్న అభివృద్ధి కొనసాగాలని కోరుకుందాం... బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఈరోజు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని నియోజకవర్గం లోని లింగంపల్లి , కొండాపూర్, మాదాపూర్, పాపిరెడ్డి నగర్, వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ , హైదర్ నగర్ ,మియాపూర్, హఫీజ్ పేట్,గచ్చిబౌలి డివిజన్ల లోని పలు కాలనీ లలో బీజేపీ నాయకులు, అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మరియు నియోజకవర్గ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, మన దేశం ఒక శక్తివంతమైన దేశంగా ఎదగాలంటే ప్రజలు తమ బాధ్యతలను నిర్వర్తించాలన్నారు, కులం, మతం, ప్రాంతం అనే భేదాలు లేకుండా, ఒకే భారతదేశంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు, స్వతంత్ర పోరాటంలో పోరాడిన మహనీయులను స్మరించుకుంటూ, ప్రపంచ దేశాలతో పోటీపడుతూ మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో వేగంగా అతిపెద్ద శక్తివంతమైన దేశంగా ఎదుగుతున్న అభివృద్ధి కొనసాగాలని కోరుకుందామన్నారు, భవిష్యత్తు తరాలకు మన దేశ స్వతంత్రం కోసం ,అభ్యున్నతి కోసం పోరాడిన మహనీయుల గురించి తెలియజేస్తూ, ఒక సురక్షితమైన, సుసంపన్నమైన మరియు ప్రశాంతమైన దేశాన్ని అందించేందుకు మనమందరం కలిసి కృషి చెయ్యాలని కోరారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







## - వేడుకల్లో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 15 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా కేంద్రంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ నరేంద్ర మోదీనేతృత్వంలో భారత్ 3వ ఆర్థిక శక్తిగా వృద్ధి చెందిందని అన్నారు.అనంతరం జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం,గాంధీ పార్క్, ట్యాంక్ బండ్ లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో...**

జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జాతీయ జెండాను ఎగురవేశారు. పాఠశాల విద్యార్థులతో కలిసి జాతీయ గీతాలపన చేశారు. అంతకుముందు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కలెక్టర్ మిఠాయిలు, బహుమతులు అందజేశారు.అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ జాతీయ జండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, కలెక్టర్ క్యాంపు కార్యాలయ అధికారులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా పోలీసు కార్యాలయంలో...**

దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల ఋణం మనం ఎప్పటికీ తీర్చలేము%ఔ% కానీ వారి ఆశయాలను కాపాడటం మన కర్తవ్యము."జిల్లా ఎస్పీ డా జి. జానకి షర్మిలనిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయం లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి తో చాలా ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల ఉదయం 8:00 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు బలగాల సత్కార గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుల త్యాగాలను కొనియాడారు.దేశం కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించిన మహనీయుల ఋణం మనం ఎప్పటికీ తీర్చలేము%ఔ% కానీ వారి ఆశయ సాధన కొరకు ఎప్పుడూ మనం పాటు పడాలి. ప్రజాస్వామ్యాన్ని, చట్టవ్యవస్థను కాపాడటం మనందరి బాధ్యత. ప్రతి పోలీసు ఉద్యోగి ప్రజల భద్రత కోసం, న్యాయపాలన కోసం కట్టుబడి ఉండాలి. నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాల నివారణలో ప్రతిఒక్కరూ సమర్థవంతంగా పనిచేయాలి" అని పేర్కొన్నారు. అనంతరం పోలీసు సిబ్బంది, డి పి ఓ సిబ్బందికి మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపిఎస్, ఏఓ యూనస్ అలీ,ఇన్స్పెక్టర్లు,ఆర్ ఐ లు, ఎస్ఐ లు, ఆర్ ఎస్ ఐ లు, డి పి ఓ సిబ్బంది,పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందజేత

మాడ్గుల ఆగస్టు 15 (నిజం చెపుతాం): మండల పరిధిలోని కూభ్యతాండ ప్రాథమిక పాఠశాల 20 మంది విద్యార్థిని విద్యార్థులకు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, కలకొండ తాజా మాజీ ఎంపీటీసీ ఏమి రెడ్డి జైపాల్ రెడ్డి సొంత ఖర్చులతో విద్యార్థిని,విద్యార్థులకు ఏకరూప దుస్తులను స్వతంత్ర దినోత్సవం సందర్భంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి,అంబల్ల జంగయ్య గౌడ్,జెల్ల యాదయ్య గౌడ్, నరేందర్ నాయక్,కోరుకోరు తిరుపతి, పాఠశాల ఉపాధ్యాయుడు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ టెక్నికల్ అసిస్టెంట్ గా అవార్డు అందుకున్న మాలవత్ అనిల్ కుమార్

జన్నారం,ఆగస్టు 15,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండల కేంద్రంలోని కొత్తపేట గ్రామ వాసి అయినా మాలావత్ అనిల్ కుమార్ ఉత్తమ టెక్నికల్ అసిస్టెంట్ అవార్డు పొందారు.వివరాల్లోకి వెళ్తే జన్నారం మండలం కొత్తపేట గ్రామ పంచాయతీ లో నివాసం ఉంటున్న మాలవాత్ కాశీరాం పెద్ద కుమారుడు అనిల్.చిన్నప్పటి నుంచి ఎన్నో కష్టాలు ఎదురుకుని అంచెలంచెలుగా ఎదుగుతూ ఈ స్థాయిలో ఆయన ఉండడం ఆసిఫాబాద్ జిల్లాలోని చింతమానేపల్లికి మండలానికి ఈ అవార్డు తీసుకురావడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు.ఇప్పుడు ఆసిఫాబాద్ జిల్లా చింతనమానేపల్లి లో టెక్నికల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న అనిల్ కుమార్ కు ఈ యొక్క అవార్డును ఆషిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్వర దోత్రే మరియు డిఆర్డిఓ చేతుల మీదుగా ఆయన అందుకున్నారు.కలెక్టర్ మాట్లాడుతూ ఇలాంటి పదవులు అవార్డులు మరెన్నో పొందాలని ప్రతీ ఒక్కరు ఓర్పు సహనంతో ప్రజలకు ఇబ్బంది చేయకుండా,పనులు ప్రశాంతంగా చేసుకోవాలని అన్నారు.ఇలాంటి అవార్డులకు పనులు మంచి చేసి వారి వారి గ్రామ పంచాయతీలను మంచి స్థానంలో ఉంచిన వాళ్ళకి ఇలాంటి అవార్డులు ఇవ్వడం జరుగుతుందని అని ఆయన సూచించారు.ఈ అవార్డు పట్ల వారి తల్లి దండ్రులు మరియు కొత్తపేట గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.



# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు!!

జన్నారం,ఆగస్టు 15,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండల కేంద్రంలోని తెలంగాణా తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రం రాజారామ్ రెడ్డి జాతీయ పతకాన్ని ఆవిష్కరించి ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటితరం నాయకుల పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలన్నారు. నాటి ఉద్యమకారుల ఆశయాలను మనం కొనసాగించాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, మండల మాజీ అధ్యక్షులు సిటిమల భరత్,యూత్ మండల అధ్యక్షులు పేరం శ్రీనివాస్,కోఆప్షన్ సభ్యులు మున్వర్ అలీఖాన్,మాజీ ఎంపీపీ సత్యం,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు రాములు నాయక్,పట్టణ అధ్యక్షులు బాలసాని శ్రీనివాస్ గౌడ్,మండల నాయకులు వొల్లాల నర్సాగౌడ్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,భూతం శ్రీనివాస్, దుమాళ్ళ ఎల్లయ్య,రాగుల శంకర్,జంగం రవి,రాజు నాయక్,సాయిని ప్రసాద్ నేత,రవి,సోషల్ మీడియా జునుగురు గణేష్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమంభారీ వాహనాల రాకపోకలకు ప్రభుత్వం అనుమతించిన నేపథ్యంలో మండల సామాజికవేత్త శ్రీరాముల భూమాచారి,బీజేపీ ఎస్టీ సెల్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బద్రీనాయక్ ల దీక్ష పోరాటమే ఈ విజయానికి కారణమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రం రాజారామ్ రెడ్డి అన్నారు. పంద్రాగస్టు కార్యక్రమంలో వీరిద్దరిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





**యంగ్ స్టార్ట్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు!!....**

కామన్ పల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర యంగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జునుగురు గంగరాజం ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతకాన్ని ఆవిష్కరించి పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దుర్గం రాజేందర్,ప్రచార కార్యదర్శి దుర్గం లక్ష్మణ్,యూత్ సభ్యులు జునుగురు శ్రీనివాస్,జునుగురు రాకేష్,జునుగురు మహేష్,జాడి లక్ష్మణ్,కామెర దినేష్,కామెర గంగయ్య,నేతకాని సంఘం అధ్యక్షులు బోర్లకుంట వెంకటేష్,జునుగురు లచ్చన్న,జాడి శంకరయ్య,దుర్గం దుర్గయ్య,జాడి వెంకటేష్,జునుగురు గంగన్న,జాడి రాజశేఖర్, జునుగురు భీమలింగు,జునుగురు దుర్గయ్య,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ ఉద్యోగం సాధించిన యువకునికి ఘన సన్మానం

జన్నారం,ఆగస్టు 15,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండల కేంద్రంలోని కవ్వాల్ గ్రామానికి చెందిన కుంటాల సుకుమార్ ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఆర్మీ ఉద్యోగం సాధించగా నేడు కవ్వాల్ హై స్కూల్ లో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఫజల్ ఖాన్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామ ప్రజలు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కలిరాం,శేషు రావు,కుంటాల లక్ష్మణ్,కండ్లే రాజలింగు, పంబాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**- కలెక్టరేట్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 15 నిజం చెపుతాం)శుక్రవారం కలెక్టరేట్ లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ కు అధికారులు పూల మొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగరవేశారు. జాతీయ గీతాలాపన, తెలంగాణ రాష్ట్ర గీతాలాపన చేసిన తర్వాత కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి వివరాలను ఆయన కూలంకషంగా వివరించారు. అధికారుల పనితీరుతో జిల్లా అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలుస్తుందని చెప్పారు. జిల్లా అధికారులు సిబ్బంది మరింత ఉత్సాహంతో పని చేస్తూ, జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలని అన్నారు. వేడుకల్లో భాగంగా పాఠశాలల విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నా. ఫైనాన్స్ కమిషనర్ కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. గత సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన పలువురు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన బాలబాలికలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున నగదు



బహుమతిని అందజేశారు. జిల్లా ప్రణాళిక శాఖ, జిల్లా పౌర సమాచార శాఖ ఆధ్వర్యంలో వినూత్నంగా నిర్మల్ జిల్లాకు సంబంధించి మాసపత్రికను విడుదల చేశారు. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలోని పలు శాఖల ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు. పలువురు పోలీసులకు సేవా పతకాలను అందజేశారు. అవార్డులు ఉత్తమ పనితీరుకు నిదర్శనమని, అవార్డులు లభించిన అధికారులు మరింత ఉత్సాహంతో పనిచేయాలని అన్నారు. పలువురు దివ్యాంగులకు ఉపకరణాలను అందించారు. కలెక్టరేట్ ఆవరణలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, అవినాష్ కుమార్, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ సేవలకు పురస్కారం

**- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీ షబ్బీర్ అలీ జిల్లా కలెక్టర్ రాజర్షి చేతుల మీదుగా ప్రశాంసా పత్రం అందుకున్న ఫౌండర్ సత్యరాజ్ ఉపారప్**

నియోజకవర్గ ప్రతినిధి ప్రేమేందర్ ఆగస్టు 15 (నిజం చెపుతాం ): రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ స్థాపించి వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న గుడిహత్నూర్ మండల వాసి సత్యరాజ్ ఉపారపు స్వచ్ఛంద సేవా సంస్థల విభాగంలో ఉత్తమ సేవాలకు గాను సామాజిక సేవా ప్రశాంసా పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు శ్రీ షబ్బీర్ అలీ కలెక్టర్ రాజర్షి షా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారి చేతుల మీదుగా స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలోని పరేడ్ గ్రౌండ్ లో జరిగిన వేడుకల్లో ప్రశాంసా పత్రం అందుకున్నారు. రెండేళ్ల క్రితం రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ప్రారంభించి నాటి నుండి నేటి వరకు సామాజిక సేవలో నిమగ్నమై నిరు పేదలకు విద్యార్థులకు అవసరమైన వారికి సహాయం అందిస్తూ సామాజిక సేవలో ముందుంటున్నారు. అలాగే అనేక మంది విద్యార్థులకు సరైన దశ దిశలను నిర్దేశిస్తూ వారిని చైతన్య పరుచుటకు కృషి



చేస్తున్నారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న విద్యార్థులను, మహిళలను ప్రోత్సాహించే కార్యక్రమాలు చేశారు అలాగే మార్చ్ లో జిల్లాలో వార్షిక పరీక్షల సమయంలో దాదాపు 500 మంది ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు సామాగ్రిని పంపిణి చేశారు ఈనేపథ్యంలో ఆయన అందించిన సామాజిక సేవా కార్యక్రమాలు విశేష కృషిని గుర్తించి ఉత్తమ పురస్కారానికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా సత్యారాజ్ ను పలువురు అభినందించారు

# ఐలమ్మ విగ్రహ ధ్వంసం చేసిన దోషులను పట్టుకోవాలి

**- కాంస్య విగ్రహ ఏర్పాటు కృషి చేస్తాంఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 15 (నిజం చెపుతాం భోసి గ్రామం లో చాకలి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను త్వరలో పట్టుకొని దోషులను కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ డిమాండ్ చేశారు. శుక్రవారం భోసి గ్రామం లో ధ్వంసమైన విగ్రహాన్ని పరిశీలించిన సందర్భంగా అయన మాట్లాడారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్,ఎస్పి.తో మాట్లాడినట్లు చెప్పారు. ఈ సందర్భంగా రజక సంఘం జిల్లా నాయకులు సుంకేట పోశెట్టి తో పాటు పలువురు నాయకులు విగ్రహ ధ్వంసం ఘటనలో అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహారిస్తున్నారని,ఇందుకు



బాధ్యత వహించి ప్రభుత్వం కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని కోరగా తన వంతుగా ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే చెప్పారు.

# ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్న రవి

లోకేశ్వరం,ఆగష్టు 15 (నిజం చెపుతాం ) నిర్మల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో లోకేశ్వర మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ లో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న రవి నిర్మ ల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల మరియు రాష్ట్ర ఫైనాన్స్ కమిషనర్ రాజయ్య చేతులమీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు. ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న రవిని మండల అధికారులు మరియు నాయకులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



# గ్రామ గ్రామన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

తలమడుగు ఆగస్టు 15 ( నిజం చెపుతాం ప్రతినిధి ): 79 వ స్వాతంత్ర దినోత్సవన్ని మండల కేంద్రం తో పాటు అన్ని గ్రామాల్లో నిర్వహించారు వర్షాన్ని సైతం లెక్కచేయ్యకుండా స్థానిక పాఠశాల విద్యార్థులు గ్రామం లో గల ప్రధాన విధుల గుండా ర్యాలీ నిర్వహించారు అలాగే స్థానిక మండల కేంద్రం లో ని తహసీల్దార్ కార్యాలయ ఎంపీడీఓ కార్యాలయం గ్రామ పంచాయతీ వ్యవసాయ అధికారి కార్యాలయం తో పాటు వివిధ సంఘాలు అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు ప్రైమరీ మరియు ఉన్నత పాఠశాల లో స్వాతంత్ర వేడుకల్లో పిల్లల ఆటపాటలు అలరించాయి వ్యాస రచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులని అందజేశారు బ్యాంకు అఫ్ మహారాష్ట్ర అధికారి కాడే స్వామి అలాగే స్థానిక బ్లూ భీమ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు యువత తో పాటు కాలనీ వాసులు హాజరయ్యారు అలాగే మండల కేంద్రం లో బారస పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



నిర్వహించారు అన్ని గ్రామ పంచాయతీ లలో ప్రత్యేక అధికారులు సెక్రటరీలు వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమం లో అధికారులు నాయకులు యువత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# లోకేశ్వరంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

లోకేశ్వరం,ఆగష్టు 15 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండల కేంద్రంతో పాటు ప్రతి పల్లెలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం లో ఎమ్మార్వో సర్ఫరాజ్ అహమ్మద్, ఎంపీడీవో కార్యాలయంలో సోలమన్ రాజ్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై అశోక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రతి గ్రామంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు మరియు నాయకులు పాల్గొన్నారు.



# పెన్ పహాడ్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్షులుగా ధన్యాకుల వెంకటేశ్వర్లు**
**- ప్రధాన కార్యదర్శిగా చెరుకుపల్లి నాగేశ్వరరావు**

పెన్ పహాడ్ ఆగష్టు 15 నిజం చెపుతాం న్యూస్:పెన్ పహాడ్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల పాత్రికేయుల సమావేశములో పాత కమిటీని రద్దుచేసి కొత్త మండల ప్రెస్ క్లబ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ధనియాకుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా చెరుకుపల్లి నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది గౌరవ అధ్యక్షులుగా ఒగ్గు సోమన్న, ఉపాధ్యక్షులుగా బోల్లి కొండ వీరస్వామి కోశాధికారిగా, నీలకంఠం జయరాం సహాయ కార్యదర్శిగా, మీసాల నాగయ్య, సంయుక్త కార్యదర్శిగా షేక్ సయ్యద్, గౌరవ సలహాదారులుగా చలిగంటి పుల్లయ్య, సట్టు వెంకటేశ్వర్లు, కోడిదల రాజబాబు ,నల్లగంతుల సైదులు ,నల్లగంతుల సైదులు, ఎగ్జిక్యూటివ్ నెంబర్లుగా పాలకూరి రవి తుమ్మ కొమ్మ సంజయ్ గంగారపు



హరికృష్ణ నన్నెపంగా నవీన్ విజయ్ కుమార్ కత్తి ఉపేందర్ మామిడి సైదులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దన్యాకుల వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ మాపై ఉంచిన నమ్మకాన్ని ప్రెస్ క్లబ్ సభ్యుల సలహా మేరకు నడుచుకుంటామని మమ్ముల ఎన్నుకున్న పత్రిక మిత్రులు ప్రెస్ క్లబ్ సభ్యులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

హుజూర్ నగర్ ఆగస్టు 15 నిజం చెపుతాం న్యూస్ భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకోని హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోజరిగిన అధ్యక్షుడుజాతీయ జెండానుఆవిష్కరించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా దేశ స్వతంత్రం కోసం పోరాడిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారుస్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగాలను మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలియువత దేశ భవిష్యత్తు వారు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలిఅని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



తన్నీరు మల్లికార్జున రావు ఎర్రగా నాగన్న గల్లా ఎంకటి ఎండి పాషా సుబ్బరాజు బొడ్డు గోవిందరావు కోళ్ల పూడి యోహాన్ గంజి శివ కోడి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కాసోజు శ్రీకాంతచారి జయంతి

హుజూర్ నగర్ ఆగస్టు 15 నిజం చెపుతాం న్యూస్ తెలంగాణ అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి పుట్టినరోజు సందర్భంగా హుజూర్నగర్ ఇందిరా సెంటర్లో జయంతి కార్యక్రమాన్ని కార్పెంటర్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ యూనియన్ నాయకులు బిసి సంఘ నాయకులు పాల్గొని మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ అమరవీరుడు శ్రీకాంత్ చారి జయంతి కావటం అనేది గొప్ప విషయం అని స్వాతంత్రం వచ్చిన రోజు తెలంగాణ కోసం ప్రాణాలర్పించి తెలంగాణను సాధించిన వ్యక్తి ఈరోజు పుట్టటం చాలా గొప్ప విషయం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నాయకులు బీసీ సంఘం నాయకులు కార్పెంటర్ యూనియన్ గౌరవాధ్యక్షులు చేకూరి నరసింహాచారి అధ్యక్షులు గోదూరిబ్రహ్మాచారిప్రధాన కార్యదర్శి ఉపేంద్రచారి కోశాధికారి రాగి రాజశేఖర్ శ్రవణ్ చారి నాగాచారి విజయ్ చారి శ్రీకాకుళ బ్రహ్మాచారి గారు బీసీ సంఘం నాయకులు బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాంబాబు బీసీ సంఘ పట్టణ కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప కొట్టు శేఖర్ చికూరి అశోక్ ఎరగాని గురుస్వామి ఆలవ వెంకటేశ్వర్లు బాలాజీ నాయక్ రాములు ఒట్టికూటి శ్రీనివాస్ గౌడ్ మేకల సైదయ్య ఉప్పల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

# సతీష్ మ్యూజిక్ అకాడమీ మహిళా డప్పు బృందం79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక గోల్కొండ కోటలో డప్పు దరువుల మోత మోగింది

గరిడేపల్లి ఆగస్టు 15 (నిజం చెపుతాం)శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గోల్కొండ కోటలో నిర్వహించిన జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్మ్యూజిక్ అకాడమీ డప్పు కళా బృందం మహిళా డప్పు కళాకారులూ పాల్గొని చక్కని ప్రతిభను కనబర్చారు. తెలంగాణ రాష్ట్ర తరపున తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ హరికృష్ణ మామిడి సహకారంతో అందె మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అందె భాస్కర్ సౌజన్యంతో గోల్కొండ కోటలో డప్పుల దరువు ప్రదర్శన చేయటం సంతోషకారం అని అన్నారు. నారీశక్తిలో భాగంగా మహిళలే డప్పులు కొట్టడం పల్లెటూరు నుండి రాష్ట్ర రాజధాని గోల్కొండ కోట హైదరాబాద్లో డప్పు కొట్టడం ఆనందంగా ఉంది అని మాస్టర్ అమరవరపు సతీష్ కృతజ్ఞతలు తెలుపుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



గోల్కొండ కోటలో పాల్గొన్నారు. సతీష్ మహిళా డప్పు కళాకారులు కల్పన, స్వరూప, భువన, అపర్ణ, నాగమణి, వీరబాబు, శోభన్, గంగ, వెంకటమ్మ, కుమారి, సంజయ్, నిర్మల తదితర హుజుర్నగర్ నియోజకవర్గం చెందిన కళాకారులూ పాల్గొన్నారు.

# కీతవారిగూడెం ఉన్నత పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పారితోషకం

గరిడేపల్లి ఆగస్టు 15 (నిజం చెపుతాం) శుక్రవారం రోజు గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో ఉన్నత పాఠశాల పదవ తరగతి లో మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు స్వతంత్ర దినోత్సవ సందర్భంగా మాజీ సర్పంచ్ కీత జ్యోతి రామారావు మొదటి స్థానం సాధించిన ఆవుల పావని కి ఐదు వేల నగదు బహుమతిని ఇచ్చారు. రెండు మూడు స్థానాలు సాధించిన తబిడ బోయిన త్రివేణి, పిడమర్తి వివేక్ కు కీత జ్యోతి రామారావు పది వెల రూపాయలు, సొసైటీ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ ఆరు వేల రూపాయలు విద్యార్థులకు నగదు పారితోషకముగా అందించారు. ఈ సందర్భంగా కీత రామారావు మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి కొరకు తాను ముందుకొచ్చి నాకు తోచిన సహాయం చేశానని విద్యార్థులే రేపు ఎంతో పెద్ద చదువులు చదివి మన ఊరుకి దేశానికి పేరు తేవాలని వారు కోరారు. ఈ



కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సువర్ణ, స్కూల్ చైర్మన్ బాధ రత్తమ్మ, గ్రామ పెద్దలు వీరరాఘవయ్య, మామిడి వెంకటేశ్వర్లు, కేత నాగరాజు, ముత్తినేని సోమయ్య, నరసయ్య, పిడమర్తి ప్రశాంతి, నరేష్, అంజయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహాసభను జయప్రదం చేయండి

### - భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మల్లయ్య

నాగారం ఆగస్టు 15. నిజం చెపుతాం నాగారం మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అనంతల మల్లయ్య మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటవ తారీఖున తుంగతుర్తి మండల కేంద్రంలో జరగబోయే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది.అదేవిధంగా మండల కమిటీ సమావేశంలో మండల అధ్యక్ష కార్యదర్శులు మరియు మండల కమిటీ సభ్యులు అందరూ కలిసి కూలి రేట్లు మరియు ఇండ్ల నిర్మాణ రేట్లను నిర్ణయించి తీర్మానం చేయనైనది.ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# ఉత్తమఅవార్డు పొందిన మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

హుజూర్ నగర్ ఆగస్టు 15 నిజం చెపుతాం న్యూస్ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు సూర్యాపేట జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు పొందిన హుజూర్నగర్ పట్టణ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ కమిషనర్ ప్రతినిత్యం ప్రజలు ఏ సమస్యల్లో ఉన్న రాత్రనకా పగలనకా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను ముందుగానే ఆలోచించి పరిష్కరిస్తున్న కమిషనర్ కి అవార్డు రావడం హుజూర్నగర్ పట్టణ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు



# ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

హుజూర్నగర్ మండలం ఆగస్టు 15 నిజం చెపూతాం న్యూస్ (రూరల్) హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో గ్రామపంచాయతీలో ఈరోజు జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ జండా ఎగరవేయడం జరిగింది వారు మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగఫలం మనం ఈరోజు స్వతంత్రం గా జీవిస్తున్నాం ఈరోజు స్వతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది ఇటి కార్యక్రమంలో చక్కర వీరారెడ్డి ముడెం గోపిరెడ్డి రెక్కల ఆదినారాయణ రెడ్డి పాల బిందెల రవి దొండపాడు శ్రీనివాస్ రెడ్డి గొంగరెడ్డి నాగిరెడ్డి రాంబాబురెడ్డి గ్రామ పెద్దలు ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



# మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తు నాశనం చేసుకోద్దు

### - నాగారం ఎస్ఐ ఐలయ్య

నాగారం ఆగస్టు 15. నిజం చెపుతాంయువత మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని అని నాగారం ఎస్ ఐ ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో అన్ని గ్రామాలలో డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.నేటి యువత మాదకద్రవ్యాల బారిన పడి భవిష్యత్తుని అంధకారం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల మన యొక్క నాడీ వ్యవస్థ మన ఆధీనంలో ఉండదు అని తద్వారా శక్తి నిర్వీర్యం అవుతుందని అన్నారు.ఈ



కార్యక్రమంలో ఏఎస్ఐ భగవాన్ కానిస్టేబుల్ లు రవీందర్ లావణ్య హెూంగార్డ్స్ నాగయ్య సైదులు యువకులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



నేరేడుచర్ల, ఆగస్టు 15/ నిజం చెపుతాం న్యూస్: స్వాతంత్ర్య దినోత్సవమును పురస్కరించుకొని తేది: 15.08.2025 శుక్రవారం నాడు నేరేడుచర్ల పురపాలక సంఘ కార్యాలయం నందు గౌరవ కమిషనర్ శ్రీ యడవెల్లి అశోక్ రెడ్డి చేతుల మీదుగా పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించటం జరిగినది తదనంతరం కార్యాలయ అధికారులకు, వార్డు అధికారులకు, శానిటేషన్ సిబ్బంది, మెప్మా సిబ్బంది అందరికి ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయటం జరిగినది, మచ్చ మట్టయ్య, స్వీపర్, యం.సైదులు, డ్రైవర్, బి.సందీప్, సిస్టమ్ మేనేజర్ బెస్ట్ ఎంప్లాయి లుగా గుర్తించి ప్రశంసా పత్రాలు అందజేయటం జరిగినది. స్వాతంత్ర్య దినోత్సవము సంధర్భంగా శానిటేషన్ సిబ్బందికి సబ్బులు, కొబ్బరి నూనె, బట్టలు అందజేయటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఆర్వో .శ్రీనివాస రావు కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ మాజీ కౌన్సిలర్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటరెడ్డి మార్కెట్ వైఫ్ చైర్మన్ సురేష్ రెడ్డి అన్ని రాజకీయ పార్టీ ప్రముఖులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

**నేరేడుచర్ల, ఆగస్టు 15 / నిజం చెపుతాం న్యూస్:** 79 వ స్వాతంత్ర దినోత్సవంను నేరేడుచర్ల పెన్షనర్స్ భవనం నందు శుక్రవారం ఉదయము 9 గంటలకు పతాకావిష్కరణ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు సిహెచ్ పూర్ణచంద్రారెడ్డి పి సత్యనారాయణ బి బుద్ధారెడ్డి సిహెచ్ వీరభద్రరావు సుందరయ్య పివి రమణారావు తే రోజమ్మ లక్ష్మీకాంతమ్మ కళమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



కోదాడ,ఆగస్టు 15 ( నిజం చెపుతాం)79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామ ఎస్సీ ఇందిరా కాలనీ నందు ఏర్పాటు చేసినటువంటి జాతీయ పతాకాన్ని పిడమర్తి వెంకట్రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు ఈర్ల సీతారామి రెడ్డి, మాజీ ఎంపీటీసీ సింగారెడ్డి, హిమబిందు సుమన్ రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి, మాజీ చైర్మన్ ఇర్ల నారపరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు జె. నాగప్రసాద్, గ్రామ ఉపాధ్యక్షుడు బండి చిన్న కోటయ్య, పిడిమర్తి చిన్న, పిడమర్తి వెంకట్ రాములు, పెరమర్తి బుచ్యలూ , బండి సత్యం బలుగురు దుర్గయ్య, బలుగూరు సామేలు, గ్రామ పెద్దలు మరియు కాలనీవాసులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ, ఆగస్టు 15 ( నిజం చెపుతాం)**

కోదాడ పట్టణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ స్వాతంత్రం కోసం నాడు మహనీయుల చేసిన పోరాట త్యాగ ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా బ్రతుకుతున్నామన్నారు.

ముందుగా పట్టణంలోని ప్రగతి మహిళా మండలి లో మహిళా మండలి అధ్యక్షురాలు నూనే సులోచనతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గాంధీ పార్కు, గ్రంథాలయం,మహిళా సమాఖ్య కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, జయవరపు పరమేశ్వరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయజెండాను ఎగరవేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయంలో ఆర్డీవో సూర్యనారాయణ, ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో వాజిద్ జాతీయ జెండాను ఎగరవేశారు. కోదాడ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ జాతీయ జెండాను ఎగరవేశారు.



# స్వేచ్ఛ స్వతంత్రాలు దేశ అభివృద్ధికి మైలురాళ్లు

హుజూర్నగర్ మండలం ఆగస్టు 15 నిజం చెపూతాంన్యూస్ (రూరల్)

హుజూర్నగర్ మండలం అమరవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు %ం ఎ% జహీర్ అలం అధ్యక్షతన స్వతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హుజూర్నగర్ మాజీ జడ్పిటిసి కోప్పుల సైదిరెడ్డి మాట్లాడుతూ ఎందరో మహనీయులు త్యాగాల ఫలమే నేటి భారత స్వతంత్రం అని అన్నారు స్వతంత్ర ఉద్యమం స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పోరాటం జరిగిందన్నారు ఎందరో అమరవీరుల ఆత్మ పోరాటాల ఫలితం లభించిన స్వేచ్ఛ స్వతంత్రాలు దేశ అభివృద్ధికి పునాదిరాళ్లుగా నిలిచాయని నేటి విద్యార్థి యువతరం హక్కుల బాధ్యతలను సమన్వయం చేసుకుంటూ దేశ ప్రగతికి దోహద పడాలని కోరారు ప్రపంచవ్యాప్తంగా విద్యారంగంలో వస్తున్న మార్పులను విద్యార్థులు అవగాహన చేసుకోవడం ద్వారా ఉజ్వల భవిష్యత్తులో నిర్మించుకోవచ్చు అని అన్నారుగత మార్చిలో ప్రభుత్వం నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో మన పాఠశాలకు చెందిన విద్యార్థులు నూటికి నూరు శాతం పాస్ కావడంతో పాటు గణిత శాస్త్రంలో ఐదుగురు విద్యార్థిని విద్యార్థులు వందకి వంద మార్కులు సాధించడం వెనక ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కృషిని వారి అభినందించారు ఈ సందర్భంగా గణిత శాస్త్రం ఉపాధ్యాయులు భూక్య శ్రీనును



శాలువతో సత్కరించారు అనంతరం పాఠశాలలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి అమరవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అన్నం శౌ రెడ్డి అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కాసింబి మాజీ విద్య కమిటీ చైర్మన్ కొప్పుల రోషి రెడ్డి ప్రధానోపాధ్యాయులు జహీర్ఆలం ఉపాధ్యాయులు వీరనారాయణ చిరంజీవి యాదగిరి శ్రీను సుధీర్రావు కవిత మాస్టర్ వేణు బ్రహ్మాచారి బాల సైదులు అనసూర్య కలిసి బహుమతులు ప్రధానం చేసినారు

# ఘనంగా79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

## - జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుపుకున్నారు.

నేరేడుచర్ల, ఆగస్టు 15 /నిజం చెపుతాం న్యూస్ :పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు తదనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు కొణతం వెంకటరెడ్డి పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు ఆటలపోటీల బహుమతులను మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి రూ 7000 లను వెచ్చించి అందించారు గత 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాక నగదు బహుమతులు మోమెంటో లను పాఠశాల హిందీ సహోపాధ్యాయనీ ఎం నాగమణి రూ 25000 లను వెచ్చించి అందించారు.మాజీ ప్రధానోపాధ్యాయులు పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి పాఠశాల 6 నుండి 10 తరగతులలో ప్రధమ,ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు రూ 10,000 లను నగదు బహుమతిగా అందించారు కార్యక్రమంలో పాఠశాల ఏఏపీసి చైర్మన్ ఇంజమూరి



శ్రావణి పురపాలికసంఘ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, స్థానిక మాజీ కౌన్సిలర్ రణపంగ నాగయ్య,ధనుంజయ నాయుడు,శ్రీను, శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు పి వీరబాబు ఎం సైదులు రషీద్ ఖాన్ జానకి రాములు శౌరి వెంకటేశ్వరరావు నరసింహారావు,మాధవి, జానయ్య, బికోజి,రామ్మూర్తి, బాలు, భానుమతి, అఫ్రూన్, ఎన్ వి,పిడి యాదగిరి శ్రీనివాసరావు సరస్వతి వెంకటేశ్వర్లు వినోద్ నగేష్ పాల్గొన్నారు

# మొగిలిపాకలో ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

## -విద్యార్థులకు డ్రెస్సు, బ్యాగు, బూట్లు, టై, బెల్టులు అందజేత

వలిగొండ ఆగస్టు 15 (నిజం చెపుతాం)మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో 79వ స్వతంత్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు యాస ఊర్మిళ-రంగారెడ్డి ఎడ్యుకేషన్ ట్రస్ట్ అధినేత యాస సురేందర్ రెడ్డి (డిటిఓ), యాస నరేందర్ రెడ్డి (యూఎస్ఏ) సహకారంతో డ్రస్సులు, టై, బెల్టు, బ్యాగులు, బూట్లు పంపిణీ కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ నాయకులు మామిడి సత్తిరెడ్డి సమక్షంలో యాస ఊర్మిళ విద్యార్థులకు అందజేసినారు. మీడియాతో మామిడి సత్తిరెడ్డి, పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులను తీర్చిదిద్దడానికి సహకరిస్తున్న యాస సురేందర్ రెడ్డి, యాస నరేందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. యాస ఊర్మిళను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ మద్దసాని లక్ష్మారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్, మర్ల





మల్లయ్య, అంజిరెడ్డి, రఘుపతి రెడ్డి, స్కూల్ చైర్మన్ పుష్పలత, మర్ల మల్లేశం, సిద్దయ్య చారి, మొగిలిపాక పాపయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, పాఠశాల సిబ్బంది లక్ష్మారెడ్డి, పి ఉష, సిహెచ్ ఉష, సతీష్, బజరంగ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నాగారం ఆగస్టు 15. నిజం చెపుతాం... నాగారం మండలంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తహసిల్దార్ కార్యాలయంలో హరి కిషోర్ శర్మ, ఎంపీడీవో కార్యాలయంలో మారయ్య, పోలీస్ స్టేషన్లో సీఐ నాగేశ్వరరావు, ఎమ్మార్సీలో ప్రభాకర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నాగరాజ్, ఏపిఎం వెంకన్న, అగ్రికల్చర్ కార్యాలయంలో కృష్ణ కాంత్,బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మణికుమార్, ప్రతిభ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు పేరాల గోపి, ఫణిగిరి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రామిరెడ్డి, కరుణ యూత్ ఆధ్వర్యంలో సురేష్,వివిధ గ్రామాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, షూస్ అందజేత

**వలిగొండ ఆగస్టు 15 (నిజం చెపుతాం)**

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని సంకల్పంతో యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని పులిగిల్ల గ్రామంలో దాతల సహకారంతో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పైళ్ల రమణారెడ్డి షూస్ లను, పాలేర్ల నరసింహ టై, బెల్ట్ లను అందజేయడం జరిగింది. అదేవిధంగా మూడవ, నాలుగవ, ఐదవ తరగతులలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు కందడి అనంతరెడ్డి నగదు పురస్కారాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి సంధ్య, సెక్రటరీ సైదులు, మాజీ సర్పంచ్ లు జక్క వెంకట్ రెడ్డి, కొమ్మిడి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిటిసి బండారు ఎల్లయ్య, కంచి రాములు,కళ్లెం సుదర్శన్ రెడ్డి, చేయూత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రామ్ రెడ్డి, పైల్ల శేఖర్ రెడ్డి, బుగ్గ



మనోజ్, నక్కల నరేందర్ రెడ్డి, ఫైళ్ళ గణపతి రెడ్డి, ఫైళ్ళ బాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు మొకరాల మాధవి, ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 15(నిజం చెపుతాం)

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ....**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం భువనగిరిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.సుదీర్,పట్టణ పుర ప్రముఖులు,గ్రంథాలయ సిబ్బంది,ఈరపాక నర్సింహా,సలాద్దీన్,కైరంకొండ వెంకటేష్,వాడిచార్ల కృష్ణ యాదవ్,జిట్టా వేణు అక్తర్ మాజర్,జలీల్, బాలేశ్వర్,ఎండీ.షరీఫ్,అంజయ్య,నర్సింహా రావు కృష్ణమూర్తి,శ్రీనివాస్, శంకర్,సూరి పాఠకులు పాల్గొన్నారు.

**భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవం...**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ జెండాను జెండాను ఆవిష్కరించారు. బిజెపి పార్టీ జిల్లా నాయకులు సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు...**

భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలలో మాజీ భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొని జెండాను ఆవిష్కరించి భువనగిరి ప్రాంత ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ**





**వేడుకలు..**

మోటకొండూరు మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శైలజా రాణి అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సింగిల్ విండో డైరెక్టర్ బీస కృష్ణంరాజు వారి తల్లిగారు కి.శే.బిస నిర్మలమ్మ గారి జ్ఞాపకార్థం గత విద్య సంవత్సరము పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మొదటి స్థానంలో నిలిచిన సిహెచ్.సాయి ప్రసన్నకి 10,000/- రూపాయలు,రెండవ స్థానంలో నిలిచిన యాగామటి నవ్యశ్రీకి 5,000/- రూపాయలు అందించి,అభినందించడం జరిగింది.అదేవిధంగా మూల తిరుపతి రెడ్డి (రిటైర్డ్ టీచర్) సాయి ప్రసన్నకి 5,116/- గత విద్య సంవత్సరము 5వ తరగతి ప్రథమ స్థానంలో విద్యార్థిని బక్క మమతకి 2,516/- అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.ఏ.పి.సి నూతన చైర్మన్ బీస భార్గవి,మాజీ చైర్మన్ నవనీత,గ్రామ పెద్దలు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాంచేంద్రా రెడ్డి,బబ్బురి సత్యనారాయణ,పోలేపల్లి స్వామి,క్యాసగల్ల స్వామి,నల్లమాస విశ్వనాథం,యువ కవి బైరపాక స్వామి,వెంకటరెడ్డి,గ్రామ యువకులు,పూర్వ విద్యార్థులు,అంగన్వాడీ టీచర్స్,మరియు ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# షార్ప్ స్వచ్ఛంద సంస్థ జనరల్ బాడీ సమావేశం

## - షార్ప్ స్వచ్ఛంద సంస్థలు ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమీల, ఫౌండర్ బర్రె సుదర్శన్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 15(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక హైదరాబాద్ చౌరస్తా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో శుక్రవారం రోజు షార్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమీల ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ బి.డబ్ల్యు.ఓ,జ్యోతి పద్మ పాల్గొని షార్ప్ స్వచ్ఛంద సంస్థ గత సంవత్సర కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు వారి మెరుగైన జీవన ప్రమాణాల కోసం అవసరమైన సామాజిక కార్యక్రమాలను నిర్వహించాలని అందులో భాగంగా గర్భిణీ స్త్రీలకు పలు జాగ్రత్తలు ఆహార పోషక విలువలను జీవిత,ఆర్థిక అభివృద్ధిపై సరైన సమావేశాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మ్యారేజ్ బ్యూరో కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు ఆర్థికంగా సంస్థ ద్వారా సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమీల మాట్లాడుతూ.... వచ్చే తరంలో మహిళలకు కాకుండా ఉన్నత సామాజిక కార్యక్రమలు చేసే సమయంలో వాటికి సంబంధించిన నూతన కమిటీలు కూడా ప్రారంభిస్తామని అన్నారు. సంస్థపరంగా కొనుగోలు అమ్మకాలపై




కమిటీలు నిర్వహించి వీటికి సంబంధించిన లావాదేవీలపై పూర్తి వివరణ చేస్తున్నామని షాప్ స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న ప్రతి సామాజిక కార్యక్రమాలన్నిటికీ కూడా జనరల్ బాడీ కమిటీ సభ్యులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. అనంతరం షార్ప్ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ బర్రె సుదర్శన్ జన్మదిన సందర్భంగా డాక్టర్ ప్రమీల ఆధ్వర్యంలో బర్రె సుదర్శన్ తో కేక్ కట్ చేసి ఆయనకు ఆర్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో షార్ప్ సంస్థ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమీల, ఫౌండర్ బర్రె సుదర్శన్, ఎం.ఏ.ఎల్.ఎల్.బి శంకర్, పౌర హక్కుల సంస్థ నల్సార్ యూనివర్సిటీ సోషల్ వర్కర్ ప్రసాద్, సురపంగ శివలింగం, బట్టు రామచంద్రయ్య, రిటైర్డ్ ఎం.ఈ.ఓ బండారి రవివర్ధన్,రిటైర్డ్ ఏ.ఎస్. డబ్ల్యూ బర్రె యాదగిరి, రిటైర్డ్ ఎఫ్.సి.ఐ బర్రె ప్రకాష్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ సేవా సధనం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

ఆలేరు ఆగస్టు 15 (నిజం చెపుతాం) దేశ స్వాతంత్ర్యం కోసం తమ ధన,మాన,ప్రాణాలను త్యాగం చేసి రక్తార్పణం చేసిన అమర వీరులను స్మరించుకుంటూ,వారి ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రేమ సేవా సధనం స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్,ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్ రావ్ అన్నారు.శుక్రవారం శారాజీపేటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు.అనంతరం సబ్‌స్టేషన్ ప్రక్కన హరిత హారం కార్యక్రమంలో భాగంగా 100 మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో బొందుగుల మాజీ సర్పంచ్ జూలుకుంట్ల రాంగోపాల్ రెడ్డి,మంత్రి దేవేందర్,శారాజీపేట మాజీ ఉపసర్పంచ్ కంతి మహేందర్,మొరిగాడి అశోక్,దూడం



మధు,చెక్క పరశురామ్,చింతకింది వెంకటేశం,బోడ శ్రీకాంత్,ప్రేమ సేవా సధనం సభ్యులు మహమ్మద్ కుర్సీద్ పాషా, మహమ్మద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం భవనంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## - జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన అధ్యక్షులు లక్ష్మయ్య స్వామి

ఆత్మకూర్(ఎం) ఆగస్టు 15(నిజం చెపుతాం) పల్లెర్ల గౌడ సంఘం భవనంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం అధ్యక్షులు నోముల లక్ష్మయ్య స్వామి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో





ఉపాధ్యక్షులు లోడి శ్రీహరి గౌడ్,మెంబర్లు నోముల కిష్టయ్య గౌడ్ లోడి నాగరాజు గౌడ్, పెద్దగాని వెంకన్న గౌడ్, నోముల శేఖర్ గౌడ్, లోడి వెంకన్న గౌడ్, నోముల దేవయ్య గౌడ్, తండ మచ్చగిరి గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

**ఆత్మకూర్(ఎం) ఆగస్టు 15(నిజం చెపుతాం)**

పల్లెర్ల గ్రామంలో యాదవ సంఘంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యాదవ సంఘం అధ్యక్షులు మాంటిపల్లి వెంకటేశం జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ స్వేచ్ఛకై జరిగిన స్వాతంత్రోద్యం ఉద్యమం పోరాటంలో అనేక మంది అమరులైన వారిని స్మరించుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండి ఐలయ్య, కార్యదర్శి కన్నెబోయిన మహేష్ బండి సూరయ్య,ఆశయ్య, గోపాల్, మల్లయ్య కిష్టయ్య, మల్లయ్య, లెనిన్, బక్కయ్య రాములు,నర్సయ్య, ముత్తయ్య పర్వతాలు,రవికుమార్ కృష్ణ, బుచ్చిమల్లు,శ్రీశైలం,మల్లేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్ సేనా ఆధ్వర్యంలో క్లాస్ ఫస్ట్ విద్యార్థులకు ఆర్థిక సహాయం

వలిగొండ ఆగస్టు 15 (నిజం చెపుతాం) గోపరాజుపల్లి గ్రామానికి చెందిన జై భీమ్ సేన యూత్
ఆధ్వర్యంలో 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం జై భీమ్ సేన యూత్ సభ్యులు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు క్లాస్ ఫస్ట్ వచ్చిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా ఒక్కొక్కరికి 500 రూపాయల చొప్పున అందించారు. ఈ సందర్భంగా వలమల్ల రత్నయ్య రూ.1000, మలమల్ల స్వామి రూ.1000 లు కమిటీకి ఆర్థిక సహాయం అందించారు. నీలం నరేష్ విద్యార్థులకు టై, బ్యాడ్జీలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నవనీత, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, కమిటీ అధ్యక్షులు వల్లమల్ల రత్నయ్య, ఉపాధ్యక్షులు కట్ట సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నీలం నరేందర్, కార్యదర్శి సంగిశెట్టి రమేష్, సంస్కృతిక కార్యదర్శి నీలం



నరేష్, నీలం రాములు, సంగిశెట్టి మాణిక్యరావు, రావుల ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఆలేరు ఆగస్టు 15 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు యంఎ.ఎజాస్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు కాంగ్రెస్ మండల,పట్టణ నాయకులు, కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# రైతును రాజు చేయడం కోసమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం





**సంక్షేమమే మా హృదయం..!**
**అభివృద్ధియే మా లక్ష్యం॥!!**
**%ప్రజలే మా శక్తి...!!!**
**ప్రగతియే మా మార్గం...!!!!!**
**-శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్**

డిండి ఆగస్టు 15, (నిజంచెపుతాం):డిండిమండల కేంద్రంలోని డిండి ప్రాజెక్టు వద్ద గంగా హారతి కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్న దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అనంతరం డిండి రిజర్వాయర్ నుండి ఆయకట్టు ద్వారా చందంపేట, నేరేడుగొమ్ము మండలాల చెరువులు, కుంటలు నింపుట కొరకు డిండి మండలంలోని కామేపల్లి స్టేజ్ వద్ద అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి నీటిని విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు డిండి రిజర్వాయర్ నిండడంతో ఈ నీటిని విడుదల చేశారు. ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు.రైతు కష్టానికి రుణమాఫీతో ఊరట ఇచ్చాం. ఎకరానికి పన్నెండు వేల పెట్టుబడి సాయం.రైతు భరోసా'తో పంట పొలాలు పచ్చగా మెరిశాయి.ప్రతి పేదవాడి కల %-% సొంత ఇల్లు,'ఇందిరమ్మ ఇళ్లు'తో నిజమైంది.సన్న బియ్యంతో ప్రతి గడపలో సంతోషం,ఆత్మగౌరవంతో జీవితం.సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి,పంట పొలాలకు నీటి ప్రవాహం తీసుకోవస్తాం.పూర్వకాలం నుండి వస్తున్న ఆచారాలను, సంప్రదాయాలనుకాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు డివిఆర్, రుక్మారెడ్డి, తూము బుచ్చిరెడ్డి బొడ్డేపల్లి వెంకటరమణ, అబ్దుల్ కలీం, కాశన్న, బాద ముని శ్రీనివాస్ గౌడ్, పోషాలు, బుష్పక వెంకటయ్య, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక సహకార సంఘం లో యూరియా తనిఖీ: మండల వ్యవసాయ అధికా ఎస్. పద్మజ

మునుగోడు ఆగస్టు 15 (నిజం న్యూస్): మునుగోడు వ్యవసాయ అధికారి %ం%. పద్మజ ప్రాథమిక సహకార సంఘంలో యూరియ సరఫరా విషయంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాబ్నో యూరియ గురించి చెప్పటం జరిగింది. నానో టెక్నాలజీ అనేది సైన్స్ మరియు ఇంజనీరింగ్ ని కలబోసిన అధ్యయనం. మానవ నిర్మిత నానోపార్టికల్స్ అనేవి ఇంజనీరింగ్ నానోపార్టికల్ నిర్దిష్ట అనువర్తనాల కోసం రూపొందించబడ్డాయి.పరిమాణము మారదు కాని ఉపరితల వైశాల్యం పెరుగుతుంది. ఎక్కువ ఉపరితల వైశాల్యం అంటే ఆకు ఉపరితలం పై ఎక్కువ చర్య. దీనివలన ఎక్కువ పీల్చుకోవడం (శోషణ) జరుగుతుంది. వ్యవసాయం లో నానో టెక్నాలజీ సాంప్రదాయ ఎరువుల స్థానాన్ని భర్తీ చేస్తుంది.(నానో టెక్నాలజీ అంటే సాంప్రదాయ ఎరువులను ం కొత్త టెక్నాలజీ తో కలిపి వాడడం అన్నట్టు) దీనివలన మెరుగైన పంట ఉత్పాదకత కలుగుతుంది. నేరుగా పిచికారి చేయడం వలన మెరుగైన నేల



ఆరోగ్యం %ఽ% పోషకాల వినియోగ ఉంటుంది.నానో యూరియా ను2 సార్లు పై పాటు గా పిచికారి చేయాలి. ఒక ఎకరానికి అర లీటరు సరిపోతుంది. సాంప్రదాయ యూరియ తో పోలిక చూసిన నానో యూరియా చాలా సమర్ధవంతంగా పనిచేస్తుంది...

# స్వామివారి సేవలో ప్రముఖులు





యాదగిరిగుట్ట, ఆగస్టు15 (నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని శుక్రవారం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు,అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రధానాలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు వేదాశీర్వచనం అందించగా, అధికారులు స్వామివారి ఫోటో, ప్రసాదం అందజేశారు.

# మండల కేంద్రంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు

చందుర్తి ఆగస్టు 15(నిజం న్యూస్):చందుర్తి మండలంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పోలీస్టేషన్ లో సీఐ వెంకటేశ్వర్లు, ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు లింగాల లింగయ్య, టిఆర్ఎస్ జండా వద్ద మేకల ఎల్లయ్య, బిజెపి పార్టీ జెండా వద్ద మొకిలే విజేందర్, సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సిహెచ్.శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఎల్ రాధ,గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, కుల సంఘ భవనాల వద్ద అధ్యక్షులు స్కూల్ విద్యార్థులు స్వతంత్ర సమరయోధుల వేషధారణలతో ఆటపాటలతో తీరంగా ర్యాలీ నిర్వహించారు...



# విద్యార్థులు దేశభక్తి, పోటీ తత్వం కలిగి ఉండాలి

**- ప్రధానోపాధ్యాయులు శరత్ చంద్ర**
**- పాఠశాలకు పూర్వ విద్యార్థులు సీసీ కెమెరాలు వితరణ**
**- స్కూల్ టాపర్ కు మెడల్, పారితోషికం**
**- ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీ విజేతలకు మెమొంటో, ప్రశంస**



చందుర్తి ఆగస్టు 15(నిజం న్యూస్):విద్యార్థిని, విద్యార్థులందరూ కూడా మన దేశంపై దేశభక్తిని, విద్య మరియు క్రీడలలో పోటీ తత్వం కలిగి ఉండాలని చందుర్తి మండలం మల్యాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ చంద్ర అన్నారు. జెండా ఆవిష్కరించిన అనంతరం విద్యార్థిని, విద్యార్థుల సాంస్కృతిక, పిరమిడ్ ప్రదర్శనలు ఎంతగానో ఆకర్షించాయి. 1999-2000 విద్యా సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు మరియు ఇతర దాతల సహకారంతో పాఠశాలలో కెమెరాలు అమర్చడం జరిగింది గత సంవత్సరం 10వ తరగతిలో 565 మార్కులు సాధించిన దొంతుల అనిరుద్ కు ప్రధానోపాధ్యాయుడు శరత్ చంద్ర (10,116) ,అమర్నాథ్ (5,116 ),రవీందర్ ,స్వప్న లు పారితోషికం అందించగా స్వామి వివేకానంద సేవా సమితి సభ్యుడు మోత్కుపల్లి మధు టెన్త్ లో మొదటి, ద్వితీయ, తృతీయ టాపర్ కు సిల్వర్ మెడల్ అందించారు. మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగాల లింగయ్య క్లబ్ కార్యవర్గ సభ్యులు బహుమతి ప్రధానం, ప్రశంస పత్రం అందజేశారు. అనంతరం పాఠశాలకు వివిధ అభివృద్ధి పనులకు సహకరించిన వారిని పాఠశాల బృందం శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా







**-పలువురిని అలరించిన ఆటపాటలు**

చందుర్తి ఆగస్టు 15 (నిజం న్యూస్):చందుర్తి మండలం జోగాపూర్ గ్రామం వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాలకు కరెస్పాండెంట్ రాజూరి సద్గుణ చారి జండా ఆవిష్కరణ చేశారు. పాఠశాల విద్యార్థులు దేశభక్తి నృత్యాలతో పలువురిని ఆకట్టుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చూడముచ్చటగా కనిపించారు. పిల్లలు తయారు అయినటువంటి వేషధారణ యొక్క ప్రత్యేకతను కూడా వివరించడం చాలా చక్కటి విషయం. గ్రామ ప్రధాన కూడలి విద్యార్థిని విద్యార్థుల దేశభక్తి నృత్యాలతో మారు మోగింది. పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ..... పిల్లలకి చిన్నప్పటినుండి దేశభక్తి, స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను చిన్నప్పటి నుండి తెలియజేయడం చాలా అవసరం ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి







**- శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 15 (నిజం చెపుతాం)79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వనపర్తి జిల్లాలోని ఐ.డి.ఓ.సి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన లక్ష్యాల పై ప్రగతి నివేదికను చదివి వినిపించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులను శాలువా తో సత్కరించారు.వేదికపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ గిరిధర్ రావుల, వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, హాజరయ్యారు.అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు,పాఠశాలల విద్యార్థుల ద్వారా నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్సును ముఖ్య అతిథి మహేందర్ రెడ్డి, కలెక్టర్, ఎమ్మెల్యే లతో కలిసి తిలకించారు. ప్రభుత్వ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు సిబ్బందికి ముఖ్య అతిథి ప్రశంసా పత్రాలు అందజేసారు. జిల్లాలోని మెప్మా మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలకు సంబంధించిన రూ.10.08 కోట్ల చెక్కును అందజేశారు.

# స్పోర్ట్స్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

పెబ్బేరు మండలం రిపోర్టర్ ఆగస్ట్ 15 (నిజం చెపుతాం) పెబ్బేరు మండల కేంద్రానికి చెందిన క్రికెట్ కోచర్ శంకర్ పెబ్బేరు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న స్పోర్ట్స్ షాపును శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యతోపాటు విద్యార్థులకు క్రీడపై కూడా పట్టుండాలని క్రికెట్ క్రీడల్లో తర్ఫ్యాజ్ నిచ్చే శంకర్ స్వయంగా తానే స్పోర్ట్స్ షాప్ ను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే శంకర్ను అభినందించారు.యువకులు ఉన్నత చదులతో పాటు ప్రభుత్వపరమైన ఉద్యోగ సాధన కోసం ప్రయత్నిస్తూనే స్వయం ఉపాధి రంగాలను ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్రాములు, దయాకర్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, గంధం రాజశేఖర్, యుగంధర్ రెడ్డి భాను ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గృహప్రవేశానికి హాజరైన రావుల



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 15 (నిజం చెపుతాం) హైదరాబాద్ లో నేడు సైదాబాద్ లో కొత్తకోట మాజీ ఎంపీపీ శ్రీమతి గుంత మౌనిక మల్లేష్ గార్ల నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆలా వెంకటేశ్వర్ రెడ్డి తెలంగాణ శాసనమండలి సభ్యులు శ్రీకసిరెడ్డి నారాయణరెడ్డి కొత్తకోట మాజీ జెడ్పిటిసి సభ్యులు పి.విశ్వేశ్వర్ హాజరై గుంత మౌనిక మల్లేష్ దంపతులకు నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు, వారితోపాటు కానాయపల్లి గ్రామం మాజీ సర్పంచ్ పోతులపల్లి యాదయ్య సాగర్ గారు, కొత్తకోట బాలయ్య నాయుడు తదితరులు ఉన్నారు.

# పిఠాపురం భాష్యం పాఠశాలలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



పిఠాపురం కాంసెన్సీ ( నిజం రిపోర్టర్) ఆగస్టు 15 స్థానిక వైయస్సార్ గార్డెన్స్ భాష్యం పాఠశాల నందు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సైనిక అధికారి సుబేదార్ శ్రీ జవ్వాది ఈశ్వరుడు విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఆయన పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి చక్కని ప్రసంగాని ఇచ్చారు దేశభక్తి గురించి అలాగే దేశం పట్ల మనం బాధ్యతగా నిర్వహించాల్సిన కర్తవ్యాల గురించి చక్కగా వివరించారు ప్రిన్సిపల్ శ్రీ పోలుపర్తి వేణు మాట్లాడుతూ భారతదేశము యొక్క గొప్పతనాన్ని స్వాతంత్ర సమరయోధులు యొక్క త్యాగ ఫలాలను విద్యార్థులకు వివరించారు ప్రైమరీ హెచ్ఎం శ్రీమతి అరుణ,భాష్యం విద్యాసంస్థల జెడ్ సి ఓ బి సునీత విచ్చేసి స్వతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి పుష్పాలతో నివాళు లర్పించారు ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు వివిధ స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో వచ్చి అందరిని అలరించారు దేశభక్తి గీతాలు ఆలపించి నృత్య ప్రదర్శనలు ఇచ్చారు కార్యక్రమంలో భాగంగా వివిధ ఆట పోటీలలో విజేతలైన చిన్నారులకు ముఖ్య అతిథి జవ్వాది ఈశ్వరుడు గారి చేతుల మీదుగా అలాగే జడ్ సి ఓబి సునీత చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, అందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# మహనీయుల త్యాగఫలేమే స్వాతంత్ర్యం మహనీయుల బాటలో నడుద్దాం



## -మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి

నిజం చెపుతాం న్యూస్ న్యూస్ బిక్కవోలుఆగస్ట్:15తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో గ్రామ వైస్సార్సీపీ అధ్యక్షులు కొవ్వూరి వెంకట రామారెడ్డి నివాసం వద్ద మాజీ శాసనసభ్యులు సత్తి సూర్యనారాయణ రెడ్డి చేతులు మీద గా జెండా వందనం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలమే స్వాతంత్రం అని ఆ మహనీయులు బాటలోనే మనం నడవాలి అని దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పాటు కృషి చేయాలి అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు సబ్బేళ్ళ కృష్ణారెడ్డి, బిక్కవోలు మండల కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి, బలభద్రపురం గ్రామ వైస్సార్సీపీ అధ్యక్షులు కొవ్వూరి వెంకట రామారెడ్డి ,సాప్ డైరెక్టర్ గుబ్బల ఆలేఖ్య లాజర్ బాబు,ఎంపిటిసిలు సబ్బేళ్ళ సుజాతావీరరాఘవరెడ్డి, మెడపాటి ఆనంద్ రెడ్డి, కర్రి సత్యనారాయణ రెడ్డి (మాజీ సర్పంచ్)సబ్బేళ్ళ సత్యనారాయణ రెడ్డి (సొసైటీ మాజీ అధ్యక్షులు) వైస్సార్సీపీ నాయకులు తేతలి శ్రీనివాసరెడ్డి, కొనాల రామకృష్ణారెడ్డి, కర్రి దుర్గారెడ్డి(శ్రీనుగారిమేనల్లుడు)నల్లమిల్లి వెంకటరెడ్డి(బుల్లిరాజు గారి వెంకటరెడ్డి)కొవ్వూరి సత్తిబాబు(ఫైనాన్స్ సత్తిబాబు)మల్లిడి కొండదండ రెడ్డి ,ద్వారంపూడి మధుసూదున్ రెడ్డి,ద్వారంపూడి దుర్గారెడ్డి(రాము గారి మేనల్లుడు),కోటాని రాంబాబు,వెలమపేట నాగు ,సతీష్, డోకుబుర్ర సత్యానందం, మరియ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు..

# దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలు మరువలేనివి



- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్
- జిల్లా ప్రజలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ
- జిల్లా పోలీసు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన ఎస్పీ



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 15 (నిజం చెపుతాం)79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఉదయం 8:30 గంటలకు సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. "బ్రిటీష్ పాలన నుండి మనకు స్వాతంత్ర్యం లభించి నేటితో 78 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో దేశం ఎన్నో రంగాలలో అభివృద్ధి సాధించింది. ఈ శుభ సందర్భంలో మన స్వాతంత్ర్య సమరయోధుల గొప్ప త్యాగాలను మనం తప్పకుండా గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో శాంతి భద్రతల ప్రాముఖ్యతను తెలిపినారు. "పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యత, నిబద్ధతతో పనిచేయాలి. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరినీ సమానంగా చూడాలి. ప్రతి బాధితుడికి న్యాయం చేయగలిగినప్పుడే మన స్వాతంత్ర్యానికి నిజమైన సార్ధకత లభిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, భారతదేశం "భిన్నత్వంలో ఏకత్వం" అనే గొప్ప సిద్ధాంతానికి ప్రతీక అని, వివిధ భాషలు, జాతులు, మతాలు, సంస్కృతులు ఉన్నప్పటికీ భారతీయులందరం ఒకే తాటిపై నడుస్తున్నామని ఆయన గుర్తు చేశారు. "భారతీయులుగా జన్మించినందుకు మనమందరం గర్వపడాలి. ప్రతి ఒక్కరూ తమ విధులను అంకితభావంతో నిర్వహించి, ప్రజల మన్ననలు పొందాలి" అని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వనపర్తి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీసు అధికారులకు, సిబ్బందికి మరియు పోలీసు కార్యాలయం సిబ్బందికి, జిల్లా పోలీసు కార్యాలయంలో చదరంగం, క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

# స్త్రీ శక్తి- ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించిన మంత్రి సుభాష్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్, జిల్లా బ్యూరో..ఆగస్టు 15:నిజం చెపుతాం న్యూస్.. రాష్ట్రంలో మహిళల భద్రత, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలను తు. చ.తప్పకుండా అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రవేశం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన మహిళా మణులతో ముచ్చటించారు. వారితో ప్రయాణం చేస్తూ కూటమి ప్రభుత్వ పనితీరును అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మహిళలు మంత్రి సుభాష్ తో మాట్లాడుతూ మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం పట్ల కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మాట ఇచ్చి నిలబెట్టుకున్నామని,ఇది సీఎం చంద్రబాబుకే సాధ్యం అని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే పింఛన్లు పెంపు, దీపం పథకం కింద ఉచిత సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను విజయవంతంగా అమలు చేసామని గుర్తు చేశారు.మహిళా భద్రతకు, వారి సంక్షేమానికి బడ్జెట్లో రూ.4,332 కోట్లు



కేటాయించి మహిళా లోకం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధిని వెల్లడి చేశామన్నారు. అలాగే 16,437 డీఎస్సీ నియామకాలు ఈ నెలాఖరుకు పూర్తి చేస్తామని, రాష్ట్రంలో 1.50 లక్షల మంది మహిళలకు కుట్టుమిషన్ల శిక్షణా మరియు పంపిణీ చేపట్టామన్నారు.మరో 1.43 లక్షల మంది మహిళలకు రూ.1876 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు ఇచ్చి వారి ఆర్థిక పరిపుష్టికి చేయూత అందించామన్నారు. ప్రత్యేకంగా మహిళలకు ఉపాధి కల్పించేందుకు 24 సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. గత వైసీపీ వల్ల ప్రజలకు కునుకు లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసామని గుర్తు చేశారు. అలాగే రాష్ట్రంలో 204 అన్నా క్యాంటీన్ల ద్వారా 5.16 కోట్ల మందికి రూ.5 రూపాయలకే కడుపునిండా భోజనం అందిస్తున్నామన్నారు.స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకానికి ఏడాదికి రూ.1,942 కోట్లు వెచ్చించామన్నారు.ఆధార్,ఓటర్ ఐడి, రేషన్ కార్డ్ ఇలా.. గుర్తింపు కార్డు చూపించి ఉచితంగా ప్రయాణించ వచ్చని తెలిపారు. మహిళలతో పాటు ట్రాన్స్ జెండర్స్ కూడా ఈ పథకం ఉపయోగించుకోవచ్చునన్నారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రవేశం కల్పిస్తున్నామన్నారు 11,442 బస్సులుంటే వాటిలో 8458 బస్సులు మహిళలకు ఉచితంగా అవకాశం కల్పించామన్నారు. సుమారు 74 శాతం బస్సులు ఈ పథకం కింద ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల, రామచంద్రపురం డిపో మేనేజర్ భాస్కరరావు, సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవికుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, మహిళా నాయకులు జాస్తి విజయలక్ష్మి, వయిట్ల గజలక్ష్మి, బళ్ళా లక్ష్మి, విజయలక్ష్మి, అధిక సంఖ్యలో మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## - జాతీయ జెండాను కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఆవిష్కరించారు.

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 15 :-79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కాకినాడ జిల్లా టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కాకినాడ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, కాకినాడ జిల్లా ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షులు వనమాడి మోహన్ వర్మ, టౌన్ పార్టీ అధ్యక్షులు మల్లిపూడి వీరు తదితర ముఖ్య నాయకులు పాల్గొని జండా వందనం చేశారు. అనంతరం జాతీయ గీతం జనగణమన మరియు వందేమాతరంను సమూహంగా గీతాలాపన చేశారు.ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు





అర్పించారు.ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ కుమార్ , ముఖ్య నాయకులు మాట్లాడుతూ ం బ్రిటీషు దాస్య శృంఖలాల నుండి భారతజాతి విముక్తి కోసం ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన పోరాటాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. స్వాతంత్ర్యం మనకు లభించటం వీరి ప్రాణత్యాగాల ఫలితం కాబట్టి, దానిని సద్వినియోగం చేసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తుచేశారు. దేశ అభ్యున్నతి కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను తరతరాలూ గుర్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు.నాయకుల ప్రసంగాల అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ స్వీట్లు పంచిపెట్టారు.కార్యక్రమంలో కొల్లా అప్పారావు, వమ్మి బాలాజీ, చప్పిడి వెంకటేశ్వరరావు, మట్ట ప్రకాష్ గౌడ్ , మెంటారావు,సీతయ్యదొర, నురుకుర్తి వెంకటేశ్వరరావుబీ కాకినాడ రామారావు, బచ్చు శేఖర్ , గదుల సాయిబాబా, చింతలపూడి రవి, జిలానీ, పిల్లి రాముడు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా అవార్డులు అందుకున్న బిక్కవోలు మండలం అధికారులు

## - తాసిల్దార్ కృష్ణ , వైద్యాధికారిణి ఎం దుర్గాదేవి, వీఆర్వో ఎం శ్రీనివాస్

నిజం చెపుతాంన్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఆగస్టు 15తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం:79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కలెక్టరేట్ నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుగాయి ఈ సందర్భంగా వివిధ విభాగాలలో ఉత్తమ సేవలందించిన వారికి అవార్డులు అందజేశారు.బిక్కవోలు మండలం తాసిల్దార్ కృష్ణ,బిక్కవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ఎం దుర్గా దేవి, బలభద్రపురం విఆర్ఓ ఎం శ్రీనివాస్ లు మండలంలో ప్రజలకి అందుబాటులోఉంటూ,ఉత్తమ సేవలందించినందుకుగాను మంత్రి కందుల దుర్గేష్ మరియు జిల్లా కలెక్టర్ ప్రశాంతి చేతులు మీదిగా ఉత్తమ సేవ అవార్డులు అందుకున్నారు. వీరికి సహా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండలప్రజలు,సిబ్బంది అభినందనలు తెలియజేశారు



# 'అడబాల'కు ఉత్తమ సేవా లిపురస్కారము...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 15 :- స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవా పురస్కారాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అడబాల రత్న ప్రసాద్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ హితం కోసం పనిచేయడాన్ని ఒక కర్తవ్యం గా భావించి ఆ దిశగా పనిచేస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాన్ని అందుకోవడం మరపురాని అనుభూతన్నారు. వృద్ధులకు, విభిన్న ప్రతిభావంతులకు, ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిరంతరాయంగా సేవలు అందిస్తున్న తమ అడబాల ట్రస్ట్ సేవలను గుర్తించి ఉత్తమ సేవా పురస్కారానికి సిఫార్సు చేసిన కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీకి అడబాల కృతజ్ఞతలు తెలిపారు.

## మచిలీపట్నంలో రెపరెప లాడిన జాతీయ పతాకం

**-యుఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు**

**- ఉప్పొంగిన దేశభక్తి**



మచిలీపట్నం, ఆగస్టు 15,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.పట్టణంలో వాడవాడలా జాతీయ పతాకం రెప రెప లాడింది.కుల,మతాలకు అతీతంగా పట్టణ ప్రజలు ఆనందోత్సాహాలతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో,స్వచ్ఛంద సంస్థల నేతృత్వంలో,ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు ఆద్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు.అందులో భాగంగా పట్టణంలో చారిత్రాత్మక మైన కోనేరు సెంటర్ లో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర జాతీయ పతాకం ను ఎగుర వేశారు.ఎందరో గొప్ప నాయకులు చేసిన పోరాట ఫలితమే మనకు స్వాతంత్రం లభించిందని అన్నారు.వారందరిని మనం తప్పక స్మరించుకోవాల్సి ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమీషనర్ బాపిరాజు,టిడిపి నాయకులు మహమ్మద్ ఇలియాస్ పాషా,మోటమర్రి బాబా ప్రసాద్,బచ్చుల అనిల్, లోగిశెట్టి వెంకట స్వామి,పి.వి.ఫణికుమార్,వంకా వెంకటేశ్వర రావు,పద్మ,కరెడ్ల సుశీల,తదితరులు పాల్గొన్నారు.అలాగే స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ పతాకం ను మంత్రి కొల్లు రవీంద్ర ఎగుర వేశారు.ఈసందర్భంగా పలువురు ఉద్యోగులకు ప్రసం సా పత్రాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షణ అధికారిని డాక్టర్ ఆశాలత,నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రాజా రమణి,%ఎతీ%.శ్రీనివాస రావు,%ఎతీ%. భాను మూర్తి, డాక్టర్ నిరంజన్,తదితరులు పాల్గొన్నారు.స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జాతీయ పతాకం ను మంత్రి కొల్లు రవీంద్ర ఎగుర వేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మహమ్మద్ ఇలియాస్ పాషా, కౌతరపు సత్యనారాయణ,గోకుల శివ, తదితరులు పాల్గొన్నారు.అలాగే స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ఎగుర వేశారు.స్వాతంత్రోజ్యమ స్ఫూర్తితో ప్రజలు కలసి గట్టుగా ఉండి దేశాభివృద్ధికి పాటు పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గెడ్డం రాజు,వంపుగడవల చౌదరి,అంజలి,సునీత,మంత్రి పృధ్వీ,రమేష్ , తదితరులు పాల్గొన్నారు.స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్ జాతీయ పతాకం ను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పంతం గజేంద్ర,అయోధ్య రామయ్య, ధూళిపాళ్ల శ్రీరామచంద్ర మూర్తి, సూరిశెట్టి హరికృష్ణ, ఏం.వెంకటేశ్వర రావు,ప్రసన్న కుమార్,ఉప్పాల రాము,తదితరులు పాల్గొన్నారు.స్థానిక వైసీపీ కార్యాలయంలో జాతీయ పతాకం ను పార్టీ ఇంచార్జ్ పేర్ని కిట్టు ఎగుర వేశారు.పార్టీ నాయకులు షేక్ సాలార్ దాదా,షేక్ అచ్చాభ,మేకల సుబ్బన్న, గూడవల్లి నాగరాజు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయంలో కమీషనర్ బాపిరాజు జాతీయ పతాకం ను ఎగుర వేశారు.అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.స్థానిక రైతుబజారులో జాతీయ పతాకాన్ని మేనేజర్ బలి చక్రవర్తి ఎగురవేశారు.ఎందరో మహాను బావుల పోరాటాల కారణంగా భారత దేశంకు స్వాతంత్రం వచ్చిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది బోగిరెడ్డి పకీర్,ఆనంద్,రైతులు,తదితరులు పాల్గొన్నారు.అలాగే స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.జాతీయ పతాకం ను పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ మతీన్ ఎగుర వేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రజలంతా ఏకమవ్వాలి





**- డిప్యూటీ సీఎం పవన్**

**- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)ఆగస్ట్ 15: -79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించి కాకినాడలో జిల్లా స్థాయి వేడుకలు శుక్రవారం స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అడవులు, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ పతాకావిష్కరణ చేసారు. అనంతరం పోలీస్, ఎన్సిసి దళాల గౌరవ వందనాలు స్వీకరించారు. అనంతరం ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగించి, ముందుగా జిల్లా, రాష్ట్ర ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు. దేశ స్వేచ్ఛ కోసం నాటి సమరయోధులు అనుభవించిన కష్టాలను, దేశ విభజన కారణంగా నిర్వాసిత ప్రజలు ఎదుర్కొన్న హింసను మరిచి పోవద్దని, ఏటా జరుపుకునే స్వాతంత్ర్య దినోత్సవాలను ఒక ఆనవాయితీలా కాకుండా దేశాన్ని పదిల పరచుకొని జరుపుకోవాలని పిల్లలను, పెద్దలను ఆయన కోరారు. నేడు దేశ సమగ్రతను, సుస్థిరతను దెబ్బతీసేందుకు ఇంటా, బయటా ప్రచ్ఛన్న శక్తులు కుయుక్తులతో పొంచి ఉన్నాయని, వాటిని త్రిప్పి కొట్టేందుకు ప్రజలు అప్రమత్తం కావాలని కోరారు. ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబుల నేతృత్వంలో దేశం, రాష్ట్రం ప్రగతి పథంలో శరవేగంగా ముందుకు సాగుతున్నాయని తెలుపుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రం, జిల్లాలో అమలౌతున్న వివిధ కార్యక్రమాలను పవన్ కళ్యాణ్ వివరించారు. అలాగే కాకినాడ జిల్లాలో అమలౌతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, అన్నదాత సుఖీభవ %-% పీఎం కిసాన్ పథకం ద్వారా లక్షా 50 వేల 475 మంది రైతులకు 102 తొలివిడత సహాయాన్ని జమచేసామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తూ187 బస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా 2,79,312 మంది విద్యార్థుల తల్లులకు ఒక్కొక్కరికీ 13 వేల రూపాయలు వారి ఖాతాలకు జమ చేసామన్నారు. జిల్లాలో ఏ ఆసరా లేని 2,69,158 మంది ప్రజలకు ప్రతి నెలా 116 కోట్లు ఎన్టీఆర్ పింఛన్లుగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా 118 కోట్లు వేతనాల కొరకు, 93 కోట్లు మెటీరియల్ కొరకు ఖర్చు చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు నిర్వహించామని తెలిపారు.107 జాబ్ మేళాలు నిర్వహించి 7 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజక వర్గాన్ని మోడల్ నియోజక వర్గంగా మలిచే లక్ష్యంతో ఇప్పటి వరకూ 308 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు నిర్వహించామని, వచ్చే నాలుగేళ్లలో మరింత అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం ఆయన పోలీస్ దళాల మార్చ్ పాస్టు, వేడుకల సందర్భంగా వివిధ శాఖలు ప్రదర్శించిన శకటాలను, స్టాళ్లను పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి, ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బంది, ప్రతిభా విశిష్ట వ్యక్తులు, స్వచ్ఛంద సేవకులకు పురస్కారాలను, ప్రశంసా పత్రాలను అందజేశారు. అలాగే కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో 6 కోట్లు సిఎస్ఆర్ నిధులతో రెడ్ క్రాస్ కేన్సర్ బ్లాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో పవన్ సతీమణి అన్నా లెజినోవా, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి సగిలి, కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ), పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీఎస్ఎన్ వర్మ, పెండెం దొరబాబు, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జి బిందుమాధవ్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ మున్సిపల్ కమీషనర్ భావన, రెడ్ క్రాస్ రాష్ట్ర విభాగ చైర్మన్ వైడి రామారావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర ఉద్యమ నాయకుల స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలి... కమిషనర్ భావన



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 15 :-స్వాతంత్రోద్యమ నాయకుల స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి, తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించడంతో పాటు దేశ సేవ, ప్రజా సేవలో ముందుండాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఆకాంక్షించారు.79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, కాకినాడ శారదదేవి గుడి సమీపంలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్పొరేషన్ మేనేజర్ సీతరామరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కమిషనర్ భావన పాల్గొన్నారు.ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కమిషనర్ భావన జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశాభివృద్ధిలో ప్రతి అధికారి, ఉద్యోగి భాగస్వామి కావాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధులను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని, వారి కలలను సాకారం చేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని పేర్కొన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేయడం జరుగుతుందని త్వరలోనే ఆచరణలకు తీసుకురన్నట్లు కమిషనర్ వివరించారు.. అలాగే డంపింగ్ యార్డ్ సమస్యను కూడా రెండు నెలలలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.. ప్రతి ఒక్కరూ యోగాను ప్రతిరోజు సాధన చేయాలని పిలుపునిచ్చారు.తదనంతరం ఉత్తమ సేవలను అందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, వివిధ విభాగాల అధికారులకు, యోగ ట్రైనర్స్ కు కమిషనర్ ప్రశంసాపత్రాలను అందజేశారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, ఎస్.ఇ. పి. వెంకట్రావు, డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాసరావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, టిపిఆర్ఓ శైలజ, శానిటరీ సూపర్వైజర్లు సత్తిపునాయుడు, రాంబాబు, అకౌంటెంట్ రామశాస్త్రి, ఉ ద్యానవన ఇడి శిరీల్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడరన్ విద్యాసంస్థలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్, జిల్లా బ్యూరో.. ఆగష్టు 15..,నిజం చెపుతాం న్యూస్.. రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మోడరన్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... విభిన్న సంస్కృతి,సంప్రదాయాల సమ్మేళనం మన భారతదేశమని, భిన్నత్వంలో ఏకత్వం కలిగిన ఏకైక దేశం అని కొనియాడారు. జాతీయ సమైక్యతే మన దేశ బలమని పేర్కొన్నారు. యువత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... రాబోయే రోజుల్లో భారతదేశం సూపర్ పవర్ గా అవతరించడం తథ్యమన్నారు. అకాడమిక్ డైరెక్టర్ ఆర్.ఉమాదేవి, ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సి.హెచ్.రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్. ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మోడరన్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి.**





కాకినాడ, ఆగస్టు 15 (నిజం ప్రతినిధి):కాకినాడ కలెక్టరేట్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ ఆవరణలోని వంద అడుగుల జాతీయ జెండాను జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మానీషా డీఆర్వో వెంకటరావులతో కలిసి మీట నొక్కి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర దినోత్సవం కాంక్షను యువత, విద్యార్థులు, చిన్నారుల్లో రగిలించేలా ఘనంగా నిర్వహిస్తున్నమన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరిలోనూ జాతీయ స్ఫూర్తిని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జేసీ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మానీషా, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, చిన్నారులకు చాక్లెట్స్ పంచిపెట్టారు. అదేవిధంగా అటల్ టింకరింగ్ ల్యాబ్ పథకం కింద ఎంపికైన గాంధీనగర్ మున్సిపల్ పాఠశాల, తూరంగి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సెల్ఫ్ ఫ్లాగ్ హెూస్టింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రామ్మోహన్, డీఎస్వో సత్యనారాయణ రాజు, వికాస పీడీ కె.లచ్చారావు, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ చలపతి కి స్టేట్- జోన్ లెవల్ ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు.



నర్సంపేట మండలం 15 ఆగస్టు 2025(నిజం చెపుతాం న్యూస్):నర్సంపేట సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ చలపతి కి విశిష్టమైన విద్యా సేవలకు గుర్తింపుగా స్టేట్ లెవల్ మరియు జోన్ లెవల్ ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డులు అందుకున్నారు. ఈ అవార్డులు విద్యార్థుల శైక్షణిక ప్రగతి, పాఠశాల నిర్వహణలో వినూత్న పద్ధతులు, మౌలిక వసతుల అభివృద్ధి, మరియు సమాజంలో విద్యా అవగాహన పెంపు మరియు సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు ఐఐటీ, నిట్ లో అర్హత సాధించడం వంటి రంగాల్లో చేసిన కృషికి గుర్తింపుగా అందచేశారు.ఈ గౌరవాన్ని జిల్లా స్థాయి సమావేశంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారదా చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చలపతి మాట్లాడుతూ ఈ స్వాతంత్ర దినోత్సవం రోజున "ఈ విజయానికి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, మరియు తల్లిదండ్రుల సహకారం ప్రధాన కారణం" అని తెలిపారు.అందుకుసంస్థ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



జడ్చర్ల ఆగస్టు 15, (నిజం చెపుతాం) జడ్చర్ల పట్టణ బీజేపీ అధ్యక్షుడు ఎడ్ల అమర్నాథ్ గౌడ్‌లి త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించాడు ఈ కార్యక్రమంలో కిసాన్ మోచ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, పట్టణ ఇంచార్జ్ బలవర్ధన్ గౌడ్, రాష్ట్ర కౌన్సిలర్ నెంబర్ ముచ్చలకృష్ణయ్య, పట్టణ రూలర్ ఇన్చార్జ్ సాముల నరసింహులు,మహిళా మోర్చా అధ్యక్షులు సాహితి రెడ్డి, పట్టణ కార్యదర్శి వెంకట్,నడిమింటి శీను, సీనియర్ నాయకులునాగరాజు జిల్లా కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి బుక్క నవీన్ మురళి కృష్ణ,పవన్, బృందం గోపాల్, నవీన్,మధు, కరుణశ్రీ, జ్యోతి, శేఖర్, విశ్వనాథ్,రమేష్, సూరజ్, కృష్ణారెడ్డి, విష్ణు,మహేష్,రవి తేజ,తదితరులు పాల్గొన్నారు



**జడ్చర్ల, ఆగస్టు,15 (నిజం చెపుతాం)** జడ్చర్లలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలుజడ్చర్ల మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద మరియు వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో నేడు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింహులు , ఏఎంసీ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి , స్థానిక కౌన్సిలర్లు, అధికార ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన, రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్





రామగుండం ఆగస్టు 15,( నిజం న్యూస్) ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్, ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన, స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.శుక్రవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి,జాతీయ పతాకావిష్కరణ చేసారు.అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు,ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో..ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రవేశపెట్టిందని,దీని ద్వారా,మన జిల్లాలో ఇప్పటి వరకు మహిళలకు 155 కోట్ల 80 లక్షల రూపాయలను ఆదా అయ్యాయని పేర్కొన్నారు. మహిళల పై భారం పడకుండా గ్యాస్ సిలిండర్ ను సబ్సిడీ పై 500 రూ.కే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తుందని,మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు లక్షా 18 వేల 397 కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లను సబ్సిడిపై, సరఫరా చేసి, సంబంధిత లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో..14 కోట్ల 3 లక్షల రూ.సబ్సిడీ సోమ్ము జమ చేశామని మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పేర్కొన్నారు. గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోబడి విద్యుత్ వినియోగిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తుందని,మన జిల్లాలో..విద్యుత్ పంపిణీ సంస్థలకు 85 కోట్ల 24 లక్షల రూపాయలను గృహ జ్యోతి క్రింద చెల్లించి, 1,31,966 కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. పేద ప్రజల సోంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందని,మన జిల్లాలో మొదటి విడత కింద ఇప్పటి వరకు 6244 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి,19 కోట్ల 52 లక్షల రూపాయలను నిర్మాణాలు జరుపుకుంటున్న లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేశామని అన్నారు. 70 ఏళ్ళుగా పి.డి.ఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తుందని,అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందని అన్నారు.పేదల ఆత్మగౌరవానికి మరో ప్రతీక రేషన్ కార్డు లను అర్హులైన పేద కుటుంబాల అందరికీ పంపిణీ చేస్తున్నామని, మన జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారి చేశామని అన్నారురైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూ.కు పెంచి, వానాకాలం పంటకు పెద్దపల్లి జిల్లాలో 1,51,507 మంది రైతుల ఖాతాలో 161 కోట్ల 2 లక్షల రూ.రైతు భరోసా నిధులు జమ చేసామని ఆయన అన్నారు.యాసంగి సీజన్ లో 62 వేల 621 మంది రైతుల వద్ద నుండి రూ.926 కోట్ల విలువ గల 4 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి, 48 గంటల లోగా చెల్లింపులు చేసామని తెలిపారు.జిల్లాలో ఆయిల్ పామ్ పంటను 3158 ఎకరాలలో సాగు చేస్తున్న రైతులకు 4 కోట్ల 70 లక్షల సబ్సిడీ అందించామని అన్నారుకాకతీయ కాలువ క్రింద ఉన్న,2 లక్షల 30 వేల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల కొత్త ఆయకట్టు సాగు నీరు అందించేందుకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ ను 3 నుంచి 5 టిఎంసీల సామర్థ్యంతో నిర్మాణానికి డిపిఆర్ తయారు కోసం కోటి 10 లక్షల రూ. మంజూరు చేసామని అన్నారు.13 వేల 396 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే రామగుండం ఎత్తిపోతల పథకం పెండింగ్ పండ్లు యుద్ధ ప్రాతిపదికను పూర్తిచేసే నీటి పారుదల శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించామని తెలిపారు. కూనారం ఆర్.ఓ.బిను 119 కోట్లతో నిర్మిస్తున్నామని, గోదావరిఖని జనరల్ ఆసుపత్రి 160 కోట్లతో నిర్మాణం జరుగుతుందని అన్నారు.ఉపాధి హామీ పనులకు క్రింద ప్రస్తుత సంవత్సరం 44 వేల 986 కుటుంబాలకు 11 లక్షల పని దినాల ఉపాధి కల్పించి 59 కోట్ల 55 లక్షలు ఖర్చు చేశామని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మన జిల్లాలో మహిళా సంఘాల చే 27 స్టిచ్చింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టిస్తున్నామని,4 క్యాంటీన్,మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్ లెట్ లు ఏర్పాటు చేశామని, రెండు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన వంటి వివిధ కార్యక్రమాల అమలకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మంథని మండలం చిల్లపల్లి గ్రామ పంచాయతీకి ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ కేటగిరిలో దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార అవార్డు లభించిందని అన్నారు.జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లు ఖర్చు చేస్తూ.. సిసి రోడ్లు,సిసి డ్రైయిన్లు, బీ.టి రోడ్లు,స్మశాన వాటికలు ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పురపాలక భవనం,డంప్ యార్డ్ వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టామని, అమృత పథకం 2.0 క్రింద 293 కోట్ల 84 లక్షలతో ఫీవర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లు నిర్మిస్తున్నామని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి..10 లక్షలకు పెంచి,జిల్లాలో 28 వేల 550 మంది రోగులకు 68 కోట్ల 67 లక్షల రూ.విలువ గల క్షత్రియ చికిత్సలను ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా నిర్వహించాం.23 కోట్ల 75 లక్షలతో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి నందు 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్,26 కోట్లతో, 51 కోట్లతో పెద్దపల్లిలో 100 పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథధి లో..50 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామని అన్నారు. భావితరాల మెరుగైన భవిష్యత్తుకు మంచి విద్యే పునాది.మన జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా..15 కోట్ల 81 లక్షలు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు.రాబోయే విద్యా సంవత్సరంలో ఏఐ టూల్స్,ఐ.ఎఫ్.పి ప్యానల్స్ ద్వారా విద్యార్థులకు బోధించుటకు జిల్లాలోని ఉపాధ్యాయులకు శిక్షణ అందించామని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ,బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు.561 మందికి ఉపాధి కల్పిస్తూ జిల్లాలో 39 కోట్ల పెట్టుబడితో 44 వ్యాపార యూనిట్ లకు అనుమతులు మంజూరు చేసామని, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం క్రింద 12 యూనిట్ లను మంజూరు చేశామని, టీ -ప్రైడ్,టీ -ఐడియా క్రింద 27 సేవా రంగ,తయారీ రంగ పరిశ్రమలకు 2 కోట్ల 41 లక్షల సబ్సిడీ రిలీజ్ చేసిందని అన్నారు. అనంతరం ముఖ్య అతిథి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 203 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు.10వ తరగతి,ఇంటర్ లో టాపర్లు గా నిలిచిన 4 విద్యార్థులకు 10 వేల చోప్పున బహుమానం అందించారు. మెప్మా క్రింద 148 స్వయం సహాయక మహిళా సంఘాలకు 17 కోట్ల 36 లక్షల 98 వేల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏ.అన్నయ్య గౌడ్,అదనపు కలెక్టర్లు జె .అరుణశ్రీ,డి.వేణు, డి.సి.పి.కరుణాకర్, ఆర్.డి.ఓ. బి.గంగయ్య,కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి డి కొన్న వోల్వో




జడ్చర్ల ఆగస్టు 15, (నిజం చెపుతాం) బస్సు ఢీకొన్న ఘటనలో ముగ్గురు మృతి చెందిన ఘటన జడ్చర్ల మున్సిపాలిటీలోని మాచారం బ్రిడ్జిపై ఉదయం 5.30 ప్రాంతంలో చోటుచేసుకుంది. కడప నుంచి 35 మంది ప్రయాణికులతో సీజీఆర్ ట్రావెల్ వోల్వో బస్సు హైదరాబాద్కు బయలుదేరింది. ఈ క్రమంలోనే జడ్చర్ల మండల పరిధిలోని మాచారం బ్రిడ్జి వద్దకు చేరుకోగానే ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి వోల్వో బస్సు ఢీకొనడంతో డ్రైవర్తో పాటు ఇద్దరు ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మిగతా ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ మేరకు క్షతగాత్రులను స్థానిక జిల్లా ఆస్పత్రులకు తరలించి చికిత్స అందజేస్తున్నారు. మృతులు హైదరాబాద్లోని కూకట్పల్లి ప్రాంతానికి చెందిన లక్ష్మీదేవి (65), రాధిక (45)గా గుర్తించారు. మృతి చెందిన ఇద్దరు ప్రయాణికులు అత్తా, కోడళ్లు కాగా.. వారితో పాటు మరో కొడుకు కోడలితో కలిసి కడపలో ఓ శుభకార్యానికి హాజరై వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గాయపడిన వారిలో సుమారు 10 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లుగా తెలుస్తోంది. విషయం తెలుసుకున్న అడిషనల్ ఎస్పీ రత్నం ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. లారీ, బస్సు రోడ్డు అడ్డంగా పడిపోవడంతో జాతీయ రహదారి 44పై భారీగా ట్రాఫిక్జామ్ అయింది. ఈ ప్రమాదానికి కారణం వోల్వో బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే అయి ఉంటుందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## మేడపల్లి గ్రామపంచాయతీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 15(నిజం న్యూస్మేడపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గౌరవ గ్రామ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఊళ్లెంగాలా అనిల్ కుమార్, మాజీ గ్రామ సర్పంచ్ లావుద్య తిరుపతి, మాజీ ఎంపీటీసీ మాలోత్ అచ్చమ్మ మోహన్, గ్రామస్థాయి ఉద్యోగులు, గ్రామ పురాప్రముఖులు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా నిర్వహించిన జెండా పండుగ





**- 79వ భారత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్,**

మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్, ఆగస్టు,15 (నిజం న్యూస్) శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్లో జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ మాట్లాడుతూ గాంధీజీ సారాధ్యంలో సాగిన భారత స్వతంత్ర పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది అహింసే అస్త్రంగా మహాసంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంతాను పరిచయం చేసింది శత్రువులైన బ్రిటిష్వర్లపై యుద్ధం గెలిచి భారతదేశాన్ని సాధించుకున్నాం స్వతంత్రానికి అర్థం పరమార్థం చేకూర్చే ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాము అదేవిధంగా వారు మాట్లాడుతూ 70 ఏళ్లుగా పిడిఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తుంది అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీ ప్రారంభించాం 13వేల కోట్ల రూపాయల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం రాష్ట్రంలో 25.35 లక్షల మంది రైతులకు రు. 20,616 కోట్ల రుణమాఫీ చేశాం ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సహాయం అందిస్తున్నాం ధాన్యం కొనుగోలు చేసి ప్రతి క్వింటాకు 500 బోనస్ ఇస్తున్నాం తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశాం ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందరావు, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ లెనిన్ వత్సల్ టోప్పో, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్,హాజరైన జిల్లా అధికారులు, స్వాతంత్ర సమరయోధులు, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా రెపరెప



**- 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జాతీయ పతకావిష్కరణ చేసిన డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ , మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, ఆగస్టు,15 (నిజం న్యూస్) 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జాతీయ పతకావిష్కరణ కార్యక్రమం జరిగింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి, ఎమ్మెల్యే డా మురళీ నాయక్, పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశభక్తి నినాదాలు చేశారు.. ఈ సందర్భంగ ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం 1947 ఆగస్టు15న వచ్చింది. ఆ రోజు బ్రిటిష్ పాలన ముగిసి, మన దేశం స్వతంత్ర దేశంగా అవతరించింది. అయితే మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం 2023లోనే వచ్చింది. ఎందుకంటే ఆ సంవత్సరంలోనే ఇక్కడ ప్రజాస్వామ్య విలువలు పునరుద్ధరించబడ్డాయి, అభివృద్ధి దిశగా అడుగులు వేయబడ్డాయి ఈ ప్రజా పాలనలో ప్రజలకు మేలు జరుగుతుంది. ప్రజల ఆత్మగౌరవం కాపాడబడింది అని అన్నారు కార్యక్రమంలో జిల్లా నాయకులు,పట్టణ నాయకులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగ ప్రతినిధులు, యువజన నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం దేశభక్తి గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి..

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో డఫ్ఫోడిల్స్ పాఠశాల చిన్నారుల అద్భుత ప్రదర్శనలు

**- డఫ్ఫోడిల్స్ పాఠశాల డైరెక్టర్ చింతల నరేందర్, ప్రిన్సిపల్ జుబేధ ఖాన్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగస్టు 15(నిజం న్యూస్) మన దేశ స్వాతంత్ర్య సమరయోధుల జ్ఞాపకాలను గుర్తుచేస్తూ, మా పాఠశాల విద్యార్థులు నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్న చిన్న పిల్లలు (లిటిల్ చాంప్స్) స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు ధరించి, అద్భుతమైన ఉపన్యాసాలు, దేశభక్తి గీతాలు మరియు నృత్యాలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమం దేశభక్తిని పెంచేలా, చరిత్రను పునర్జీవితం చేసేలా రూపొందించబడింది అని డఫ్ఫోడిల్స్ పాఠశాల డైరెక్టర్ చింతల నరేందర్ అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జుబేధ ఖాన్ మాట్లాడుతూ, "మా విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను అనుసరించి వేషధారణలు ధరించడం చూసి మనసు తన్మయత్వంతో నిండిపోయింది. మహాత్మా గాంధీ, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి మహానుభావుల వేషాల్లో చిన్నారులు కనిపించడం అందరినీ ఉద్రూతలూగించింది. వారి ఉపన్యాసాలు దేశభక్తిని ప్రేరేపించాయి," అని అభినందించారు. కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులు 'వందేమాతరం', 'సారే జహాం సే అచ్ఛా' వంటి దేశభక్తి గీతాలను ఆలపించారు. అలాగే, స్వాతంత్ర్య సమరాన్ని ప్రతిబింబించే నృత్య ప్రదర్శనలు అందరినీ కట్టిపడేశాయి. ప్రతి ప్రదర్శనలోనూ విద్యార్థుల ఉత్సాహం, సమర్పణ భావం స్పష్టంగా కనిపించింది.




ఈ వేడుకలు కేవలం వినోదానికే కాకుండా, యువతలో దేశభక్తిని నాటుకునేలా రూపొందించబడ్డాయి. తల్లిదండ్రులు మరియు అతిథులు కూడా ఈ ప్రదర్శనలను ఎంతగానో అభినందించారు. "చిన్న పిల్లలు ఇంత పరిపక్వతతో స్వాతంత్ర్య సమరయోధులను అనుకరించడం చూసి గర్వంగా ఉంది. వారి ఉపన్యాసాలు మనల్ని చరిత్రలోకి తీసుకెళ్లాయి," అని ఒక తల్లి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.

# బీజేపీ జిల్లా కార్యాలయంలో జాతీయ పతాకం ఎగరవేసిన జిల్లా అధ్యక్షులు

**-ఏడు నూతుల నిషిధర్ రెడ్డి**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు15: జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేయడం జరిగింది. పతాక ఆవిష్కరణ అనంతరం నిషిధర్ రెడ్డి మాట్లాడుతూ మన దేశ స్వేచ్ఛ అనేది వేలాది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితం. ఈ త్రివర్ణ పతాకం కేవలం ఒక వస్త్రపు ముక్క కాదు, ఇది మన గౌరవం, మన ఆత్మ గౌరవం, మన జాతీయ ఏకత్వానికి ప్రతీక. ప్రతి ఒక్కరు దేశం కోసం తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం సభ్యులు, మహిళా మోర్చా



కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఓటు చోరీ చేసి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ

**-ఓటు చోరీ ప్రజాస్వామ్యంపై దాడి.**

**-కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గట్ల గణేష్.**



బయ్యారం:ఆగస్టు.15.(నిజం చెపుతాం)రాహుల్ గాంధీ లేవనెత్తిన ఓటు చోరీ చేసినట్టు సుప్రీం కోర్టు తీర్పుతో రుజువైందని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గట్ల గణేష్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం గణేష్ మాట్లాడుతు బీహార్ లో 65 లక్షల తొలగించిన ఓట్లను వెబ్సైట్లో పెట్టాలని,వాటిని తొలగించడానికి గల కారణాలను తెలియజేయాలని, దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ ఓటు చోరీ చేస్తున్న విషయాన్నీ మన కాంగ్రెస్ నాయకులు వెలికితీసి ప్రజల ముందు పెట్టారన్నారు. ఇది దేశ ప్రజల హక్కులపై దాడనీ అన్నారు. ఇది రాజ్యాంగంపై దాడని,బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసి, నియంతృత్వాన్ని పెంచుకోవాలని చూస్తోందనీ,ఓటు హక్కు కోసం అడిగిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అరెస్ట్ చెయ్యడం ప్రజాస్వామ్యంలో సహించరాని నేరమని అన్నారు. దేశంలో ప్రతిపక్షాన్ని అణగదొక్కి ప్రజల స్వరాన్ని మూయాలన్న బీజేపీ కుట్రలు ఎప్పటికీ సఫలం కావని, కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం, రాజ్యాంగం కోసం చివరి శ్వాస వరకు పోరాడుతుందని తెలిపారు. ఓటు హక్కును కాపాడటమే నిజమైన దేశభక్తి అని,ఈ పోరాటం రాబోయే రోజుల్లో మరింత ఉధృతం కానుందని హెచ్చరించారు. సత్యాన్ని ఎప్పటికీ అణచలేరని,సత్యం ఎప్పటికీ గెలుస్తుందనీ తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోరాటంలో కాంగ్రెస్ పార్టీ వెనుకడుగు వేయదని,ప్రజల ఓటు హక్కు కాపాడే వరకు ఈ ఉద్యమం కొనసాగుతుందని పేర్కొన్నారు.

# ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మార్వో నాగభవాని**

గూడూరు ప్రతినిధి ఆగస్టు 15 నిజం చెబుతాం గూడూరు మండల ప్రభుత్వ కార్యాలయాలు స్కూల్ లలో ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం లో జాతీయ జెండాను నాగ భవాని ఆవిష్కరించారు. గ్రామాలలో కూడా హట్టహాసంగా ఈ వేడుకల నిర్వహించుకున్నారు. ప్రజా ప్రతినిధులు జిల్లా అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ నాయకులు ఈ వేడుకలలో పాల్గొని జెండాలను ఆవిష్కరించారు. స్వతంత్ర దినోత్సవం నాడు రోడ్డుపై జాతీయ జెండాలతో యువకులు ర్యాలీగా నిర్వహించారు. గ్రామ గ్రామాన జాతీయ జెండా ఆగస్టు 15 నాడు ఈ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పోలీసులు ఉపాధ్యాయులు యువకులు విద్యార్థులు పాల్గొన్నారు






# స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగస్టు 15(నిజం న్యూస్ ) దక్షిణ మధ్య రైల్వే భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో కాజీపేట లోని సికింద్రాబాద్ డివిజన్ ట్రైనింగ్ సెంటర్ లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సికింద్రాబాద్ డివిజన్ ఆర్గనైజింగ్ కమిషనర్ బక్క శోభ రాణి మరియు డ్రిస్టిక్ట్ ట్రైనింగ్ కమిషనర్స్ ఎర్ర ఏలీయా, కొంపెల్లి సునీత పాల్గొని జాతీయ పతాకం మరియు స్కౌట్స్ అండ్ గైడ్స్ అర్గనేషన్ జెండాను ఆవిష్కరించారుత్రివర్ణ పతాకం ఆవిష్కరణ అనంతరం డివిజన్ ఆర్గనైజింగ్ కమిషనర్ బక్క శోభ రాణి మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్ధిని,విద్యార్డులకు స్వతంత్ర దినోత్సవ విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు రాబోయే రోజులలో విద్యార్థులు సమిష్టిగా ఉండి ఆర్గనైజేషన్ ను మరింత బలోపేతం చేయాలని అన్నారు అలాగే ప్రజలలో మత్తు పదార్థాల పై అవగాహన కల్పించాలి అలాగే ఆపద కాలం లో




తక్షణ సహాయ చర్యలకు ముందు ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో పొన్నాల సురేష్ బాబు, సత్రం గోపి, డి సంపత్ కుమార్, విద్యాసాగర్, శ్రీధర్, రాకేష్, మదన్ మోహన్, వంగాల శశికాంత్, సాజిద బేగం, మంజుల వాణి,తదితరులు పాల్గొన్నారు

# ఏటూరునాగారం సీఐకి ఉత్తమ అవార్డు

ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 15(నిజం న్యూస్) ఏటూరునాగారం పోలీస్ స్టేషన్లో సీఐగా విధులు నిర్వహిస్తున్న అనుముల శ్రీనివాస్ ఉత్తమ సీఐ అవార్డు అందుకున్నారు. ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం మండలాల ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసింగ్, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేశారు. కాగా, 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ శాఖలోని వివిధ భాగాల్లో పోలీస్ వీధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ( సిఐ) అనుముల శ్రీనివాస్ కు ప్రభుత్వం ఉత్తమ ప్రశంస పత్రం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీమతి ధనసురి అనసూయ సీతక్క చేతుల మీదుగా అందుకున్నారు. పలు సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ,అంతేగాక స్థానిక సమస్యలు తెలుసుకుని వారికి అండగా నిలిచారు. ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న ( సిఐ) అనుముల శ్రీనివాస్ పై



అధికారులకు, తమ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ సేవ ప్రశంస పత్రం అందుకున్న ( సిఐ) అనుముల శ్రీనివాస్ కు స్థానికులు ప్రజాప్రతినిధులు , నాయకులు , గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# బయ్యారంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**-గ్రామ గ్రామాన రెపరెపలాడిన మువ్వన్నెల జెండా.**

**-స్వాతంత్రం కోసం ఎందరో ప్రాణాలను పణంగా పెట్టారు.**

**- తహశీల్దార్ నాగరాజు,ఎంపీడీవో విజయ లక్ష్మి.**

బయ్యారం:ఆగస్టు.15.(నిజం చెపుతాం)స్వాతంత్రం కోసం ఎందరో మహానుభావులు ప్రాణాలు అర్పించి దేశం కోసం పోరాడి స్వాతంత్రాన్ని సిద్ధించారని మండల తహశీల్దార్ నాగరాజు, ఎంపీడీవో విజయ లక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నాగరాజు, ఎంపీడీవో కార్యాలయంలో విజయలక్ష్మి,బయ్యారం పోలీస్ స్టేషన్లో సీఐ రవి కుమార్,బీజేపీ పార్టీ కార్యాలయంలో నాయిని శ్రీనివాస్,సొసైటీ కార్యాలయంలో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి. గంధంపల్లి సబ్ స్టేషన్ లో ఏఈ సుమన్, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.విజయ్ కుమార్, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఈఓ దేవేంద్ర




చారి,యూనాని వైద్యాశాలలో డా. శంకర్, మండల వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో ఎండి ఫయాజ్ బయ్యారం మండలంలో అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయలలో పంచాయతీ సెక్రటరీలు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి,పోలీస్ సిబ్బంది,రెవిన్యూ సిబ్బంది,తుమ్మల శ్రీనివాస్, ఊకె రామ్మూర్తి,కురియాల చంద్రయ్య, రామారావు,క్రాంతి,పంచాయతీ రాజ్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, రైతులు, ఉపాధ్యాయులు, జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

కొత్తగూడ మండల రిపోర్టర్ ఆగస్టు 15(నిజం న్యూస్). కొత్తగూడ, ఆగస్టు 15 %-% కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఎందరో సమరయోధుల పోరాట విజయంతో, మహనీయుల త్యాగ ఫలితంగా మనకు లభించిన ప్రజాస్వామ్య స్వేచ్ఛను గౌరవిద్దాం. భారతీయులుగా మన బాధ్యతలను నిర్వర్తించి, బంగారు భవిష్యత్తును నిర్మిద్దాం" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామ కమిటీ



నాయకులు, అన్ని విభాగాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# దినోత్సవ సందర్భంగా మండల ర్యాంకర్ విద్యార్థులకు చేయూత

గార్ల, ఆగస్టు, 15 నిజం న్యూస్ పదో తరగతి మండలంలో ర్యాంకర్లకు, విశ్వశాంతి స్కూల్ నందు విద్యను అభ్యసించిన, మండల నివాసి చాగంటి రాజేష్ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పెద్ద ఎత్తున తగు బహుమతులు అందించడం జరిగిందిమండల కేంద్రంలోని విశ్వశాంతి విద్యాలయం నందు, 79వ. విద్యాలయ ప్రిన్సిపల్ పసుపులేటి రమేష్ అద్యక్షతన నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలో విద్యాలయ కరస్పాండెంట్, సొసైటీ చైర్మన్, వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొనగా ప్రిన్సిపల్ పసుపులేటి రమేష్ జాతీయ జెండా ను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవం ప్రాముఖ్యత ను కూడా విదార్థులకు వివరించారు. విశ్వశాంతి విద్యాలయంలో గత 2005-06 విద్యాసంవత్సరంలో 10వ తరగతి వరకు విశ్వశాంతి స్కూల్ లోనే చదువుకున్న పాత పోచారం గ్రామానికి చెందిన శాగంటి రాకేష్, ఖమ్మం లోని సాయిరాం ఆసుపత్రి లో గాస్ట్రో ఎంట్రాలజీ - సర్జన్ డాక్టరగా చేస్తున్నారు. పాఠశాలలో విద్యను అభ్యసించిన అభిమానంతో 2024-25 విద్యాసంవత్సంలో 10వతరగతి పరీక్షలలు గార్ల మండల ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన చిన్నారులకు, లక్ష రూపాయల వరకు తన నాన్న గారైన శాగంటి శ్రీనివాసరావు, విశ్వశాంతి స్కూల్ కరస్పాండెంట్,



ప్రిన్సిపల్, లతో కలిసి రాకేష్ చేతుల మీదుగా నగదు బహుమతి, మెమొంటో, చిన్నారులకు అందించి అభినందించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి పాటలు నృత్యాలు సాంస్కృతిక, కారక్రమాలతో అందరిని అలరింప చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విదార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరచిన జెన్కో కాన్స్టేబుల్స్ కు ప్రశాంసా పత్రాలు.

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు 15: 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కే టి పి పి సర్వీస్ బిల్డింగ్ ఎదుట గౌరవ చీఫ్ ఇంజనీర్ చిట్టప్రగడ ప్రకాష్ మరియు విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ తాదూరి రఘుపతి జెన్ కో కానిస్టేబుల్స్ యొక్క గౌరవ వందనాన్ని స్వీకరించి త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయడం జరిగింది. ఇందులో భాగంగా విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న విజిలెన్స్ కానిస్టేబుల్స్ కి విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను 20 మంది జెంకో విజిలెన్స్ కానిస్టేబుల్స్ కు ప్రశంస పత్రాలు అందజేస్తూ క్యాష్ రివార్డ్ కూడా అందజేయడం జరిగింది.

